
అభిసారిక
JUNE. 1958.




(సంఘక్షేమానికి బలియైన ప్రేమికుల గాథ)

నిర్వహణ : జగన్నాథ్

రచన : శ్రీ శ్రీ

సంగీతం : ఎస్. రాజేశ్వరరావు

పాటలు పాడినది :

★ ఘంటసాల ★ బాలసరస్వతి ★ కనకం

స్టుడియో : రేవతి

శబ్దం : రంగస్వామి

డిస్ట్రిబ్యూటర్లు :

ఆంధ్ర : ఫేమస్ ఫిలింస్ సర్క్యూట్, బెజవాడ

సీడెడ్ : నవయుగ ఫిలిమ్స్, బెజవాడ,

నైజాం : ప్రీమియర్ పిక్చర్సు, సికింద్రాబాదు

నిర్మాతలు :

నవీనా ఫిలిమ్స్, మైలాపూర్

మదరాసు.

## ఈ సంచికలో

హావలాక్ ఎల్లిస్ ★ మొపాసా ★ ధనికొండ ★ రాంపా
★ దాసరి సుబ్రహ్మణ్యం ★ రాజ్ పాల్ మొదలైనవారి
రచనలూ, సందేహాలకు సమాధానాలూ, వీర్యకణం,
బాల్యవివాహాలు, మొదలైన వైజ్ఞానిక విషయాలూ
అవీ, ఇవీ, ఇంకా ఎన్నో—


శరత్ చంద్రుని

# శ్రీకాంత



శ్రీకాంత—శరత్ బాబు రచన
లోకంలోని అనేక భాషల్లోకి
అనువదించబడ్డ నవల

మూలంలోని నాలుగు భాగాలూ
ఒకే పుస్తక రూపాన—
అందమైన ముద్రణతో—
[illegible] బైండ్ బౌండుతో—

పదిరూపాయలు

**సవిత : శరత్ నవల**

360 పేజీలు మూడు రూపాయలు

ఒక కాపీ శ్రీకాంత కొన్నవారికి, సవిత
ఒక కాపీ ఉచితంగా అన్ని ఖర్చులూ
మేమే భరించి పంపగలము.

**శేషు అండ్ కో., తెనాలి.**

# జ్ఞాపకం ఉంచుకోండి!

జూన్ చివరి వారంలో విడుదల!

# అభిసారిక

## జన్మదిన సంచిక

ఈ ప్రత్యేక సంచికలోని ప్రతి రచనా తన ప్రత్యేకతను వ్యక్తపరుస్తుంది. మామూలు సంచికకు రెట్టింపు పేజీలతో ఎన్నో శాస్త్రీయ వ్యాసాలతో, రసవత్తరమైన కథలతో—ఆకర్షణలతో వెలువడుతుంది!

**రమణీయమైన ముఖచిత్రం!**

**ఆర్ట్ ప్లేట్సుతో సర్వాంగసుందరంగా తయారౌతుంది!**

**160 పేజీలు : ఒకరూపాయి.**

**విడిప్రతి కావలసినవారు రూ 1-4-0**

పంపి రిజిస్టర్డ్ పోస్టులో తెప్పించుకోవచ్చు.

చందాదారులకు ఈ సంచిక ఉచితం.

సంవత్సర చందా రూ **5—8—0**

6 నెలలకు ,, రూ **3—0—0**

ఏజెంట్లు తమకు కావలసిన కాపీల సంఖ్యను ఇప్పుడే తెలియపరచాలి.

దేశంలోని మూలమూలలా ప్రచారంవున్న ఈ పత్రికలోని ప్రకటనలు మీ వ్యాపారాభివృద్ధికి చేదోడు వాదోడుగా వుంటవి.

ప్రకటనలు మే చివరి వారంలోగా మాకు చేరాలి.

వివరాలకు :

**అభిసారిక కార్యాలయం, తెనాలి.**

# శాస్త్రీయ లైంగిక విజ్ఞానానికి
# మీరీ పుస్తకాలు చదివి తీరాలి!

హావలాక్ ఎల్లిస్ రచనలు ★ "క్రాంతినాథ్" అనువాదం

## "సిగ్గు"

మనం ఎందుకు సిగ్గుపడాలి? స్త్రీ, పురుషునికన్న ఎక్కువ సిగ్గునుఎందుకు ప్రదర్శించాలి? సిగ్గుకూ నాగరికతకూ సంబంధం వుందా?... ఇలాటి లక్ష ప్రశ్నలకు యీ పుస్తకంలో జవాబులున్నవి.

....వెల ఒక రూపాయి.

## "ఋతుధర్మాలు"

బహిష్టు అంటే ఏమిటి? బహిష్టుకూ చంద్రకళలకూ సంబంధం ఏమిటి? లైంగిక ఉధృతం ఋతుధర్మం.గానే నేటికీ ఉన్నదా? ఆరోగ్యవంతమైన దాంపత్య జీవితంలోని రతుల సంఖ్య నిర్ణయించబడిందా? బహిష్టులో రతి నిషిద్ధమనేందుకు శాస్త్రకారులు ఏమంటున్నారు? బహిష్టుకూ స్త్రీకి కలిగే కామవాంఛలకూ ఎలాటి సంబంధం వుంది? స్వప్నస్ఖలనాలు ఋతువుల మార్పుతో భేదిస్తాంటవా?

ఇలాటి ప్రశ్న లెన్నిటికో శాస్త్రీయ పరిశోధనా ఫలితాలతో కూడిన జవాబులున్నవి.

....వెల ఒక రూపాయి.

అభిసారిక ఏజంట్ల దగ్గర దొరుకుతవి.

లేదా—

అభిసారిక కార్యాలయం, తెనాలి.




సంపుటి 1 | జూన్ 1950 | సంచిక 12

ఈ సంచికతో అభిసారికకు సంవత్సరం పూర్తవుతుంది. యీ పన్నెండు నెలల్లోనూ, ప్రతిసంచికా ఒక్క నిమిషం ఆలస్యంకూడా లేకుండా సకాలానికి వెలువరించ గలిగినందుకు పాఠకుల సహకారమే కారణమని వేరేచెప్పనక్కర్లేదు.

యీ సంపుటిలో ఎన్నో సీరియల్ వ్యాసాల్ని ఇచ్చాం. ప్రతి రచనా ఒక శాస్త్రీయదృక్పథంతో కూడివున్నదనే విషయం మాపాఠ కులందరికీ తెలుసు. సెక్సు పత్రికలంటే సామాన్యాభి ప్రాయమైన 'బూతు' ను ఎంత దూరాన వుంచామో కూడా మీకందరికీ తెలుసు. సెక్సు బలహీనత మీద వ్యాపారం చేయటానికి మేమెన్నడూ ప్రయత్నించలేదు. కేవలం ఒక ఆశయసిద్ధికోసమే ప్రతిప్రయత్నమూ జరిగింది.

పాఠకులకు ఏవిధమైన నిరాశాకలగకుండా, ప్రతిసంచికనూ, శక్తివంచన లేకుండానే వెలువరించే ప్రయత్నం జరిగింది. యీసంవ త్సరంలో మేము భరించగలంతవరకూ, అనేక ప్రకటనల్ని వొదులు కున్నాం; అందుకనే ఏసంచికా క్షణం ఆలస్యం లేకుండా వెలువరించ

కలిగాం. ఈసందర్భంలో పత్రికలో ప్రకటనలు తప్పైనవని ఏపాఠకుడూ రాయనందుకు మా ధన్యవాదాలు !

గతించిన సంచికల్ని, విడవకుండా చదివే పాఠకుల అనేక సమస్యలు తీరివుండాలి. వ్యక్తిగత సమస్యలకుగాను ఒక ప్రత్యేకత చూపనప్పటికీ, సామాన్యంగా ప్రతివారికీ కలిగే సందేహాలెన్నిటినో, మామూలు సంచికలద్వారానూ, సప్లిమెంట్లద్వారానూ కూడా తీర్చ గలిగాం. వీలైనప్పుడల్లా బొమ్మలుకూడా వేయటంవల్ల, ప్రాథమిక సత్యాలు కూడా తెలియని పాఠకులకు సయితం, విషయం పూర్తిగా అర్థమైవుండాలి.

వ్యాసాలమీద, శాస్త్రీయదృక్పథం మీద ఎక్కువగా కేంద్రీకరణ జరగటంవల్ల, కాలక్షేపానికి మాత్రమే పత్రికలు తిరగవేసే పఠితలకు కొంత విసుగ్గానే ఉండొచ్చు. కాని, వారినందర్నీ తృప్తిపరిచి పత్రిక అమ్మకం పెరగటం మాత్రమే దృష్టిలో వుంచుకోలేం. అందుకు నానా వేషాలూ వేయటం, ఆశయాలన్నీ వొదులుకొని ఉద్దేశాన్ని రెచ్చగొట్టే రచనల్ని ప్రకటించటం చేయవలసి వుంటుంది. అదిచేతనైనవారు చేయదగింది కనుక, ఆపిచ్చి వేషాలు మేము వేయదలచలేదు.

సాధ్యమైనంతలో విజ్ఞాన ప్రసారమే మాగురి అనే విషయాన్ని మరొకసారి విన్నవిస్తున్నాం; దీనికి మా పాత సంచికలే ప్రబలతార్కాణాలు. ఈ దేవపథంలో అభిసారిక ఇంకా ముందుకు సాగుతుందని నమ్మకంగా చెప్పగలం. విజ్ఞాన కాముకులు కోరేదికూడా అదేకదా!





# * శీలవతి *

రచన : ధనికొండ హనుమంతరావు

ఎండాకాలం సెలవులకు ఇంటికి వెళ్ళినప్పుడే నాకది ఒక పెద్ద సమస్యగా తయారైంది. అంతకుపూర్వం ఆమెను నేనెరగకపోలేదు. నాకామె మా ఇంటిలోని వ్యక్తివలెనే మెలగుతూవుండేది. ఇప్పుడు పెరిగి పెద్దదైనా కూడా ఆప్యాయం ప్రదర్శించటం ఆమె మానుకోలేదు. కాని ఇన్నాళ్ళూ లేని క్రొత్త అలజడి నేడు ఆమెలో స్పష్టంగా కనిపించింది.

యౌవనదశలో నేను తొందరపడలేదు. బుద్ధిపోయినంతవరకూ ఆలోచించాను; ఆమె నాకోసమై జీవించబోతోందని దృఢనిశ్చయం చేసుకునే దాకా ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేదు. అడుగుముందుకు వెయ్యటమే పెద్ద ప్రమాదమైందని తెలుసుకునేందుకు కూడా ఎక్కువసేపు పట్టలేదు.

ఒంటరిగా ఆమెను గదిలో పట్టుకున్నప్పుడు, ఆమె ఎంతో భయపడింది. అరచి గోలచేసి నలుగుర్నీ పిలిచి, నా శరీరంలోని ఎముకలనన్నిటినీ భూమట్టానికి లేకపోయినా, నానాతిట్లూ తిట్టి విదిలించుకొని వెళ్ళిపోయింది. నాన్నతో చెప్పి, పెద్ద గొడవ చేయిస్తుందేమోనని భయంతో అర్ధరాత్రి ఎవరికీ తెలియకుండానే సెలవులైనా పట్టణంలోనే గడిపేందుకుగాను బిచాణా ఎత్తేశాను.

ఆ సంఘటన జ్ఞాపకం వొచ్చినప్పుడల్లా శరీరం గగుర్పొడిచేది. ఆశాభంగం నాలో గొప్ప మార్పునుకూడా తెచ్చింది; పరస్త్రీని—ఆమె ఎలాంటి దశలో విచక్షణ లేకుండా, గౌరవించటం మొదలుపెట్టాను. యీ గౌరవానికి భయమే కారణం కావొచ్చు; ఎంతో జాగ్రత్తగా వొళ్ళుదగ్గర పెట్టుకొని సాగాను.

రెండు సంవత్సరాల తరువాత గాని నేను మళ్ళీ మావూరు వెళ్ళలేదు. యీలోగా అక్కడ అనేక మార్పులు జరిగినవి. ముఖ్యంగా నాకు తండ్రి పోవటం, ఆమె కాపురానికి వెళ్ళిన కొన్నాళ్ళకే విధవగా తిరిగి పుట్టింటికి రావటం

జరిగింది. ఇప్పుడు నాలోక ఆత్మతృప్తి తోచింది. నాకామె చేసిన పరాభవానికి విధి ఆమెను తగిన విధంగా శిక్షించాడనే ఒక ఓదార్పు కలిగింది. ఆమె నా జాలిని పొందలేక పోవటంలో ఆశ్చర్యంలేదేమో ?

ఎదురింట్లో కనుక ఆమెను చూడటంకూడా తటస్థించింది. అంత దూరంగా ఆమెను చూడలేక పోయినప్పటికీ, ఆమె దీనస్థితిలో నాయొప్పును ధరించేటంత కలిగిన బాధ్యత ఆమెకు వుందని నాకు గట్టిగా తెలుసు. తమాషా ఏమిటంటే నేను అనుకున్నంత అధ్వాన్నస్థితిలో జానకి లేదు. యౌవ్వనం పుటకన్నీ ఆమె అప్పుడే తెచ్చిందనుకోని, ఒకనాటి కళ్ళని పాకి తిరిగాన్ని గడుపుతూన్నట్టు తోచింది. జానకిలో ఇంత ధైర్యసాహసాలు వుంటాయని నేనెప్పుడూ అనుకోలేదు.

యీ పరిస్థితుల్లో కూడా తిరిగి జానకిమీద కోపావేశం విజృంభించింది. పల్లెటూరి యువకులు పూర్వంలా యువతులన్నా గూర్చి మాట్లాడుకొనేటప్పుడు, జానకి విషయంలో ఎటూ చెప్పకుండా వూరుకున్నారు. ఎవరైనా ఆమెనుగూర్చి చెడుగా మాట్లాడినట్లయితే, వారిని మందలించేందుకు కాని, ఆమె శీలాన్ని ఆకాశానికెత్తటానికి కాని సాహసించేవాళ్ళు కారు. మిగతా యువకులందరి అభిప్రాయం ఒకయెత్తూ, నా ఒక్కడి అభిప్రాయమూ ఒకయెత్తుగానూ వుంటోంది. దీనికి కారణమల్లా జానకీ నాకూ చిన్ననాటి స్నేహం. ఆమె ఇంటి పొరుగునే ఉండటంవల్ల, ఆమెనుగూర్చి నాకు తెలిసినంత వివరంగా మరెవరికీ తెలియదని వాళ్ళందరూ అనుకోవటమూను. నేను ఆమెదగ్గర పొందిన శృంగభంగం ఎవరికీ తెలియక పోవటంవల్ల నామాటలకు అధికంగా విలువ ఏర్పడేందుకు అవకాశం ఏర్పడి పోయింది.

ఒక్క నారాయణతోనే నాకు పెద్ద పేచీగా వుంది. వాడికీ నాకూ అభిప్రాయ భేదమల్లా జానకి విషయంలోనే ! ఇదిమాత్రం వాడికి ఏ విధంగానూ అర్థం కానప్పటికీ నేనువొప్పుకునే విషయంగానే ఇది పరిణమించింది.

“యీ ఆడవాళ్ళ విషయం నాకు చెప్పకోక. పైకి మహాపవిత్రంగానే కనిపిస్తారు; కాని వాళ్ళవ్యక్తిగత జీవితం సంగతి ఎవరికి తెలుస్తుంది ? ఉదాహరణకు—జానకి వుందనుకో. ఆమె సంగతులన్నీ నీకు పూర్తిగా తెలుసనుకుంటాను. కాని ఆమె వ్యక్తిగత రహస్యాలు నీకేం తెలుసు ?”

“మొత్తం ఆడవాళ్ళందరికీ కలిపి ఒకే వొక సిద్ధాంతాన్ని ఏర్పరచటం పెద్ద పొరపాటు” అన్నాను.

“చాలామంచి విషయం చెప్పావు...”

“సరే—జానకి వ్యక్తిగత జీవితం నాకు తెలియదనిగా నువ్వనటం ... మరి నీకుమాత్రం ఏం తెలుసూ, ఆమెనుగూర్చి మాట్లాడటానికి ?”

వాడి గొంతులో విలక్షణ్యం పట్టుయింది. చాలా సేపటిదాకా జవాబు చెప్పలేక పోయాను. చివరకు అన్నాడు: "పరిస్థితుల్ని బట్టి... ఆమె రాయీ రప్పా కాదు. నిండు యవ్వనంలో వుంది. విధవరికాన్ని ఆ వయస్సులో భరించటమంటే ఏటికి ఎదురీదటమే కదా! పైపెచ్చు లోకంలోని తన వయస్సు వాళ్లందర్నీ చూస్తూ, వాళ్లకి లభ్యమయ్యే ఆనందాన్ని గూర్చి ఆలోచిస్తూ చలనం లేకుండా నే పడివుండటం ఎంత కష్టమో ఆలోచించు..."

"అది కాదు..."

"ఇంకా విను: అంకంత ఇల్లు. తల్లీ, తనూ తప్ప మరెవ్వరూ లేరు. ఆమె ఏంచేసినా ఎవరికీ తెలిసే అవకాశం లేదు. తల్లి అంటావా — ఆమెను చీకటి కోణాల్లో పడివుంటుంది. ఒక వేళ చూచాయగా తెలిసినా, ఆమె పట్టించుకోదు. కన్న కూతురిమీద మమకారం వల్లనైతేనేం, ఆస్తిలో వాటామీద ఆశ భూమి వల్లనైతేనేం ఇది సాధ్యమయ్యేందుకు ఎలాటి ఆటంకాలూ లేవు—"

ఇక ఆగలేక వాడిమాటలకు అడ్డం పడ్డాను: "ఎంతసేపూ అనుకూలపరిస్థితుల్ని గూర్చి మాట్లాడుతున్నావ్ కాని, ప్రతికూల పరిస్థితుల మాటేమిటి? ఆమె యవ్వనోద్రేకాన్ని తట్టుకోలేక చేసిన ఎంతచిన్న పొరపాటైనా ఇట్టే బైట పడేందుకు అవకాశం లేకపోలేదు. నువ్వాలోచించినట్టు జానకి కావలసినంత అవకాశాలున్నట్టే అభిప్రాయాలున్న ఇరుగు పొరుగులు ఆ సంఘటన కోసం వేచి కూర్చొనివుంటారు. ఏ కాస్త అందినా మొత్తాన్ని బైటికి లాగ గలవారు. జానకి సద్వంశంలో పుట్టింది. విజ్ఞాన వికాసాలున్నవి. కుటుంబ గౌరవాన్ని మంటగలిపే ప్రయత్నం చేయదు..."

"కాని..."

"కాని లేదు; అవదూ లేదు. ఆ పరిస్థితుల సంగతి అటుంచు. ఆమె శీలాన్ని శంకించేందుకు, దురాచేయవలసిన ఆవశ్యకత ఏముంది?"

"అయితే నిష్కర్షగా కేవలం సంఘటనను చూపాలనా? బాగుంది. అదెలా సాధ్యం?"

"కానప్పుడు అంత తేలిగ్గా మాట్లాడకూడదు."

"నాకు నమ్మకమున్న విషయాన్ని చెప్పాను. అంతే!"

వాడు నన్నేమ్మ దానికి సమాధానం చెప్పలేదు. ఏదో విచిత్ర నమ్మకానికి కారణం కూడా చెప్పలేని స్థితిలో నారాయణమీద జాలివేసింది. అందుకనే ఈ వాదాన్ని మరి పెరగనీయలేదు.

ఆ రాత్రి నుంచే నాలో ఈ తరహా ఆలోచనలు బైలుదేరినవి. నారాయణ చెప్పిన మాటల విలువను అప్పుడు నేను గ్రహించలేదు కాని, ఇప్పుడు ఆమాటల్ని

గూర్చి ఆలోచించ వలసిన పనివున్నదనే తోస్తోంది. నిప్పు లేకుండా పొగ రాదు కనుక, నారాయణ కేవలం అంత తెలివిగా కాకుండా, ఏదో కారణంవల్లనే జానకిని అనుమానించి వుంటాడు; ఆ కారణమేదో నాతో ఆ కెందుకు వాడు సంకోచించి అది తనుచచ్చే విషయంగా మాత్రమే చెప్పాడు. కాని దీనికి కొంత పూర్వగాథ—నిజమైనదో, అబద్ధమైనదో, ఉండి తీరాలనే నా నమ్మకం.

జానకిని ఒక విధంగా అనుమానించేందుకు ఇంకో పెద్ద కారణం కూడా వుంది; అది నేనామె వల్ల పొందిన పరాభవానికి నాను ఆమెను నిజపరిచే ఉద్రేకం లేక, నాకు తెలియకుండానే ఏర్పడే కొంత పాక్ష ప్రాముఖ్యత. ఐతే అంత గుడ్డిగా నమ్మేందుకూ, దాన్ని ప్రచారం చేసేందుకూ నేనంత మూర్ఖుణ్ణి కాదు కనుక, మరికొంత కాలం వేచివుండాల్సి వుంటుంది.

పోతే నారాయణ మాటల ధోరణిలో ప్రస్తుతం మరొక ఆశకూడా కనిపిస్తోంది. పరిస్థితుల్నిబట్టి వ్యక్తం ఏదైనా చిత్రించుకున్నప్పుడు, జానకిలాంటి అందగత్తెమీద నా ఆశలు తీరి చిగురించేందుకూ మంచి అవకాశముంది. ఇష్టాయిష్టాలనేవి మారుతూ వంతులుగా పరిస్థితినిబట్టి మారుతూంటవి కనుక, ఆమె ఇష్టమనేది ఇప్పుడు కొత్తగా ఏర్పడినా ఏర్పడవొచ్చు. కనుక ఇంకొక్కసారి ప్రయత్నిస్తే బావుంటుందేమో?

నా ఆలోచనల రూపం ఇలా మారినప్పుడు — ఆశతోపాటు నిరాశకూడా కలిగింది. ప్రస్తుతం ఆమె నామీద కూడా మర్యాదనివ్వని కొంత విరోధం పెట్టుకుని వుంది. ఆమెను యూనివర్సిటీలో కూడా నేను మూడుసార్లునుంచీ పలకరించ లేదు; అందుకు భయపడి కాదు, ఆ అవసరం నాకు లేదనుకోని. ఏ కారణమైనా ఇది జరిగి, అపట్టుదలలు మరింతగా పెరిగినవి. నేటి పరిస్థితులకన్నా ఏ మాత్రం ఆలోచిస్తే — రెండేళ్ళనాటి పరిస్థితులే అనుకూలమైనవిగా కనిపించినవి. కాని ఆనాడు ఏం జరిగిందో, ఎలా జరిగిందో ఆలోచించుకుంటే, అందువల్ల నేను మరింత బాధపడ వలసివుంటుందని అనుమానం కలిగింది. చిరు చెమటలుకూడా పోశాయి.

♦ ♦ ♦ ♦

నాలో ఒక కొత్త స్థితి ఏర్పడింది. జానకిని ఆదరించనూలేను, ఇటు ద్వేషించనూలేను. ఆమె విషయం పట్టించీ పట్టించుకోని అపరిచిత వ్యక్తిమైన ప్రత్యేకంలోకి దిగాను.

ఎండాకాలం కావటంవల్ల పెరట్లోనే పడుకు వేశాన్ని. ఏమిటింటికే పూర్తంతా మాటిమాటికీ నిద్రలోకం గుండా నడిచాన్ని. మరి వెన్నెల రోజులైతే ఇంక చెప్పక్కర్లేదు. నాలాగే జానకికూడా బాధపడుతోందని వూహించి తృప్తిపడేవాణ్ణి !

నాలాటి ఒంటరిజీవితాన్ని గడపలేక ఆమె నాకోసమై ఏనాటికైనా సిద్ధపడి తలుపు తెరుస్తుందనే ఒక ఆశకూడా లేకపోలేదు. యీపని ఆమె చేయగలిగిన సాధ్యతకూడా వున్నదని నానమ్మకం. ఎందుకంటే నాకొంతు రెండుసంవత్సరాల క్రితమే వివాహమయింది. ఆసంగతి ఆమెకు తెలియకపోలేగా !

యీ పిచ్చిఊహాలతో మరింతసేపు మేలుకునే వాణ్ణి. కొన్నిఊహాలు కేవలం నిరాధారంగానే ఏర్పడుతున్నవి; వాటివల్ల మనకొక ఆనందం కలగటంవల్లనే కొంతసేపటివరకూ ఆ ఊహాల నిరాధారతను పాటించం; ఆతరువాత బాధ తప్పదు. తమాషా ఏమిటంటే తిరిగితిరిగి ఆ ఊహాలే కావాలని, వాటితోనే మళ్ళీ మళ్ళీ తృప్తిపడటం, బాధపడటం జరుగుతుంది.

అర్థరాత్రిదాటింది. అంతకుముందే చంద్రుడు అస్తమించాడు. చాలాసేపటినుంచీ గుడ్డివెలుగుకు కన్నులు బాగా అలవాటుపడి వుండటంవల్ల, నాకంతా స్పష్టంగానే కనిపిస్తోంది. ఒక పురుషుడు రహదారిన దొంగలాగే చప్పున జానకి ఇంటి ముందు ఆగి, ఒక్కసారి అటూఇటూ చూసి, వీధివాకిలిగుండానే లోన ప్రవేశించాడు. మొదట్లో దొంగేమో అనుకున్నాను.

దొంగకు ఇంత తేలిగ్గా ప్రవేశం దొరకదు కనుక ఇదేదో అంతా ముందుగానే అనుకొన్న వ్యవహారమై వుంటుందని తేలిపోయింది. ఆమనిషెవరైతే పోల్చలేనుకాని, జానకికోసమే వాడు ఆమె ఇంట్లోకి దూరాడని మాత్రం నాకు గట్టిగా తెలుసు.

యీ జానకి—దీన్నిగూర్చి నాకింతో మంచి అభిప్రాయాలుండేవి. దీన్ని జవరాలనుకొని పోట్లాడాను కూడాను! ఇక నాకళ్ళారా చూసిన యీ దృశ్యంతో దానిమీద నాకొక దురభిప్రాయం ఏర్పడిపోయింది. ఇంత నీచురాలని తెలిస్తే, నారాయణతో వాగ్వాదం చేసుకునే వాణ్ణే కాదు. నారాయణ దీనివ్యవహారాన్ని నాకన్న ముందుగానే పసిగట్టాడు. ఐతే యీ సంఘటన ఆధారంగా కేవలం నేను నారాయణతో కాని, మరెవరితోనైనా జానకి శీలాన్నిగూర్చి చెడుగా మాట్లాడలేను. ఎందుకనంటే నేను నారాయణను నిలదీసినట్టుగానే, నన్నెవ్వరైనా నిలదీసి దులాపేయమంటే గొంతులో వెలక్కాయ పడుతుంది!

ఇది—నన్ను కాదన్నందుకు, ఒక విధంగా ఆమె శీలాన్ని మెచ్చుకొని, దానిమీద ఒక గౌరవ భావాన్ని ఏర్పరచుకున్నాను; ఇప్పుడు యీపని చేస్తోందంటే అర్థమేమిటి? వ్యభిచారిణిగా మారినందుకు కాకపోయినా, ఆ ఆనందాన్ని నాకూడా పంచనందుకేమో జానకంటే మండి పోతోంది.

ఆ వ్యక్తి ఎవరా అనే సమస్య తీరలేదు. కాపలాకాసి చూస్తున్నాను; మళ్ళీ వెలికి రాకపోతాడా అని...ఎప్పుడు నిద్రపట్టిందో కాని—తెల్లారాక, పొరపాటు జరిగిందని తల కొట్టుకున్నాను.

ఇదివరకు జానకంటే వుండే బెరుకు పోయింది. ఆమెను తేలిగ్గా 'ఏ సంగతి నాకు తెలియదూ?' అన్నట్టు చూసే ధైర్యం కలిగింది. అంతే కాదు— ఇంకా ముందుకు పోయి, ఆమె కోసం ప్రయత్నించి—ప్రయత్నించటమేమిటి, సరాసరి ఆమె పడకగదిలోకే దూరినా మరేం ప్రమాదం లేదన్నంత ధీమా ఏర్పడి పోయింది. ఏమైనా సరే కనిపించగా...ఆమె పరువు మర్యాదలు నా చేతుల్లోనే వున్నవనే విషయం అర్థమయ్యేట్టు చేస్తాను.

ఈసారి దూరం ఆలోచించాను; అంతా పట్టాలమీది రైలులాగే, సక్రమంగా జరిగి తీరాలనే నమ్మకం చిక్కింది. అటునుంచి ఆహ్వానం రావటానికి వున్న ఇబ్బందులుకూడా నాకు తెలుసు; రాత్రి జరిగిన వ్యవహారం నాకు తెలుసని ఆమెకు తెలియదుగా! అందుకని నేను ఆమె పిలుపు కోసమే ఎదురు చూస్తూంటే, విలువైన కాలమంతా దొర్లిపోతే పోతుంది; బహుశా అప్పటికి ఆమె తలతో పాటు నా తలా మున్గబెట్టుకోవొచ్చు. కనుకనే తొందర పడ్డాను.

ఎన్నడూ లేనిది ఆమె ఇంటికి వెళ్లాను. ఈ వెళ్లటంలో నాకున్న ధైర్యం సడలిపోతుందనే భయం లేదు. ఈసారి నా చేతుల్లో ఆయుధం వుందనే వుందిగా! నేను వెళ్లేప్పటికి ఆమె తల్లి దగ్గర్లో పనిచేసుకుంటోంది. నాకి ఎదురుపడి, మొహం చిట్లించి చీదరించుకుంటుందనుకున్నాను. కాని అలాటి దేమీ జరుగలేదు. ఆమె ఎంతో స్నేహభావంతో ఎదురై ఆహ్వానించింది. నవ్వుతూ "బాగున్నారా?" అంది.

నా సగం శక్తులు చచ్చినయ్. ఏమాత్రం ఎదిరించే స్వభావం కనబరిచినా పాశుపతాస్త్రాన్ని రెట్టింపు బలంతో సంధించేవాణ్ని...కాని కథ ఇలా అడ్డం తిరిగినందువల్ల వెంటనే చల్లారి పోయాను.

"బాగానే వున్నాను...కోలా చూస్తూనే వున్నావుగా !"

ఆమె నవ్వి వూరుకుంది. మా మధ్య కొన్ని క్షణాల నిశ్శబ్దం భరించరానంతగా వుంది. ఏం చెయ్యాలి అనే ఆలోచన ప్రారంభమైంది. ఏం చెయ్యాలని ఇక్కడికొచ్చాను? నేను భయపడటమెందుకు? పోయిన శక్తులన్నిటినీ తిరిగి కూడదీసుకుంటున్నాను.

"రాకరాక వొచ్చినట్టున్నారు?" అంది.

"లేదు...నీ కోసమే"

"పోండి! పరాచికాలు మానలేదింకా"

"తమాషా కాదు. నిజానికి నేనిక్కడికి రావొచ్చిందే. ఈసారితో ఏటో అటు తేల్చుకుందామనుకున్నాను." ఆమె ధోరణికి ఇది తగిన సంభాషణ కాదని తెలుసు; ఇంత సూటిగా మాట్లాడుతానని ఆమె అనుకోని వుండదేమో కూడా. కాని వ్యర్థంగా సంభాషణ పెంచి, నా జాగ్రత్తలు పోవాల్సిన అవసరాన్ని తగ్గించు

కోవాలని, మధ్యలో దారితప్పినా, తీరవలసిన గమ్యస్థానమింకా నాదృష్టిలోంచి పోలేదు.

ఆమె మాట్లాడకుండా నా మొహంలోకి నవ్వి నేలచూపులు చూస్తూ నిలబడింది... అంగీకారమేనా? ఒక్కసారి వొళ్ళంతా విద్యుత్ ప్రవహించినట్టయింది. ఏమైనా కానిమ్మనుకున్నాను. చప్పున ఆమె చెయ్యి పట్టుకున్నాను. ఆమెఅభ్యంతర పెట్టలేదు; సిగ్గుపడి మాట్లాడనూలేదు.

"అబ్బ... వూరుకోండి, అమ్మవొస్తోంది" అంది.

బతికి పోయ్యాను. ఒక విధంగా వాళ్ళ అమ్మే యీ వ్యవహారాన్ని సులువు చేసింది. ఎందుకంటే ప్రస్తుత సంఘటనకు ఆమె అడ్డంపడ్డా, ఆమె తల్లి వొస్తోందనే అభ్యంతరం తప్ప, జానకికి మరో అభ్యంతరం లేదనే సంగతి స్ఫటికమంత స్పష్టంగా తేలిపోయింది.

ఆమె తల్లిగారి దగ్గర నక్కవినయం చూపాను.

"బాబుకు కాఫీ ఇవ్వవే" అంది వాళ్ళమ్మ—దొడ్లోకి వెళ్తూ.

జానకి వంటింట్లోకి మాయమైంది. చిక్కని కాఫీ తేకపోతే పోయింది, జానకితో పూర్తిగా వ్యవహార పరిష్కారమవలేదనే బాధకలిగింది.

నేను అనుకున్నదానికన్న జానకి తెలివైందే—ఐదు నిమిషాల్లోనే కాఫీతో హాజరైంది.

కాఫీ తాగుతూ "ఐతే జానకీ—ఎప్పుడురానూ?" అన్నాను, ఆమె ఇచ్చిన చనువును ఎంతబాగా ఉపయోగించుకో గలిగానో తలుచుకుంటేనే గర్వం కలిగింది.

"ఎక్కడికీ? ఎందుకూ?" అంది.

ఆమె ముఖకవళికలబట్టి శాంతించాను కాని, లేకుంటే గుండెగుభేలుమనేదే!

"నీదగ్గరికి... ఎందుకో అప్పుడు చెపుతాను"

ఆమెమాట్లాడకుండా నేలచూపులు చూడసాగింది.

"మళ్ళీ మీ అమ్మవొచ్చిందంటే అంతా మించి పోతుంది" అని హెచ్చరించాను.

ఆమె మౌనం భరించ రానిదైంది.

"మాట్లాడవేం?" అన్నాను బతిమాలే ధోరణిలో.

"నారాయణకు తెలిస్తే...?"

"ఎందుకు తెలుస్తుంది? నేను చెప్పనులే!" యీ నారాయణగాడితో ఇంత కలిసి మెలిసి తిరుగుతూన్నందుకు, ఎంత ప్రమాదం వాటిల్లింది!

"రాత్రికి రండి...రెడ్డివారింటి దగ్గర...పదకొండింటికి—" అని చెప్తూనే ఇంట్లోకి మాయమైంది.

నా కాళ్ళు వణుకుతున్నా లేని శాంతిమరకను లెక్కచెయ్యకుండానే బైటపడ్డాను.

♦ ♦ ♦ ♦

రోజులు గడుస్తున్నాయ్. జానకితో నా స్నేహం దినదినాభివృద్ధి పొందుతూనే వుంది. ఒకనాడు మామూలుగా జానకి విషయం మా స్నేహ బృందంలో చర్చనీయాంశమైంది.

నేనుమాత్రం ఏమీ మాట్లాడలేదు. వాళ్లలో వాళ్ళే తెలిసీ తెలియనిమాటలన్నా వింటూ వూరుకున్నాను. నారాయణ పూర్వం నాదగ్గర వాగినట్లే వాగాడు; దాని కూడా నేను లెక్కచేయలేదు.

అందరూ ఇళ్ళకెళ్ళారు. నేనూ నారాయణా మిగిలి పోయాం.

"జానకి తిరుగుబోతంటావా ?" అన్నాడు వాడు.

"ఏమో...పరపురుషుల్ని పట్టి పరిశీలించి పట్టిచూస్తే, తిరిగేందుకే అవకాశం వుండదనుకుంటాను"

"నువ్వు అట్లానే మాట్లాడుతావేం ? మనం ఏదో మనసుల్లో పెట్టుకొని ఆడవాళ్ళనుగూర్చి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతాం. ఇందాక ఆ నారాయణగాడు అట్లావాగాడే, వాడి అరకాలిమంట నెత్తికెక్కిందంటే నమ్ము"

"ఎందుకని ?" అన్నాను.

"లేకపోతే...పెళ్ళైన మూడుసంవత్సరాలుగా ఆమెను అనుభవించాడా అంతకుముందు ఆమెను పతివ్రత అనేవాడు. వీడు అక్కడికి రాకపోకలు సాగించాడు; వీడిపాలబడి ఆమె వ్యభిచారిణివింది. దాన్నే వీడు ప్రచారం చేస్తున్నాడంటే దానికి కారణమల్లా ఆమె వీడికి అవకాశం ఇవ్వటమేకదా !"

"నిజమేనా ?" అన్నాను,

"ఇద్దరిమధ్య జరిగిన ప్రణయలేఖలు నాదగ్గరేవున్నాయ్" అన్నాడు.

గతుక్కుమన్నాను.

"మరి వాడు నిజమే చెప్పాడుగా ?"

"నిజం అబద్ధం అని కాదు, అబద్ధం ఆడకూడని విషయమూ కాదు. ఒక్కటి ఆలోచించు వీడి విశ్వాసం, అభిమానం ఏమయినట్టంటావ్ ?"

నేనేమీ మాట్లాడలేదు.

"అందుకనే సెంగలాతి అంటే ఆడవాళ్ళకు అంత ఏవగింపు! నారాయణ గాడికి ఆమెతో చెడింది ఇందుకు కాదూ" అన్నాడు ఇంటికి మళ్లుతూ.

ఆ రాత్రల్లా ఆలోచించాను. సాంబయ్య చెప్పింది అక్షరాలా నిజం. ఆమె లొంగిన పాపానికి గాను, ఆమెనుగూర్చి నారాయణ చెడుగా మాట్లాడ గలిగాడు; నాకేమిటి—సాంబయ్య నా నోటికి తాళం వెయ్యకపోతే నేనూ అంతకు తక్కువేమీ వాగేవాణ్ణి కాను... ఇప్పుడు అర్థమౌతోంది. ఆనాడు ఆమె 'నారాయణకు తెలుస్తుందేమో' అన్నది ఇందుకేనేమో? అసలే విశ్వాసం లేని నారాయణ; నావల్లనే నారాయణకు ఆమె సంగతి చెప్పి వుంటుంది—తనకు ఇంకా హాని చేస్తాడనేమో? జానకి ఎదురు తిరిగినప్పుడు ఆమె శీలాన్ని భూషించాను; నాకు లొంగినప్పుడు దూషించాను. అంటే—నాకు లొంగటమే నా దృష్టిలో ఆమె దిగజారిపోవటమైంది...

దూరం ఆలోచిస్తే ఆమె మీద—ఆమెమీదేమిటి స్త్రీజాతి మీదనే జాలి కలిగింది. ఇలాగే పురుషుల్నిగూర్చి వారు అనుకుంటారనే నమ్మకం నాకులేదు. ఆడదిలోలేని పురుషుని పాత్ర ఏమిటా, యీ రూపంలో, ప్రచారానికి తావిచ్చే విధానంలోమాత్రం కాదేమో? అందుకనే నాలోటి వాళ్ళను జానకిలాంటి తెలివి గలవాళ్ళు సాధ్యమైనంత వరకూ దూరాన వుంచటం...

జానకినిగూర్చి చెడుగామాట్లాడి ఆమెతో విరోధం తెచ్చుకోకూడదని ఒట్టు పెట్టుకున్నానంటే ఆశ్చర్యం లేదు!






ఈ వ్యాసావళి ఎప్పుడో ప్రచురించబడి ఉండవలసింది. సెక్స్ విజ్ఞానమంటే ఏమిటనే విషయమన్నా తెలుసుకోకుండా, దాన్ని అడిపోసేవారికి ఇది కనువిప్పు కావటంలో ఆశ్చర్యం లేదు. ఏది విజ్ఞానం, ఏది కాదనే విషయం తెలియక—మరికొంతమంది, ఇది బూతు సాహిత్యమనీ, దీన్ని అంటనేకూడదనే అభిప్రాయంలో వున్నారు; అలాటి వారికూడా యీ వ్యాసావళి విడమర్చి ఏదివిజ్ఞానమవుతుందో, ఏది అజ్ఞానమే అవుతుందో తెలియ చెపుతుంది.

ప్రస్తుత ప్రపంచంలో సెక్స్‌కు ఒక విశిష్టస్థానం ఏర్పడిపోయింది. జీవితంలో అదివొక గొప్పశక్తిగా మారిపోయింది. పూర్వీకులకన్న, మనకు యీ సమస్య గడ్డయేందుకు కారణమల్లా నేటి నాగరికతే.

కాని యీ సమస్య ప్రాముఖ్యతను గమనించకనే చాలామంది పెడదార్ల పడటమౌతోంది. చిన్నతనంనుంచే యీ విజ్ఞానంతో తగినంత పరిచయమేవుంటే, ఇలాటి ప్రమాదాల నెన్నిటినో దాటవొచ్చనే విషయం అనేకసార్లు ఋజువైంది. ఈతరంవాళ్లు చేసేఅనేక పొరపాట్లు, ముందుతరం వాళ్లు చెయ్యకుండా చూడ గలుగుతే, యీ సమస్య ఇంత భీకరరూపం దాల్చలేదు. పెద్దలు యీ తప్పులకు ఎందుకు గురయ్యారో కొమారం ఆలోచించినట్టయితే—వారికి యీ విజ్ఞానం లోపించటమే కారణమని తేలుతుంది. సం॥ అభిసారిక.

ఈ ఉదాహరణలన్నీ చూశాక మనకొక గొప్పసమస్య ఎదురౌతుంది. పిల్లల్లో సరైన సెక్స్‌విజ్ఞానం, వారి భావిజీవితాల్ని కూలదోయని తీరుగా ఎలాఇవ్వటం ? ఈసమస్య కొద్ది అలక్ష్యంతోనైనా ఎదుర్కొనకతప్పదు. ఇది ఈనాటి సమస్యఅనుకోవటం పొరపాటు. 3,500 సం. ల క్రితం ఈజిప్షియన్ తండ్రి తన సంతానానికి ఇలా బోధించేవాడు: "నిన్నుకడుపులో పెట్టుకొని కాపాడిన తల్లిని నీకిచ్చాను. నవమాసాలూ తల్లిఒక్కతే నిన్నుభరించి, పొంది కన్నది. కనటంతోనే ఆమె భారం పోలేదు. మరిమూడు సంవత్సరాలపాటు తన చను మొనలమీద నిన్ను పెంచుతూ, కంటికిరెప్పలాగ కాపాడింది. నీమలమూత్రాదుల్ని ఆమెఎన్నడూ అసహ్యించుకోలేదు. ఎన్నడూ నీగురించి ఆమె కష్టపడలేదు. నీవుబడికి వెళ్ళసాగాక, ఆమె ఇంటి పనులన్నీ చేసుకొని, తనభర్తా, సంతానం కూడా కడుపునిండాతిని ఆనందంగా వుండేందుకు ఎంతో చాకిరీ, సేవా చేయ సాగింది... ఈవిషయాల్ని విస్మరించకుండా, నీకు సంతానం కలిగినప్పుడు, నీతల్లి దండ్రులనుంచి నీవుపొందిన ఆదరణలాటిదాన్ని నీ సంతానానికి ఇవ్వు—"

సరైన సెక్స్‌విజ్ఞానమేపిల్లలకులేనట్లయితే, వారు తలకోకవిధంగా, తాము ఊహించేదాన్ని. వినేదాన్ని 'పట్టి' కేవలం వికృతమైన పిచ్చిపిచ్చి అభిప్రాయాల్ని, భావాల్ని కలిగివుండటం జరుగుతుంది. అమాయకత్వంలో, తెలియని తనంలో పిల్లలు పెరగటంవల్ల జీవితంలో వారు ఎదుర్కోవాల్సిన సమస్యలు మరింత భయం కర రూపందాల్చగలవనే సత్యం, అనేకమంది మనస్తత్వ వేత్తలు ఏళ్ళతరబడిగా రుజూచేస్తూనే వుండటంవల్ల, ఈ అపాయాలనుంచి తప్పుకొని, పిల్లలకు సెక్స్ విజ్ఞానం ఇవ్వాల్సిన ఆవశ్యకత రోజురోజుకూ వృద్ధికావాసాగింది.

చికాగోలోని డాక్టర్ డి. ఎఫ్. బట్లర్ ఇలా అంటాడు. "తల్లిదండ్రులు ఎంత పవిత్రాశయాల్తో తమ పిల్లలకు చెడు ఆలోచనలు రాకుండా ప్రయత్నిం చినా, మతైకంగా భక్తి, భయం మొదలైన వాటితో పిల్లల్ని కట్టడిచేసినా, ఎంత సంస్కారంతో కూడిన పరిసరాల్లో వారిని పెంచినా—ఒకే ఒక్క క్షణం ఈశిక్షణ నంతనూ తుడిచివేయగలిగినంత శక్తివంతమై వుంటుంది! ఆ క్షణంలో ఏదిమంచి, ఏది చెడు అనే విచక్షణా జ్ఞానం వుండదు."

చేసిన పరిశోధనల ఫలితంగా, గమనించబడ్డ సత్యాల్లో—కేవలం మహా నిష్ఠ తమ జీవితాన్ని ధారపోసేందుకు ప్రయత్నించే చర్చికి సంబంధించినవారే- లైంగిక వాంఛల్ని తొక్కిపట్టలేక ఇట్టే ఉద్రేకాన్నిపొంది పతనమయేందుకు, ఇతరులకన్న ఎక్కువ అవకాశాలున్నవని నమ్మవచ్చు. ఎదుగుపిల్లల విషయం తీసుకుంటే—వారికి కావలసిన సెక్స్‌విజ్ఞానం తల్లిదండ్రులనుంచిరాదు; అవిజ్ఞా నమంతా సమృద్ధిగావుంది తోటిమూకదగ్గర, పాఠశాలలో తోటి అల్లరిమూక దగ్గర

తోటమాలిల దగ్గర—ఎవరైతే సిగ్గువిడిచి బాహాటంగా బూతులు మాట్లాడేం దుకు సంకోచించరో అలాటి ఏ వ్యక్తి దగ్గర్నుంచైనా సరే, యీ విజ్ఞానాన్ని సంపా యించుకుని తీరుతారు, వికారాల కార్యంలోకి పొరలి పెట్టవలసి వస్తుంది. ఇక ఆడపిల్లల విషయంలో గాల్టన్ ఇలాఅన్నారు. "తల్లి ఎంతో జాగ్రత్తతో 17-సం. ల వరకూ కూతుర్ని కంటికి రెప్పలా కాపాడాలి. ఇంత జాగ్రత్తగా వున్నప్పటికీ, పనిమనిషి మాట్లాడే బాధ్యతలేని ఒక్కమాట, ఒక్క సంభాషణ, ఒక్క ఎగతాళి- యీ శిక్షణనంతనూ క్షణంలో దులిపివేయ గలుగుతుంది!"

ఇళ్ళల్లోని పనిగత్తెలు, ఇతర పనిపాటలుచేసే తక్కువ తరగతి జనాభా—మధ్యతరగతి కుటుంబాల్లోని ఆడపిల్లల్ని ఎలా పాడుచేయగలరో తెలియజేసేట 'స్త్రీలలో కామోద్రేకం' అనే ప్రకరణంలో వివరంగా ప్రస్తావించ బడింది. వీరే పిల్లల్ని చెడగొట్టటం ఒక్క పనిగత్తెలేనా అనే అనుమానం కలగవొచ్చు. వాళ్లొక్కళ్ళే కారణమని ఇదమిత్థంగా చెప్పలేం. జర్మనీలో ఎక్కువ పరిశోధనలు చేసిన డాక్టర్ అల్‌ఫ్రెడ్ కెండ్ ఇలాఅంటారు; "మా ఇంటిలో అనేకమంది పనిగత్తెలు మారుతూండేవారు. పిల్లల జాగ్రత్తలో వారు మాతోనే వుంటూన్నప్పటికీ, వారు యవ్వనం వొచ్చేటంతవరకూ, ఏ పనిగత్తె నోటినుంచీ ఒక్క అశ్లీల పదంకూడా వినిపించలేదు." ఇంగ్లండ్ విషయంలో, ఎల్లిస్ అనుభవంకూడా కెండ్ అనుభవంతో కలిసిపోతుంది. కాని యీ అనుభవాల ఆధారంగానే సిద్ధాంతాన్ని ఏర్పరచలేము. ఇంకో ఇబ్బంది ఏమిటంటే—పురుషునివంచే కాముక వ్యాపారం మొదలు కావాలనే స్త్రీ అభిప్రాయంలో, అమాయకత్వంలో మొగ పిల్లలతోటికి యీ పనిగత్తెలు అంతగా రాకపోవటం జరుగుతుంది. అందుకనే పిల్లల అమాయకత్వానికి తోడుగా, యవ్వనంలో వున్న పనిగత్తెల నిర్లక్ష్యంవల్ల మొగ పిల్లలకు వారి ప్రమాదం దాదాపు లేకుండావుంటే అవకాశం వుంది.

ఇక స్త్రీలవిషయంలో—కేవలం అమాయకంగావుంటే అజ్ఞానం ప్రమాదకరమైనదనే నమ్మకాన్ని మన స్త్రీవేత్తలందరూ నమ్మారు; ఎందుకనంటే తగినంత విజ్ఞానం లేకపోవటంలోనే అజ్ఞానానికి తగినంత చెడు పునాది ఏర్పడి వుంటుంది.

డాక్టర్ గుడ్‌చైల్డ్ ఇలా అన్నారు: "మనదయింతవరకూ పిల్లలకు తగినంత విజ్ఞానాన్ని ఇవ్వకుండానే కేవలం వినోదార్థం—అనేకరకాలుగా కామోద్రేకాన్ని రెచ్చగొట్టే దృశ్యాల మధ్యకు తీసుకొని వెళ్ళేందుకు పట్టణాలకు పంపటమే ఒక నేరమని చెప్పేందుకు సంకోచించను. తగిన విజ్ఞానం లేకుండా స్వర్గానికి పంపినా వారుఅనుభవించేదేమీ లేదని వేరే చెప్పనక్కర్లేదు."

మరి స్త్రీల విషయంలో, యీవిజ్ఞానం లేకపోవటంలో ఇంకో పెద్ద ఇబ్బందివుంది: స్త్రీ సమస్యల్ని అర్థంచేసుకోలేక, ఆమె ఇతర స్త్రీల సమస్యల

పట్ల ఎలాటి సానుభూతినీ చూపలేకపోవటం జరుగుతుంది. ఆడది ఆడదానికి సానుభూతి చూపలేక పోవ్యటానికి కారణమల్లా—జీవితాన్ని గూర్చిన విజ్ఞానం తగినంతగా లేకపోవటమే !

ఈ విషయాన్ని నిశితంగా అర్థంచేసుకో గలిగిన ఒక విదుషీమణి, వ్యక్తిగతంగా ఇలా రాస్తోంది : "తమ విషయంలోనూ, తమ జాతికి చెందిన ఇతర వ్యక్తుల విషయంలోనూ ఏమీ తెలుసుకోకుండానే, అమాయకత్వంలో స్త్రీలు శిక్షింపబడటం వల్లనే వారి జీవితాలు భయంకరంగా వున్నవేమో ? పురుషుడికి స్త్రీ సమస్యల్ని గూర్చి తెలిసినదాంట్లో సగమన్నా స్త్రీకి తెలియక పోవటమనేది నేను చాలామంది స్త్రీల పట్ల చూడగలిగాను."

ఈ అమాయకత్వంతో విజ్ఞానాన్ని కప్పిపుచ్చేందుకు, సాంఘిక కట్టుబాట్లు, కాపలాలు, నీతినియమాల హద్దులు దాటేందుకు వీలులేకుండా వాతావరణాన్ని సృష్టించటం ముఖ్యమైనవి విశేషంగా ఉపయోగపడుతూన్నవి. మిల్ అనే ఆయన అన్నట్టు—స్త్రీ తన శీలాన్ని కాపాడుకునేందుకు ఈ కట్టుబాట్లూ, చట్టాలూ, కాపలాలూ పెంచటంవల్ల జరిగేదేమీ లేదు; కాని వారికి లైంగిక జీవనంలోని కష్టసుఖాలు, వాటివల్ల వొచ్చిపడే ఆపదలు మొదలైన వాటిని ముందుగానే బోధించి శిక్షణ ఇవ్వటంవల్ల శీలం దానంతటదే కాపాడ బడుతుంది!

ఈ చట్టాల్ని, కట్టుబాట్ల్ని కాపాడేది ఎవరు ? ఈ సంఘంలోని వ్యక్తులే! స్త్రీ తన శీలాన్ని కోల్పోయ్యేది కూడా ఈ సంఘంలోని వ్యక్తులవల్లనేగదా ! మడికట్టుకట్టి దొంగతనాన్ని అరికట్టేందుకు ప్రయత్నించటానికీ, కేవలం పశుబలంతో నీతి నియమాల్ని బలవంతాన ప్రయోగించిన దానికీ భేదమేమీ లేదు. కనుక ఈ అపాయాలను వేళ్లతో తీసివేసేందుకే ప్రయత్నం జరుగవలసి వుంది.

ఇతరులవల్ల కాపాడ బడటమనేది అసాధ్యమైన విషయం. కనుక ఈ శీలమనేదాన్ని వ్యక్తే కాపాడుకునే ప్రయత్నం జరగాలి; అంటే లైంగిక జీవనంలో ఏమేమి ప్రమాదాలు వున్నవో, వాటిని తప్పించుకుంటూ బతకటం ఎలాగో చెప్పితీరాలి. ఎన్నోరకాల నేరాల్ని గూర్చి క్షుణ్ణంగా తెలిసిన పెద్దపెద్ద లాయర్లుకూడా, లైంగిక శిక్షణ పరిగాఢంటే లైంగిక నేరాలసంఖ్య చాలాభాగం తగ్గిపోతుందనే అభిప్రాయాల్ని వెలిబుచ్చారు.

ఒక్కసారొక స్త్రీ ఈత నేర్చుకుంది. ఆమె మతాధికారి ఎంతో భయపడి "ఈత నేర్చుకోవటం స్త్రీ లక్షణం కాదు" అన్నాడు. అప్పుడామె "ఏ నీటి ప్రమాదంలోనన్నా నేను మునిగిపోయ్యే పరిస్థితివొస్తే ఏంచేయాలి ?" అనిఅడిగింది. అప్పుడతను "పురుషుడువచ్చి నిన్ను కాపాడేదాకా, వేచివుండాలి" అని జవాబు చెప్పాడు. ఇక్కడ స్త్రీలకు స్వర్గమార్గం చూపే పద్ధతులు—పాతపద్ధతి, కొత్త

పద్ధతి అని రెండు కనిపిస్తవి. లైంగిక సాగరంలో మునిగిపోయి ఆహ్వానానికి గురైన స్త్రీలకన్నా, నీటిగండాల్లోని ప్రమాదాలు ఎదుర్కొన్న స్త్రీలు చాలా తక్కువ. అలాటి సమయంలో ఏది తరించేమార్గమో శాస్త్ర మెరుగున్న వ్యక్తులకు అర్థంకాక పోదు.

19-వ శతాబ్ది మధ్యంలోని నవలా కారుల్లో ప్రసిద్ధికెక్కిన అల్ఫోన్స్ డౌడెట్ నవల్లోని భాగాలు యీనాడు ఏదో కులాసాకు చదివెయ్యటం జరుగుతోంది. పిల్లలకు లైంగిక విషయ బోధన విషయంలో ఆయన వ్యతిరేకించి, ఇలా అన్నారు. "మొగపిల్లలు యీ లైంగిక విజ్ఞానాన్ని వీధులనుంచీ, దైనందిన వ్యవహారాలనుంచీ, సాహిత్యంనుంచీ నేర్చుకుంటారు. పోతే ఆడపిల్లలకు శరీరశాస్త్రం చెప్పటంలో ఎన్నో ఇబ్బందులున్నవి. అది నిజాలేవైనా భయంకరంగానూ, ఏవగింపు కలిగించేదిగానూ, స్త్రీత్వాన్ని పాడుచేసేదిగానూ పరిణమిస్తది." ఇలాటి వాదాలు 19-వ శతాబ్దంలో జరిగినవి కాని, యీనాడు బాలబాలికలకు లైంగిక విజ్ఞానాన్ని ఇవ్వటాన్నిగూర్చి మనలో నేతృత్వులందరూ తమ అంగీకారాన్ని తెలిపారు; ప్రజల్లో కూడా యీ విజ్ఞానావసరం మితిమీరి పోయింది.

ఆ పాతవాదాల్ని చూస్తే—మంచిచెడ్డ ప్రతిదానికీ తారతమ్యం తెలియక, అవి ఎక్కణ్ణుంచి, ఎలాగో స్తూలో తెలుసుకోవక్కర్లేదు—అన్నట్లు ఉన్నది. ఐతే డౌడెట్ కాలంలోకూడా లైంగిక విజ్ఞానావసరాన్నిగూర్చి చర్చించినవారు లేక పోలేదు. ఉదాహరణకు—డౌడెట్ సమకాలికుడైన కవయిత్రి పాట్ మోర్ 'పవిత్రాభిప్రాయాలు — నాడు, నేడు' అనే తనపుస్తకంలో — తనకాలంలో పెద్దలు పిల్లలకుతూహలాల్ని తీర్చటానికి ఇష్టంలేక, మౌనాన్ని వహించిన కారణంగా అపవిత్రత ఒక అంటువ్యాధివలె ఎలా ప్రబలిందో వివరించారు. నిన్న మొన్నటి వాడైన మెక్ ప్రెస్ హాల్ శాస్త్రీయ దృక్పథంతో కూడిన లైంగిక విజ్ఞానం స్త్రీలకు అత్యవసరమని, అది తప్పుడైతేనే అవినీతి పెరిగే అవకాశం ఉంటుందని. ఆ విజ్ఞానాన్ని వారికి ఇవ్వకపోవటమే పెద్ద పాపకార్యమౌతుందని అన్నాడు.

సుప్రసిద్ధ బెల్జియమ్ నవలాకారుడు కామిల్లి లెమోన్నియర్ తన నవలలో యౌవన యువకులకు లైంగిక విజ్ఞానావసరాన్ని గూర్చి చర్చించారు. పెన్స్, బింగ్ బరత్వం అనుభవాల వల్ల పవిత్రాభిప్రాయాలమధ్య పెరిగిన ఒకానొక యువకుని చరిత్రను ఆయన వివరంగా చిత్రించారు. అమాయకత్వంలో, తనకు గల యీ ప్రతిబింబాన్ని తన తప్పుడతనంలోనే నమ్మటం, అనుకరించటం జరిగింది. యీ విధంగా ఏది సత్యమో, ఏది కాదో తెలుసుకోలేకనే, అతను అనేకమంది స్త్రీల వలల్లో పడటం, ఎప్పటికప్పుడు అదంతా పవిత్రప్రణయమనే భావనలోనే

వుండేటం, అదివరకు ఎంతోమంది పురుషుల్ని చవిచూసిన ఒకానొక స్త్రీ — యీ యౌవనుణ్ణి కేవలం తన శరీరతృప్తికి సాధనంగా, ఆటవస్తువుగా ఉపయోగించుకోవటం, జరిగింది. ఆ యౌవనుడికే కనుక తగినంత లోకజ్ఞానం వున్నట్టయితే, అతని జీవితంలో ఇన్ని పొరపాట్లు జరిగేవి కావు. ఆపాత్రను బట్టి, లైంగిక విజ్ఞానం ఆరోగ్యకరమైన ఆనందమయ జీవితానికి ఎంత అవసరమో, విజ్ఞానికి ఏది స్వభావసిద్ధమో దాన్నితోసిపుచ్చి పెడమార్గాల మనసును మళ్ళించుకొనే అవకాశాలు ఎలా ఏర్పడుతవో తెలుసుకోవొచ్చు. ఆ పుస్తకం ప్రచురించ బడ్డందుకు ప్రాసిక్యూషన్ రావటం, 1901 లో వాదోపవాదాల తరువాత ప్రభుత్వం రచయితను నిరపరాధిగా భావించి వొదిలెయ్యటం జరిగింది. అనాటినుంచీ ప్రజల్లోనూ, సంఘంలోనూ ఎలాటి మార్పులు అవసరమై యీనాడు మనందాకా యీ లైంగిక విజ్ఞాన తృష్ణకు ఎలా దారితీసి వుంటవో ఊహించుకోవచ్చు.

కొంటెట్ చెప్పినవాదం సత్యదూరంగానే వుందనాలి. కానీ లిటిల్ టన్ అనేఆయన ఆడపిల్లకు సెక్సువిజ్ఞానమంతా, ఆమెతల్లే నేర్పగలిగివుంటుందనే నిశ్చితాభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. "ఆడపిల్ల యీవిజ్ఞానాన్ని తన తల్లినుంచి పొందేప్పుడు, అతి సహజంగానూ, సిగ్గుతో కుంచుకొని పోకుండానూ, అర్థం చేసుకొని పాటించుకొన్నప్పుడు పొందే ఉత్సాహంతో — అనంతమైన సృష్టిలోని సౌందర్యారాధనకు తయారౌతారు. కవులు, కళోపాసకులూ కూడా పిల్లల అమాయకత్వంలోని సౌందర్యాన్ని గూర్చి చెప్పటం మనం వింటూవుంటాం. కాని వీరిలో ఏ ఒక్కరికీకూడా పిల్లల పుటకనుగూర్చి, సృష్టిరహస్యాన్ని గూర్చి తమ ఉనికినిగూర్చి తెలిసి తీరవలసిన తమబాధ్యత జ్ఞాపకమే లేదని నేను సాహసంతో చెప్పగలను. మనం యీపిల్లల్లో విజ్ఞానాభివృద్ధికి మంచి పునాదుల్ని వేయలేకపోవటమేగాక, మనక్కూడా అలాటిది అర్థం కానందుకు, జీవితంలో విలువైనదాన్ని కోల్పోయినందుకు విచారించక తప్పదు" అన్నాడాయన.

ఎడ్వర్డ్ కార్పెంటర్ కూడా తన అభిప్రాయాన్ని ఇలా చెప్పాడు: "బిడ్డ — తనకూ తల్లికీవున్న శరీర సంబంధాల్ని గూర్చి మొదటినుంచీ తెలుసుకోవటం తేలికైనదేగాక, చాలా స్వభావసిద్ధమైనది కూడాను. యౌవ్వనారంభంలో ఏవిధమైన శరీర వికారమూ, ఉద్రేకమూ లేని విషయాలనుంచి లైంగిక విజ్ఞానాన్ని తేలిగ్గానూ, స్వభావసిద్ధంగానూ గ్రహించుకొని, తన తల్లిదండ్రుల నుంచి, సంరక్షకులనుంచి తెలుసుకోలేక పోయిన అనేక విషయాల్ని అర్థం చేసుకో గలడు. అతనిలో ఏవికారమూ, ఉద్రేకమూ కలగదు సరికదా, అదేదో కేవలరహస్యమనీ, దానికి సిగ్గుపడాలనీ, దాన్ని అసహ్యించుకోవాలనీ, తన పవిత్రాశయాల్ని ఆ విజ్ఞానం అపవిత్ర పరుస్తుందనీ అనుకునే అవకాశమున్నా వుండదు. ఏదిగ్గయితే యీయౌవ్వనానికి పూర్వం తనను లైంగికంగా పడకొట్టుకుండా కాపాడిందో —

జ్ఞానేంద్రియ అవసరాన్ని కూడా తెలుసుకోగలుగుతారు. విజ్ఞానం ఇవ్వబడ పోతే మనిషిని కొవ్వుకొట్టకుండా వున్నట్టయితే, అది కీడు చేయదు సరికదా, మేలే చేస్తుందని నమ్మకంగా చెప్పగలం."

1894 లో మొగపిల్లలతోపాటు, ఆడపిల్లలకు కూడా లైంగిక విజ్ఞానాన్ని ఇవ్వాల్సిన అవసరం వున్నదా, అనే ప్రశ్నను మహా మేధావులైన వ్యక్తులు పరిశీలించటం జరిగింది. చాలాకొద్దిమంది—ఇద్దరే ఇవ్వకూడదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చటం, మెజారిటీ యీ విజ్ఞానాన్ని ఇవ్వేతీరాలని ఒప్పుకోవటం జరిగింది. స్త్రీ సంఘాల వాళ్ళు నాయకురాండ్రందరూకూడా విజ్ఞానావకాశాన్నిగూర్చి తమ అంగీకారాన్ని తెలపటమేగాక, దాని ఆవశ్యకతనుగూర్చి పట్టుదలనుకూడా ప్రకటించారు.

1905 లో బెర్లిన్‌లో జరిగిన సమావేశంలో పిల్లలకు చాలాచిన్నతనం నుంచే లైంగికవిజ్ఞానం ఇవ్వాలనే ప్రణాళికను దాదాపు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇక వైద్యశాస్త్రజ్ఞులందరూకూడా యీ అభిప్రాయానికి అనుకూలతనే వ్యక్తీకరించారు.

1894, జూన్ 9.వ తేది బ్రిటిష్ మెడికల్ జర్నల్ లోని సంపాదకీయం లోని వాక్యాలుకొన్నిటిని ఇక్కడ ఉదహరించటం అప్రస్తుతం అవ నేరదు; "చిన్నతనంలో తగినంత లైంగిక విజ్ఞానంలేక పోవటంవల్ల దాంపత్యజీవితమంతా ఎలా వుంటుందో, అందులో తన బాధ్యతలేవో తెలుసుకోకుండానే, వివాహమాడి, తనతొందరపాటుకు విచారించి బాధపడి దుఃఖమయ జీవితానికిగురై, రోగులుగా డాక్టర్ల ఎదుట ప్రత్యక్షమయే యీ స్త్రీలనుగూర్చి తెలియని డాక్టర్ వుండడు. తగినంత శాస్త్రీయ లైంగిక విజ్ఞానమే స్త్రీ పురుషులకు వున్నట్టయితే, వారు వివాహానికి ముందుగానే తగినభార్యాభర్తలను ఎన్నుకోగలగటం, ఆరోగ్యకరంగా, ఆనందకరమైన జీవితాన్ని గడపగలగటంలో సంశయం మేమీలేదు. ఐతే యీ విజ్ఞానం అనవసరమైనదిగా వుంటుందనుకోవటం పొరపాటు; ఒకవేళవున్నా అది అజ్ఞానంకన్న అనేకరెట్లు మేలైనదనే చెప్పగలం."

1908 లోని అమెరికన్ మెడికల్ ఎసోసియేషన్ వాళ్ళు వార్షిక సమావేశంలో డా. డెన్స్లో యీవిన్—పిల్లలకు సెక్స్‌విజ్ఞాన ఆవశ్యకతను గూర్చిన ప్రతిపాదన చేసినప్పుడు—మిగతా డాక్టర్లందరూ ఏకగ్రీవంగా తమ సమ్మతిని తెలుపుతూ ఆయన్ని బలపరిచారు; యీ డాక్టర్లలో ప్రపంచఖ్యాతిని గడించినవారు మరి తొమ్మిదిమందివున్నారు. "దాంపత్య సౌఖ్యానికి సెక్స్‌విజ్ఞానావసరం ఎంతైనావుంది. ప్రతి ఏడాది లక్షలుగా విడాకుల్ని కోరే యీ దాంపత్యాల్లో చాలాభాగం సెక్స్‌విజ్ఞానం సకాలానికి లేకపోవటంవల్లనే.

మొదటినుంచీ ప్రవేశపెట్టబడే విద్యాప్రణాళికల్లో లైంగిక విజ్ఞానానికి తగిన స్థానాన్నిచ్చి వైవాహిక జీవితాశయాల్ని అనుసరింపచేయటంవల్ల, దంపతులు ఆనందమయ జీవితాన్ని గడపటం, సాంఘిక పురోభివృద్ధికి సహాయపడటం జరుగుతుంది. సెక్స్‌విజ్ఞానానికి ఒక గౌరవస్థానం తప్పదు" అని హావర్డ్ అనే ఆయన వివాహసంస్థ చరిత్ర చివర్లో రాశాడు.

పిల్లలకు లైంగిక విజ్ఞానం అవసరమనేదాన్ని ఎక్కువమంది ఒప్పుకున్నా, దాన్ని క్రియారూపంలో పెట్టటం సరిగా జరగటంలేదు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు లైంగిక విజ్ఞానం ఏ వయస్సులో ఇవ్వాలనే ప్రశ్నను గూర్చి ఇదమిత్థంగా తేల్చుకోలేకుండానే వున్నారు. చూడబోతే—పైకి సంస్కారులవలె మాటలు చెప్పినా—లోలోన సెక్స్ అనేది ఒక పాపమనీ, దాన్నిగూర్చిన విజ్ఞానం పాపభూయిష్టమనీ వారు అభిప్రాయపడుతూన్నట్టు కనిపిస్తుంది. ఈవిధంగా వారు అవసరమైన యౌనవిజ్ఞానాన్ని ఇవ్వటంలో పొరపాటు చేయటం జరుగుతోంది.

సాధ్యమైనంతవరకూ యౌనవిజ్ఞానాన్ని పిల్లలకు ఇవ్వకుండానే, వీలైనంత కాలయాపన చెయ్యటం మంచిదని చాలామంది అభిప్రాయం; ఐతే ఇలాంటి అభిప్రాయం మొత్తం తప్పనే చెప్పవలసివుంటుంది. ఎందుకంటే పిల్లవాడికి—తన జన్మరహస్యాన్ని తెలుసుకోవాలనే కుతూహలాన్ని మనం గౌరవించవలసివుంది; అంతేగాక, వాడి అవిజ్ఞానత్వము అతిసహజమైనది, హానికరం కానిదీను. సరైన సమయంలో వాడికుతూహలం తీరనట్టయితే వాడిబుద్ధి వక్రించటం, చెడ్డ మార్గాన పడటంకూడా జరుగుతుంది.

ఉదాహరణకు—కుతూహలంకొద్దీ జన్మరహస్యాన్నిగూర్చి 4 సం॥ల వయస్సున్న పిల్లవాడు ప్రశ్నలడుగుతే వాణ్ని కసిరికొట్టటంవల్ల వాడికుతూహలం చావదు సరికదా, అదిమరింత బలంతో వాడిలో లోతుగా పాతుకుంటుంది. పిల్లవాడి తెలివితేటల్నిబట్టీ, వాడు అర్థంచేసుకో గలిగిన శక్తిసామర్థ్యాల్ని అనుసరించీ వాడిప్రశ్నలకు ఉద్రేకపడకుండా, అతిసామాన్యవిషయాన్ని చర్చించే ధోరణిలో జవాబులు చెప్పటంవల్ల హానిజరుగదు. 6 సం॥ల వయసు మించకపూర్వమే యౌనవిజ్ఞానాన్ని సరైన విధానంలో పిల్లలకు అందివ్వవలసి వుంటుంది. ఆవయసు దాటేట్టయితే, ఎంత జాగర్తగా వాణ్ని సంరక్షిస్తూన్నా, తల్లిదండ్రుల శక్తికి మించిన ఇతర శక్తులు వాణ్ని తమ పలుకుబడిలోకి తెచ్చుకోవటం, ఇతర సమాధానాలు సరైనవి కాని వాటన్నిటినీ వాడిబుర్రలోకి పంపటం జరుగుతుంది. మొగ పిల్లలకన్న ఎక్కువవిజ్ఞానాన్ని ఆడపిల్లలకు అందివ్వవలసి వుంటుందనీ, యవ్వనారంభంలోపల మొగపిల్లల పెరుగుదలకన్న ఆడపిల్లల పెరుగుదల వేగంగా వుం

టుంది కనుక, ఒకే వయసులో వున్న మొగపిల్లవాడికన్నా ఆడపిల్లకు యీ విజ్ఞానావసరం ఎక్కువనీ — మోల్ అభిప్రాయపడుతున్నారు.

ఏయే లైంగిక విషయాల్ని పిల్లలకు బోధించాలనే విషయం తేలగానే, ఎవరు బోధించాలనే విషయం స్పష్టమౌతుంది. యీ బోధించే బాధ్య, బాధ్యత తల్లిదేననే దాంట్లో ఎలాంటి అభిప్రాయ భేదాలు వుండేందుకూ అవకాశంలేదు. కారణాంతరాలచేత స్వంతతల్లి పెంపకంలో లేనిబిడ్డకు మినహాగా, తనసంరక్షణలో వున్న బిడ్డకు సకాలంలో లైంగిక విజ్ఞానాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి తల్లికీ వుంది.

ఆమె తనంతటతానుగానే ముందడుగు వేయాల్సిన అవసరంలేదు; ఎందుకంటే బిడ్డ ప్రశ్నించటం మొదలైన క్షణాన్నుంచే, వాడికుతూహలం తృప్తి స్వభావసిద్ధమైన ధోరణిలో వాడడిగే ప్రశ్నలన్నిటికీ, తన తెలివి తేటల్ని ఉపయోగించి, వాడికి బహిరంగంగా అర్థమయే విధానంలో జవాబుల్నిస్తూ వాడికి మార్గదర్శినిగా వుండాలి. ఆ చిన్నవయసులో బిడ్డకు సాంకేతిక పదజాలం, పరిభాషాపదజాలం అనవసరం కనుక, తల్లికూడా వాటిలోనూ ప్రత్యేక కృషిని చేయవలసిన పనిలేదు. తన బిడ్డలో ఆమెకు గాఢవిశ్వాసం, తనబిడ్డ పెద్దవాళ్ల పట్లదగే నమ్మకం అత్యవసరం. అదే గౌరవ భావంతో వాడి అభిప్రాయాల్ని గౌరవించి, మృదువుగా, ప్రేమగా వాడికి అర్థమయే విధానంలో లైంగిక విషయచర్చను జరపాలి. ఇదేవిధానంలో బిడ్డకు అవసరమయే విజ్ఞానాన్ని తల్లి ఇవ్వగలుగుతుంది.

పిల్లలకు లైంగిక విజ్ఞానావసరాన్ని గుర్తించిన దేశాల్లోని మహామేధావులైన పురుషులందరూ ఏకగ్రీవంగా — తల్లే తనబిడ్డకూ, తనకూగల శరీర విన్యాస భేదాల్ని బిడ్డకు బోధించవలసి వుంటుందని నమ్ముతున్నారు. జర్మనీలో మోల్ ఆ నేతయనకూడా యీ వాదాన్ని బలపరుస్తూ "లైంగిక విజ్ఞానమనేది కేవలం వ్యక్తిగత విజ్ఞానం కనుక దాన్ని గూర్చి బాహాటంగా పాఠశాలల్లో బోధించటం కన్నా, తల్లే తన బిడ్డకు బోధించటం మంచిపద్ధతి. పాఠశాలల్లో చిన్నపిల్లల్లోని హస్తప్రయోగాది దురభ్యాసాల్ని గూర్చి హెచ్చరించటంకన్నా, యీ బోధ తల్లిద్వారా జరిగినట్టయితే — తల్లీపిల్లలకు [illegible] సంబంధం వుండటమేగాక, తన వ్యక్తిగతసమస్యలుకూడా తల్లే తీరుస్తుందనే గాఢనమ్మకం బిడ్డలో వుండటం జరుగుతుంది. పిల్లలు ఎదిగిపెద్దయాక — సుఖవ్యాధుల్ని గూర్చిన హెచ్చరికల్లాటివి, పాఠశాలల్లో చెప్పవొచ్చు. యీ విజ్ఞానాన్ని బిడ్డకు ఏవయసులో ఇచ్చినా వొచ్చే ప్రమాదంలేదు; కాని ఆవయసుకు తగిన విధానంలో మాత్రమే యీ విజ్ఞాన ప్రచారం జరగాలి" అన్నారు.

సుఖరోగనివారణోపాయాల్ని చర్చించేందుకని జర్మనీలో జరిగిన సమావేశంలో పిల్లలకు లైంగిక విజ్ఞానావసరం అతిముఖ్య విషయంగా చర్చించబడింది.

"బిడ్డకు సరైన విజ్ఞానం ఇవ్వవలసిన బాధ్యత తల్లిది. స్పష్టమైన అభిప్రాయాలు మాత్రమే బిడ్డలో కలిగేందుకు ఆమె ప్రయత్నించాలి" అన్నాడు కుర్ట్స్ బెర్గ్.

బోధకుడుగా విశేషానుభవం వున్న మార్క్స్ ఎండర్లిన్ ఇలాఅన్నాడు: "బిడ్డ తనసమస్యలతోనూ, ప్రశ్నలతోనూ ముందుగా తల్లిదగ్గరకు వొస్తాడు కనుక తల్లేవాడి కుతూహలాన్ని తీర్చాల్సిన అవసరంవుంది."

పాఠశాలా ప్రణాళికను నిర్ణయించేవారిలో అగ్రస్థానాన్ని సంపాయించిన ఆంగ్లేయుడు, కానన్ లిటిల్ టన్ అనే ఆయనకూడా— పిల్లలకు లైంగిక విజ్ఞానం ఇవ్వవలసిన అవసరం ఎంతగానో వుందని, సాధ్యమైనంత చిన్నవయసులోనే తల్లి ఆవిజ్ఞానాన్ని ఇవ్వాలని చెప్పారు.

ఇదేవిధంగా లోకంలోని మహామేధావులందరూకూడా బిడ్డ నాలుగేళ్ల వయసులో తల్లినిఅడిగే ప్రశ్నలన్నిటికీ, ఆమె జవాబులుచెప్పి వాడి కుతూహలాన్ని తీర్చాలని—కాస్త పెరిగి పెద్దయాక పాఠశాలా బోధకులూ, డాక్టర్లూ వాడి విజ్ఞానాభివృద్ధికి సహాయపడాలని—యీవిజ్ఞానాన్ని సంపాయించిన వ్యక్తి భావిజీవితం సుఖప్రదంకాక తప్పదని తమతమ అభిప్రాయాల్ని వెలిబుచ్చారు.

ఏ కారణం చేతనైనా తల్లిదండ్రులు అనుమానించి యీ విజ్ఞానాన్ని ఇవ్వటంలో ఆలస్యం చేయటం జరిగినట్టయితే మరోపెద్ద ప్రమాదం వొచ్చిపడుతుంది. ఉదాహరణకు పిల్లవాడి వయస్సు 10 సం. లు అనుకుందాం. వాడికి 4 సం. ల వయసప్పుడు—వాడితో మాట్లాడ గలిగినంత తేలిగ్గా, అంత స్వతంత్రంగా, స్వభావ సిద్ధంగా మరి ఆరు సంవత్సరాల తరువాత మాట్లాడేందుకు తల్లిదండ్రులు భయపడుతారు. బిడ్డ 10 సం. ల వయసులో—తల్లి లైంగిక విషయాల్ని గూర్చి ముచ్చటించేందుకు, వాడికి అర్థమయేట్టు చెప్పేందుకు స్త్రీ సహజమైన సిగ్గుపడుతుంది; చిన్నతనంలోని తన ముద్దుబిడ్డ, యీనాటికి పెద్దంత ఆరిందాగనుక; క్రమంగా తనకు దూరమవటం జరిగిందనే అభిప్రాయం ఆమెకు కలుగుతుంది. తన కుమార్తె పెరిగి పెద్దదైందని, ఆమెకీ అన్నివిషయాలూ తెలిసి వుంటాయని, తన వ్యక్తిగత విషయాల్ని ఆమెతో ముచ్చటించ కూడదని తల్లి అభిప్రాయపడుతుంది. ఒకవేళ యీ వయస్సులో లైంగిక విజ్ఞానాన్ని ఇవ్వటానికి ప్రయత్నం జరిగినా—అదిఎంతో బాధాకరంగానూ, అసహ్యకరంగానూ పరిణమించి, తిరిగి దాని జోలికి పోవటమంటేనే ఒక ఘోరప్రమాదాన్ని ఎదుర్కోవటంవలె కని

వస్తుంది. ఈ విధంగా ఒక రకమైన మాయతెర తల్లి పిల్లలమధ్య పెరగటం, పిల్లలకు అంతచిన్న వయసులోనే ఒక వ్యక్తిగత జీవితారంభం జరగటంవల్ల వారు వక్రమార్గాలు పట్టే అవకాశం ఏర్పడటం జరుగుతుంది.

సామాన్యమైన తెలివితేటలున్న పిల్లలకన్న, ఎక్కువ తెలివితేటలున్న పిల్లల్లో — లైంగిక విజ్ఞానతృష్ణ ఎక్కువ. మరీ చిన్న నాగరకతకు ప్రథమసోపానం కావటంవల్ల, వారికుతూహలం సహజమార్గంలో తీరే అవకాశం తక్కువ; వస్త్రధారణ అలవాటైన నేటి ప్రపంచంలో — సహజస్వరూపంగ నిర్మాణం ఎలాంటిదనే ప్రశ్న పిల్లల్ని మహాబేధిస్తూండటం సహజం. దీనికితోడు వారిలో లైంగికవాంఛలు కలగటం, అది ఒక అంటువ్యాధిలా వారిలో లోతుగా నాటుకోవటం, విజ్ఞానకండూతి తీరటం వొక్కటే యీనాడు మనక్కను శోధించ వలసినదిగా వుండటం గమనించ దగ్గది. యీవిషయాన్ని శాస్త్రజ్ఞులందరూ చాలాకాలం కిందటే కనుక్కొనగలిగారు.

19-వ శతాబ్దారంభంలోనే డా. లెడ్లోర్ ఇలా రాశాడు: ఆడపిల్లలూ, మొగపిల్లలూకూడా తమ అమాయకత్వంలోనే అడిగే అనేక లైంగిక విషయాల్ని గూర్చి వారి దృష్టి అటుపోకుండావుండేందుకు పెద్దలుచేసే ప్రయత్నాలు వ్యర్థం; ఎందుకంటే ఆ ప్రశ్నలకి అతిసహజమైన వారికుతూహలాన్ని వివరిస్తుంది. కొన్ని రకాలసాహిత్యాన్ని ఇంటిలో నుంచి తీసివేసి, మరికొన్ని బొమ్మల్ని పిల్లల దృష్టి పడకుండాచేసి, వారి ఎదుట ఏ అశ్లీలవిషయమూ మాట్లాడకుండా కుటుంబంలో ఎంత జాగర్తగా మెలిగినప్పటికీ ఏదోఒకరకం పిల్లలు భయపడి, తమ కుతూహలాన్ని పోగొట్టుకోవటం అరుదుగానే జరుగుతుంది. యీసృష్టిరహస్యాన్ని తెలుసుకోవాలని, తమ కుతూహలాన్ని తీర్చుకోవాలని మానవుడు చేసిన ప్రయత్నాలు మానవ చరిత్రలో అతి ప్రాముఖ్యవిషయాలనే చెప్పాలి; దీనికిగాను బాల్యదశనుంచే మానవుడు చేసే ప్రయత్నాలు ఎన్నిరకాలుగానూ, ఎంత తెలివిగానూ, వుంటవో లోకజ్ఞానంవున్న ప్రతివ్యక్తికీ తెలియకపోదు. యీవిజ్ఞానం సరైన మార్గంలో అర్థంకానప్పుడు, మానవుడు యీరహస్యాన్ని తెలుసుకుందామని చేసిన ప్రయత్నాల్లో సంపాదించిన ఫలితాలన్ని — ఆదిదశలో అతని బుర్రలో నాటుకుపోయిన వాటికలాగే అభిప్రాయాల కొలాకు అన్నికి అదాలుగానే పరిణమిస్తవి."

కాక్ అనే ఆయన — యీసృష్టిరహస్యం కొలాకు, చిన్నల కుతూహలం తీరక పోవటం వల్లనే, వారి భావిజీవితాల్లో వారు లైంగిక సమస్యల్ని ఎదుర్కోలేక,* కాముకత్వవ్యాధి గ్రస్తులుగానూ, వక్రబుద్ధులుగానూ తయారవటం జరుగుతోందని చెప్పాడు.

మర్రో అనే ఆయన—లైంగిక విజ్ఞానం తాలూకు దాపరికాలూ, మాయ మర్మాల వల్లనే పిల్లల కుతూహలం వికృతీకృత మౌతుందన్నాడు.

సుప్రసిద్ధ డచ్ రచయిత ముల్టాటుల్లీ ఫ్రాయిడ్‌కు రాసిన ఉత్తరంలో ఇలా ఉదహరించాడు; "సృష్టివిస్తరణ రహస్యాన్ని పిల్లల నుంచి దాచేసి, అదేదో రహస్యమైనదీ, అభేద్యమైనదీ అనే అభిప్రాయాన్ని కలిగించటంవల్ల ఎన్నో ప్రమాదాలున్నవి. రెట్టించిన కుతూహలంతో తమకు తాముగా వారా రహస్యాన్ని భేదించాలని ప్రయత్నిస్తారు. కేవలం అమాయకత్వంవల్ల పవిత్రత కాపాడబడదనీ, తెలియని తనంవల్లనే వారు వక్రమార్గాల పడతారనీ తెలుసుకు నేందుకు ఎక్కువకాలం అక్కర్లేదు."

మిసెస్ మేరీవుడ్ ఎలెన్ కూడా ఇలాఅంటోంది: "తన అశ్రద్ధవల్ల తనబిడ్డకు యీ లైంగిక విజ్ఞానంలో ఏదో భేదించరాని రహస్యం ఇమిడి వున్నదనే అభిప్రాయం కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి తల్లికీవుంది. ఏ విద్యాబోధకుడైనా పిల్లల ప్రశ్నలకు జవాబులిచ్చేందుకు సిగ్గు పడటంకానీ, అది తనప్రాణానికి తెచ్చిపడిందనే అభిప్రాయానికి గురికావటంకానీ జరిగిందా—అతను బోధకుడుగా వుండేందుకే తగడు. ఎందుకంటే పెద్దలు ఎప్పుడైతే యీ ఇబ్బందిని నిరూపిస్తారో, పిల్లవాడికి యీప్రశ్నల్ని తిరిగి అడగటం వల్ల ప్రయోజనం లేదని, అందువల్ల తనను అపార్థం చేసుకోవటం జరుగుతుందనే అభిప్రాయం వెంటనే కలుగుతుంది. అంతమాత్రాన వాడికుతూహలం తీరదు సరికదా, యీ రహస్యాన్ని భేదించేందుకని వాడు రెట్టించిన ఉత్సాహంతో తనకు తానుగానే పరిశోధనల్ని ప్రారంభిస్తాడు; ప్రాథమికసత్యాలు తెలుసుకోని పరిశోధనలు ఎన్ని వక్రమార్గాలకు లాగేందుకు అవకాశంవుందో, అన్నిటినీ అతను ఎదుర్కోక తప్పదు. కనుక బోధకుడు ముందుగా తనకు పవిత్రాశయాలు వుండేట్లు చూసుకోవాలి; తనలోని ఏ పవిత్రాశయమైనాసరే తనను సిగ్గుపడేట్లు చేయలేదుకదా! మృత్యువు—యీ జీవితానికి కొట్టిదారి వినప్పుడు, పుట్టుక సింహద్వారం అవటంలో విడ్డూర మేమున్నది? పుట్టుకకు కారణం కావటంలో సిగ్గులేదు; అప్పుట్టుకనుగూర్చి చర్చించటంలో సిగ్గెందుకో?"

మిసెస్ ఎన్నిస్‌రిచ్ హాంక్, తల్లులకు అనేకగొప్ప సలహాలిస్తూ ఇలా రాసింది. "మిగతా విషయాలన్నీ బోధిస్తూ, శరీరవిజ్ఞానంలోని అనేక రహస్యభాగాల పనిని తెలుసుకోవటం ఒక్క ఎత్తుగానూ భావించవలసి వుంటుంది; పిల్లలకు యీరహస్యం తెలియచెప్పకపోవటంవల్ల అనేక ప్రమాదాలు రోస్తవని నేను కట్టిగా చెప్పగలను. యీరహస్య భాగాల్నిగూర్చి పిల్లలకు కలిగే కుతూహలం తీరనందువల్ల అది ఎందుకు తమనుంచి దాయబడినవనీ, హాటిమాయ మర్మాలేమిటనే సమస్య ఎదురవటం—ఆభాగాలు మలిన మైనవి కనుక అవిరహస్యంగా

వుంచబడినవని వారు ఊహించటం జరుగుతుంది. చాలా చిన్నతనంలోనే వారికి ఈ కుతూహలం హద్దులు మీరుతుంది; ఆయా భాగాల పేర్లుకూడా వారికి తెలియవు. ఈ విషయాన్నిగూర్చి పిల్లల ఎదుట మాట్లాడవలసి వస్తే ఏదో రహస్య భాషను ఉపయోగించటం 'ఆ మాట్లాడరాని రహస్యాంగం' అని తప్పుకోవటాన్ని పెద్దలు అనుసరిస్తారు. కాని తలనుగూర్చి, కాళ్లనుగూర్చి మాట్లాడినంత బాహాటంగానూ సెక్స్ అంగాల్నిగూర్చి మాట్లాడటంవల్ల ఎలాంటి ప్రమాదమూ లేదు; కనీసం ఆయాభాగాల పేర్లను పిల్లలు వినేట్టు, వాటిపనిని వారు తెలుసుకునేట్టు చేయవలసిన తమ బాధ్యతను పెద్దలు ఎప్పుడూ మరిచిపోకూడదు.

"నాగరికత—ఈ విషయాన్నిగూర్చి బహిరంగంగా చర్చించకుండా తన నియమాన్ని పాటించుకుంటోంది. కాని ఈ నియమాన్ని పిల్లల పెంపకంలోనే అతిక్రమించటంవల్ల మేలు జరిగే వీలుంది. అప్పుడు ఈ నియమానికి విలువలేదు; ఎందుకంటే పిల్లవాడి వయస్సే వాణ్ని పెద్దవాళ్ల పధకుండా రక్షించుకునేందుకు అనుకూలంగా వుంటుంది కనుక! ఎప్పుడైనా పిల్లవాడు రహస్యాంగాన్ని గూర్చి బహిరంగంగా మాట్లాడటం జరిగినప్పుడు వాణ్ని కోప్పడటం, కొట్టటం చేయకూడదు. అలాగాకు మాటలవల్ల పెద్దలూ, అతిథులూ సిగ్గుపడినట్టు కానీ, అసహ్యించుకున్నట్టు కాని కనిపించటంవల్ల పిల్లవాడిని ఆ మాటలే ఎంతో బలంగా పట్టుకుంటవి. కాని ఆమాటల్నే మామూలు సంభాషణ వలె భావించినట్టు కనిపించిందా, వాడికి అవి శాశ్వతంగా పట్టుబడవు. మాటలకు ఇతరులలో 'కలిగేభావాలే' కొంత విలువను ఆపాదిస్తవి.... సెక్స్‌విషయాలు రహస్యంగా వుంచాలి అనటంలో నిజంలేకపోలేదు కాని, ఏది లేనిపరిగా అసహ్యించుకోదగ్గదో, ఏదైతే ఉద్రిక్తపరుస్తుందో దాన్ని రహస్యంగా వుంచాలి కాని, శాస్త్రీయమైన లైంగిక విజ్ఞానం ఎల్లప్పుడూ పిన్నలకూ, పెద్దలకూ కూడా అందుబాటులోనే వుండాల్సిన అవసరం ఎంతైనావుంది."

శరీరంలోని సెక్స్ అంగాల పేర్లు ఎలాఇవ్వాలి, వాటిపనులను ఎట్లా వివరించాలనే సమస్య ఒక పట్టాన తేలేదికాదు. ఈ విషయంలో తల్లి తనకుటుంబ పద్ధతుల్ని, సంస్కారాన్ని ఆధారం చేసుకొని తన భావాలకు అనుగుణంగా వుండే పదజాలాన్ని ఉపయోగించటం జరుగుతుంది. ఈ విషయంలో సిగ్గుపడటమనేది లోకంలోని వివిధ జాతులవారు ఎలా పాటిస్తున్నారో—'సిగ్గు' అనే పుస్తకంలో విశదంగా చర్చించబడింది.

ఇంగ్లండ్‌లో—14-వ శతాబ్దంలోని కవి—ఆంగ్ల కవిత్వానికి పితృస్థానాన్ని ఆక్రమించిన ఛాసర్ అనే ఆయన తన కవిత్వంలో మానవశరీరంలోని రహస్యాంగాల్ని, వాటిపనుల్నిగూర్చి రాశాడు; ఆయా

పదజాలం అతిసున్నితంగానూ, స్వభావసిద్ధంగానూ వుంది; కానివాళ్ళే యీ మాటలు పలికేవారు అశ్లీలంగా భావించటం జరుగుతోంది. ఒకటిమాత్రం నిజం: ఆయన ఉపయోగించిన అపదజాలంకన్న మృదువైనపదజాలం ఆంగ్లభాషలో మళ్లీ కనిపించదు.

యీ పదజాలం కాలానుఇబ్బందికి ఎంతో భయపడిపోయిన ఆశోకమంది తల్లిదండ్రులు—యీ అశ్లీలాలవల్ల తమసంతానాన్ని బురదలోకి తోసెయ్యవలసి వొస్తుందని యీ విజ్ఞానాన్ని ఇవ్వక పోవటమే జరుగుతోంది. ఒకానొక డాక్టర్ స్నేహితుడు ఇలా రాస్తున్నాడు; 'మనం ఏ పదాల్నయితే అశ్లీలభావనగా భావిస్తున్నామో, ఆపద జాలంతోనే నేను నా కొడుక్కు సెక్సు విజ్ఞానాన్ని ఇస్తున్నాను. అపదాలే పూర్వం చాలా శ్లీలపదాలుగా భావించ పడేవని, అంతకన్న మంచిపదాలు భాషలో మరిలేవని వాడికి బోధిస్తున్నాను. వాటి అర్థాన్ని మనం సహృదయంతో చూడలేక పోబట్టే—అవేవో తక్కువ తరగతి జనానికి పనికొచ్చేవని, వాటిని జుగుప్సతో సిగ్గుతో చూడాలని అనుకుంటాం. జీవితానికి అతి ముఖ్యమైన యీ సెక్సు విజ్ఞాన బోధన సమయంలో అపదాల్నే ఉపయోగించినందువల్ల, వాటిని వేరు దృష్టితో చూడటం పిల్లల్లో ఎందుకు కలుగుతుందో నాకు అర్థంకావటంలేదు. అపదాల్ని చూసి మనమే భయపడి, సిగ్గుపడి, అమాటల్ని ఉచ్చరించటమే ఒక పాపమనే అభిప్రాయాన్ని పిల్లల్లో కలిగించినందువల్లనే—వాళ్ళ దృష్టిలోకూడా అపదాల విలువ ఎంతగానో దిగిపోతుంది. ఇలాంటివి మన సిగ్గునుచూసి మనమే భయపడటంగా తీసుకోవొచ్చు''

యీ రహస్యాంగ పదజాలంతో పిల్లలకు సెక్సు విజ్ఞానాన్నిచ్చే పుస్తకాలు ప్రచురించిన—ఒకానొక అమెరికన్ శాస్త్రకారుడు కూడా, ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాడు. పురాతన పదజాలంకన్న తేలిగ్గా అర్థమయ్యే పదజాలాన్ని యీ రహస్యాంగాలకు మనం అంటగట్టలేమని అతను నమ్మాడు.

ఏమైనా యీ విషయంలో ఉపయోగించవలసిన పదజాలం ప్రతితల్లీ తనకు తానుగా, అనుకూలంగానూ, అసహజానికి సంస్కారానికి తగిందిగానూ చూసి ఎన్నుకోటానికి ప్రయత్నించవలసి వుంటుంది.



— యింకా వుంది.



# జీవితపు విలువలు

రచన: రాంషా.

క్రొత్తగా పడుతూన్న సిమ్మెంటు రోడ్డుమీంచి నడుస్తున్నాం నేనూ మా వెంకట్రావూ. చిక్కని చీకట్లని చీల్చు కొంటూ ఎలక్ట్రిక్ కాంతులు మా సిల్కు లాల్చీల పిట్టల్ని తళతళ మనిపిస్తున్నాయి. తొమ్మిదిగంటలవ్వా లేదు; అప్పుడే పట్టణం మాటుమణిగింది. దూరంగా రేడియోలో సైగల్ సంగీతం వినవస్తోంది. శాండల్ పౌడర్తో స్నానాలు చేసిన మా శరీరాల మీదకి సన్నని గాలితెరలు సోకి మృదువుగా స్పృశిస్తున్నాయి.

రోడ్డుమీది సిటీమళ్ళగట్లు కాళ్ళకు తగిలి నడకను మెలిపెడుతున్నాయి. ఏదేదో మాట్లాడుకుంటున్నాం.

"ఎన్నివేల కరుసులుపోసి ఒక మైలు మేర సిమ్మెంటురోడ్డు పోయకపోతే, జలాధారాలు బాగుచేయించి కుళాయిలు వేయించకూడదా? ఎందుకు తోచదో ఈమునిసిపాల్టీకి!!" అన్నాడు వెంకట్రావ్.

"ఇంతకీ మీనాన్నగారికేం జబ్బు చేసింది?" అన్నాను.

"నారకపుకుట్టులురా, తీసుకు తీసుకు చచ్చాడు." అన్నాడు. చిరాకుగా పెద మొఖం పెట్టాను. అవతల్నుంచి అరుగుమీద ఎవతో అమ్మాయి నిలబడింది. గంధరాజ్ పరిమళం సోకగానే వెంకట్రావ్ కూడా ఆమెకేసి తిరిగాడు. ఆమె నవ్వింది.

నాలుగడుగులు నాకు తెలియకుండానే ముందుకు వేశాం. వెంకట్రావ్ అడుగుల్ని బరువుగా వేస్తున్నాడు. ఎంత కాదన్నా నేను నీతిపరుడ్ని గనుక పాదాలు నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నాను. "ఎవర్రా?" అని వాణ్ణి అడగాలనుకున్నాను. అడగటం నాపరువుకి భంగమని నాకు స్పష్టంగా తెలుసు. పొరపాటున అడిగానేమో ఇప్పుడు చెప్పలేను.

వుండటం, అదివరకు ఎంతోమంది పురుషుల్ని చవిచూసిన ఒకానొక స్త్రీ — యీ యువకుణ్ని కేవలం తన శరీరతృప్తికి సాధనంగా, ఆటవస్తువుగా ఉపయోగించుకోవటం, జరిగింది. ఆ యువకుడికి కనుక తగినంత లోకజ్ఞానం వున్నట్టయితే, అతని జీవితంలో ఇన్ని పొరపాట్లు జరిగేవి కావు. అపాత్రను బట్టి, లైంగిక విజ్ఞానం ఆరోగ్యకరమైన ఆనందమయ జీవితానికి ఎంత అవసరమో, నిజానికి ఏది స్వభావసిద్ధమో దాన్నితోసిపుచ్చి పెడమార్గాల మనసును మళ్ళించుకొనే అవకాశాలు ఎలా ఏర్పడుతవో తెలుసుకోవొచ్చు. ఆ పుస్తకం ప్రచురించ బడ్డందుకు ప్రాసిక్యూషన్ రావటం, 1901 లో వాదోపవాదాల తరువాత ప్రభుత్వం రచయితను నిరపరాధిగా భావించి వొదిలెయ్యటం జరిగింది. ఆనాటినుంచీ ప్రజల్లోనూ, సంఘంలోనూ ఎలాంటి మార్పులు అవసరమై యీనాడు మనంచూసే యీ లైంగిక విజ్ఞాన తృష్ణకు ఎలాదారితీసి వుంటవో వూహించుకోవచ్చు.

లౌ జట్ చెప్పినవాదం సత్యదూరంగానే వుండవాలి. కావన్ లిటిల్టన్ ఆ కేఅయిన ఆడపిల్లకు సెక్స్ విజ్ఞానమంతా, ఆ మెతల్లే నేర్పవలసివుంటుందనే నిశ్చితాభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. "ఆడపిల్ల యీవిజ్ఞానాన్ని తన తల్లినుంచి పొందేప్పుడు, అతి సహజంగానూ, సిగ్గుతో కుంచుకొని పోకుండానూ, అర్థంచేసుకొని పాటించుకొన్నప్పుడు పొందే ఉత్సాహంతో—అనంతమైన సృష్టిలోని సౌందర్యా రాధనకు తయారౌతారు. కవులు, కళోపాసకులూ కూడా పిల్లల అమాయకత్వంలోని సౌందర్యాన్ని గూర్చిచెప్పటం మనం వినేవుంటాం. కాని వీరిలో ఏఒక్కరికీకూడా పిల్లల పుటకనుగూర్చి, సృష్టిరహస్యాన్ని గూర్చి తమ ఉనికినిగూర్చి తెలిసి తీరవలసిన తమబాధ్యత జ్ఞాపకమే లేదని నేను సాహసంతో చెప్పగలను. మనం యీ పిల్లల్లో విజ్ఞానాభివృద్ధికి మంచి పునాదుల్ని వేయలేక పోవటమేగాక, మనకున్నూడా ఆలాటిది లభ్యం కానందుకు, జీవితంలో విలువైనదాన్ని కోల్పోయినందుకు విచారించక తప్పదు" అన్నాడాయన.

ఎడ్వర్డ్ కార్పెంటర్ కూడా తన అభిప్రాయాన్ని ఇలా చెప్పాడు: "బిడ్డ—తనకూ తల్లికీవున్న శరీర సంబంధాల్ని గూర్చి మొదటినుంచీ తెలుసుకోవటం తేలికైనదేగాక, చాలా స్వభావసిద్ధమైనది కూడాను. యవ్వనారంభంలో ఏవిధమైన శరీర వికారమూ, ఉద్రేకమూలేని విషయాలనుంచి లైంగిక విజ్ఞానాన్ని తేలిగ్గానూ, స్వభావసిద్ధంగానూ జీర్ణించుకొని, తన తల్లిదండ్రుల నుంచి, సంరక్షకులనుంచి తెలుసుకోలేక పోయిన అనేక విషయాల్ని అర్థంచేసుకో గలడు, అతనిలో ఏవికారమూ, ఉద్రేకమూ కలగదు సరికదా, అదేదో రహస్యమనీ, దానికి సిగ్గుపడాలనీ, దాన్ని అసహ్యించుకోవాలనీ, తన పవిత్రాశయాల్ని ఆ విజ్ఞానం అపవిత్ర పరుస్తుందనీ అనుకునే అవకాశమున్నా వుండదు. ఏదిగ్గయితే యీయవ్వనానికి పూర్వం తనను లైంగికంగా పడకొట్టకుండా కాపాడిందో—

కున్నాను. 'తలుపుచాటుగా నిలబడ్డది. సిగ్గు గావును! పరాయివాళ్ళొస్తే - నా భార్యకూడా సిగ్గు పడుతుంది; నా భార్యకూడా తలుపుచాటున నిలబడు తుంది. నా భార్యకూడా మంచి నీళ్ళు తెస్తుంది.' ఛీ వెధవ ఆలోచనలు! పక్కకి నాకలలో కానికే పాపం తెస్తున్నానా?

“మంచినీళ్ళు కాదు; మందు తాగాలంట్రా మావాడికి!” నాగుండెలు ఝల్లుమన్నాయి; శృతిమించి రాగానపడేటట్టుంది. నన్నొకగదిలోవిడిచి పెట్టిపోతాడు గావును!

ఆమె తనకుతనే చొరవతీసుకుని పల కరించవచ్చు. పలకరించటమేమిటి కౌగ లించుకోవచ్చు. తను నాకోసం ఎట్లా కలగన్నదీ కథచెప్పి, లాలించి లాలించి “ఓహో ఓ పావురమా!” అనిపాడి - అన్నట్టు “స్వర్గసీమ” లో జయమ్మలా నా భార్యవస్తే!

నా గుండెలమీద కూర్చుని నా భార్య “నాకు అన్యాయం చేస్తావా?” అని అడిగినట్టయింది.

“అరే, అలాపట్టుకునిలబడిపోయిందేం తీసుకోవేరా?”

వణుకుతున్నాను; తడుముకుంటున్నాను; ఆశిస్తున్నాను; చెంపలు వాయించు కుంటున్నాను.

“నువు పెద్దడాక్టర్ వి. కాని నా దేవుడు పెద్ద ప్రాబ్లెమ్ పెట్టాడు. మా అక్కని ట్రీట్ చేస్తావని తీసుకొచ్చాను ...ఓరేయ్ పేదవాళ్ళని ఏ విష యంలో కఠినంగా చూడకూడదురా. తీసుకోరావని, ఏదైనా క్షమించేయి. ఫీజు కావలిస్తే నేను చెల్లించుకుంటానులే.”

ఆమాటలకి నేను తృళ్ళిపడ్డాను. ఎప్పుడో ఒకసారి నాటకంలో మాత్రమే నేను డాక్టర్ నయ్యాను. ఇప్పుడు మళ్ళీ ఈ అవతారం దాల్చాల్సి వచ్చింది. పరిస్థితిని చేపంటుతో నాముందుకు తెచ్చి నా అంతు చూస్తున్నాడు.

ఆమెకూడా కంగారుపడింది. ఒక సారి పమిటసర్దుకొని, కొంగుముందుకు కప్పుకొని, చేతులు కట్టుకుని నిలుచుంది.

“చెప్పేయ్, నిజముంటా చెప్పేయ్. ఏమీ కాదక. నీఅదృష్టం బాగుంటే మా అక్కకి పిచ్చికుదరవచ్చు. మాఇద్దరూ తలో నాలుగురాళ్ళు ఎలాగైనా సంపాదించుకోగలుగుతాము... విసరా!” అన్నాడు సాధికారంగా వెంకట్రావు.

రోజుకి నాలు రూపాయలా?... నాలుగేమిటి వెయ్యైనా కావచ్చు. మూడు నాలుగులు పన్నెండు. పెంకి పన్నెండు వందలన్నమాట. పన్నెండు పన్నెండ్లు నూటనలభై నాలుగు. అంటే పాతికా నూటనలభై నాలుగు వందల రాబడి! పెట్టుబడి ఖర్చులు నాలుగువేలు పోయినా పదివేలపైన మిగులుతుంది. డిగ్రీకి వృత్తిపన్ను లేదు కాబోలు!

“ధరవాలేదు చెప్పు. సుమారు ఎన్నేళ్ళబట్టి?”

◆ ◆ ◆

సుమారు ఆరు సంవత్సరాలనించి సుభద్ర ఒక్కలా ఉంటోంది. సుభద్ర

పూర్ణకి పినతండ్రి కూతురు. సుభద్రను ముందు గాని, సుభద్ర తర్వాత గాని వాళ్ళకి పిల్లలేరు. పదమూళ్ళ వచ్చేదాకా చాలా గారాబంగా పెరిగింది సుభద్ర.

జావళీలు, కృతులు, తరంగాలు - అన్నీ శాస్త్రీయంగా గురువుదగ్గర నేర్చుకొంది. జగదాంబదగ్గర అభినయం నేర్చుకొంది. పదిహేనేళ్ళకే పదంపట్టడంలో ముద్దులా మెప్పించగలిగేది.

చలమయ్య శెట్టిగారు ఆమెకి కన్నెచెర విడిపించారు. ఆకార్యక్రమం కూడా ఉట్టి ఆషామాషీగా జరగలేదు. కులం వాళ్ళ సంతర్పి రెండుపూటలా భోజనాలకి పిలిచి, నేతితో పలావు చేయించి సమృద్ధిగా వడ్డించారు. లోకమ్మత్త, కృష్ణయ్యగారు — ఒక్కటేమిటి, ఎందరో ప్రశంసించారుకూడా. కోడిపలావు కాకుండా మేకపలావు పెట్టినందుకు మాత్రం లోకమ్మత్త కొంచెం బుగ్గలు నొక్కుకుందట!

శెట్టిగారుకూడా సరసుడే. ఆతరవాత సుమారు వారం రోజులదాకా అక్కడే ఆట్టే ఉండిపోయాడు. ఆతర్వాత సుభద్ర సిఫిలిస్ కు మందిప్పించుకొందిట! అప్పటికి పూర్ణకి బొత్తిగా చిన్నతనం. అంతకు తరవాత విషయాలేమీ ఆమెకు జ్ఞాపకం లేవు.

పదారునెలలు గడిచిపోయ్యాక ఒకసారి పర్వతరం మేళానికెళ్లింది. వాయిద్యాలతో కలిసి మొత్తం పదకొండుగురు వెళ్లారు. ఉన్నవాళ్లల్లో చిన్నదీ, రూపసీ కావటంచేత సుభద్రనే పాడించమన్నారట. పెళ్లివారు. మువ్వగోపాల పదం పాడుతోంది సుభద్ర. తన కూతురు ప్రజ్ఞకి విజయగర్వంతో ఒళ్లు మరిచి ఫిడేలు వాయిస్తున్నాడు ఆమె తండ్రి. సదస్యులంతా ఆనందోద్రేకాలతో మునిగి పోయ్యారు. పాట ముక్తాయింపు కొచ్చింది. చటుక్కున ఆగిపోయింది సుభద్ర. ఆమె పమిట జారిపోయింది. పొన్నకిల్లి పడిపోలేదు; కొయ్యబారి నిలబడి పోయింది. కృష్ణమాచారి పరవశమై పోయ్యాడు. నాయకురాలుముఖం చిట్లించుకొంది. ఫిడేలు అక్కడ పారేసి చరచరా వెళ్లిపోయాడు తండ్రి. సభ రసభంగం కావటం అందరికీ తలవంపులుగా ఉంది.

ఎప్పుడో ఎలాగో విడిదిలోకి చేరాడు కృష్ణమాచారి. వాళ్ళిద్దరూ ఎలాకలిశారో ఆవైనం — చిన్నపిల్లకనక — పూర్ణకి తెలియదు.

కొంతకాలందాకా రాత్రింబవళ్ళు కృష్ణమాచారి సుభద్ర ఇంటిలోనే ఉండిపోయినట్టుమాత్రం పూర్ణకి జ్ఞాపకముంది. సుమారు నాలుగువేలు ఖర్చుచేసి నగలు పెట్టాడు కృష్ణమాచారి. నెలకు రెండు వందలకు తక్కువ కాకుండా ఆమె కుటుంబఖర్చుకూడా పెట్టాడు. సుభద్ర తండ్రి—బస్తా నాలుగు రూపాయలకొక్క ఆరోజుల్లో—సిల్కుబట్టలే వాడేవాడు.

ఆరునెలలు ఆరుగంటల్లా గడిచిపోయాయి. పదివేలరూపాయలఆస్తి పదవా కాకుల్లా చెల్లిపోయింది. సుభద్ర తండ్రి మరికబట్టలు కట్టలేని స్థితిలోకొచ్చాడు. కాని సుభద్రమాత్రం కృష్ణ

మాచారిని విడిచి పెట్టేసరికి రాలేక పోయింది.

అన్నేళ్లయిపోయేసరికి — భార్యగా బ్రతుకు నేర్పిన తల్లి ఇకసంసారం చేయలేనంది.

ఆతల్లిదండ్రులిద్దరూ సుభద్రనిఏమనే వారో ఏమో ఆమె తనతల్లిని కత్తితో చంపెయ్యాలని ప్రయత్నించింది. తప్పు సుభద్రది కాకపోవచ్చు. ["ఆమొదవ వచ్చినాడు బుజ్జగించి నూరిపోయబట్టి ఈవెర్రిదబట్టి అలా చేసింది."] ఆ వెర్రిదబట్టి ఏంచేసినా దానిబాధ్యత ఆ "మొదవ వచ్చినా"డిదేకదా ఆమె లేచిపోయి నందుకు బాధ్యతకూడ అతనిదే.

ఆమె లేచిపోయిన అన్నేళ్లదాకా ఆమె ఆనూపానూ ఎవ్వరికీ తెలియలేదు. కనుక అంతదాకా ఆమెతండ్రికూడా ఆవిడ్ని ఇంటికి తెచ్చే ప్రయత్నం చేయలేదు.

ఒకసారి నాటకీయం సినిమాలో వాళ్లిద్దరూ పూర్ణతండ్రికి కనిపించారు. అతను వృత్తిలోగాపెద్ద మనిషే. కనుక ఆమె చేసిన మంచి పనిని ప్రశంసించి మూడురోజులు వాళ్లింట్లో అతిథిగా ఉన్నాడు. కృష్ణమాచారిఅంతదరిద్రంలో కూడా తనుపెట్టిన నగల్ని అమ్ముకో కుండా ఉండటం అతనికి ఆశ్చర్యం వేసింది.

తన ఆశ్చర్యాన్ని పూసగుచ్చినట్టు తన తమ్ముడితో చెప్పాడు. మటుకు బాటలో ఇబ్బంది పడలేని తమ్ముడు అన్నను ఖైదామందా తిట్టాడు. "నువ్వు కూడా అక్కడే పాడలేక పోయావ్? మర్యాదగా దాన్ని తీసుకురాక మళ్లీ మొదవ మొగం చూసుకువచ్చావా?" అన్నాడు.

అన్నతమ్ముడి మాట కాదనలేక పోయాడు. చేసుకుంది. పూర్ణను వెంట పెట్టుకొని, సుభద్రకి కొన్ని ఇస్తూనా, భయంగా వచ్చి చెప్పాడని వచ్చాడు పూర్ణతండ్రి.

పూర్ణ వెళ్లేటప్పటికి సుభద్ర కృష్ణమాచారి తొడమీద తలపెట్టుకొని పడుకుంది. అతను ఆమె కురుల్ని నిమురుతున్నాడు.

చెయుతూనే కళ్లతో "పాడుస్తాను పదవ కలిసెదంటే" అన్నాడు పూర్ణతండ్రి. కృష్ణమాచారి గొంతుకారి పోయాడు. పెదాలు తెరచుకున్నాడు, నోటినో చిల్చినగాలిని విడిచిపెట్టలేదు. పూర్ణతండ్రి ముందుకువచ్చి సుభద్రతలనుండి పట్టుకొని శైలిక ఈడ్చుకెళ్లి కారులో పడేశాడు. గోల్లుమని రాగాలు పెట్టింది సుభద్ర. మొటికలు విరిచి నిటికెలూ కొట్టుకుంది సుభద్రదిబేచారా. కృష్ణమాచారి కళ్ళంట నీళ్ళు కారుతున్నాయి.

కారు వెళ్లిపోయింది.

పూర్ణని మరిచిపోయాడు తండ్రి. అతి భత్వద్యాక్షిక భయపడి కొంతా, తన తండ్రి అన్నకృష్ణ పడిలేచి పాట్యానికి అన్నదిగుతూ కొంతా వెక్కి వెక్కి ఏడ్చింది పూర్ణ. కృష్ణమాచారి అరగంటకి కాని మేలుకోలేదు. చిన్నపిల్లాడికంటే కనిష్ఠంగా భోరున ఏడ్చాడు. తనవాళ్ల

పూర్ణకి మంచినీళ్లిచ్చి, స్వీట్లు పెట్టాడు. ఆ వేళా ఆమరునాడూ కూడా అతనికి భోజనం లేదు.

ఆమరునాటి సాయంత్రానికి పూర్ణ తండ్రి వచ్చాడు. తన కూతురు బతికే ఉంటుందనే ఆశ అతనికి లేదు. వస్తూనే దిగులుగా ముఖం పెట్టి కృష్ణమూర్తిని ఓదార్చాడు. జీవితాలు అశాశ్వతమని చెప్పాడు. చక్కని కులాంగనని పెళ్ళాడి హాయిగా బతకమని ఆశీర్వదించాడు.

వెళ్లిపోతూ దారిలో "ఆదొంగ వచ్చినాడు నిన్ను బతకనిస్తాడనుకో లేదు." అన్నాడు. "నువ్వెందుకే కుర్రముండ ఏడుస్తావు. వాడి బాబులాంటి వాడిం కొకడొస్తాడు దానికి. పిల్లకాకికేం తెలుసు ఉండేలుదెబ్బ." అన్నాడు.

ఇంటికొచ్చిన నాలుగోజులదాకా సుభద్ర ప్రపంచంలో లేదు. అంతలోకి స్పృహతప్పిపోయేటంత అఘాయిత్యం నిజంగా జరిగిఉండక పోవటం ["ఇంటి కొచ్చి సుఖంగా ఉండవే చిన్నదానా! అంతే రొండవజేషా లేస్తుంది."] వల్ల అదంతా నటనే అని పెద్దలు నిర్ణయించారు.

తండ్రి ఆమె ఒంటిమీది నగలన్నీ ఇచ్చేయమన్నాడు; ఆనగలతో తన తండ్రికేమీ సంబంధం లేకపోయినా అజాపోక్వీనంతసే వలిచి వాడి మొహాన్ని కొట్టింది. ఎవళ్లతోటీ ఏమీ మాట్లాడేది కాదు; ఎప్పుడూ ఆపక్క గదిలో ఒంటరిగా కూర్చునేది.

పిల్లదానికి గాలిసోకిందని తల్లి శోకాలు ప్రారంభించింది; తండ్రి ఎంత మందికో భూతవైద్యుల్ని పిలిపించాడు. కాని ఈ గాలి, ఎన్ని దెబ్బలు తగిలినా లొంగకుండా అందర్నీ ఆడిపోసేది.

తండ్రి ఎన్నెన్నో రకాల ఖరీదైన చీరల్ని తెచ్చి ఆమెకు బలవంతాన కట్ట పెట్టేవాడు; అంత ఖరీదైన చీరల్నీ కూడా ఆమె పరపరా చించేసి నగ్నంగా ఊరిబైట కొండలమీదికి పరుగెట్టేది. పువ్వులతోటీ, సముద్రంతోటీ, బండరాళ్ల తోటీ మాట్లాడుకునేది. కొండలు ప్రతిధ్వనించేలా పాటలు పాడేది.

ఆమె మనస్సు మళ్లించాలని తండ్రి తనకి తోచింది ప్రయత్నించాడు; పువ్వులు కొని తెచ్చేవాడు; అందమైన యువకుల్ని ఆహ్వానించేవాడు. సినిమాలకి గానకచేరీలకి తీసుకెళ్లేవాడు; నవ్వమని కొట్టేవాడు; లాలించమని బాధించేవాడు. మేళానికి కూడా తీసుకెళ్లి తన దురుగా కూర్చోని పాడించేవాడు.

ఈ ప్రయత్నాలన్నీ అతనివిషయంలో విఫలాలే అయినవి. సుమారు మూడేళ్ళు పోయాక ఆమె తండ్రి చచ్చి పోయాడు. అప్పటికి పూర్ణ పెద్దమనిషైంది. పూర్ణ తెచ్చే సంపాదన పూర్ణ తండ్రికి సరిపోతున్నా అతనికి తృప్తి కలగలేదు. సుభద్రని తన ఇంటికి తెచ్చు కున్నాడు. సుభద్రమీద వ్యాపారానికి ప్రయత్నించేవాడు.

సుభద్ర ఎవళ్ళతోటీ ఏమీ మాట్లాడేది కాదు; గదిలోకివచ్చి తలుపులు బిగించు

వున్న యువకులతోటి ఒకటి రెండు మాటలనేది: "రాత్రిరండి." "వెళ్లార కట్టరండి."—వాళ్ళు భయపడేవారు; మరికొందరికి అర్థాంతరం తెలిసిపోయినా ఆమె తలుపు తీసేదికాదు.

పూర్ణతండ్రికి కాళ్ళూ చేతులూ పడి పోయాయి. పక్షవాతం. పూర్ణకి పెత్తనం వచ్చింది. పూర్ణ కృష్ణమాచారి కోసం కలవరించింది. కృష్ణమాచారి వచ్చాడు; నాలుగు రోజులున్నాడు; గుండెబద్ద లయ్యేలా ఏడ్చాడు.

కృష్ణమాచారి వచ్చాడంటే ఆమెకి నమ్మకంలేదు; 'నాలుగేళ్ళకిందటి కృష్ణ మాచారి ఇంకా రావటమేమిటి? వట్టిది; ఆయనరాడు; నాన్న చంపేస్తాడు." అనేది.

నిజంగా గతించిన విశేషాల్లోనూ ఆమెదృష్టిలో కృష్ణమాచారి నాలుగైదు సార్లు వచ్చాడు.

"కృష్ణమాచారి వచ్చాడు; అమ్మలూ తలుపుతియ్యి."

తాను తలుపుతీసేది; గంపెడాశతో దిక్కుల్ని కలయజూసేది. చుట్టుపక్కల ఎవరో ఒకవ్యక్తి తోసుకొని అవతలి కెళ్లిపోయేవాడు. ఆ "కృష్ణమాచార్లు" కి సుస్థిరమైన ప్రవృత్తి ఏంకావాలి కనుక?

వాళ్ళని రక్కేదని, కరిచేదని, వాళ్ళతలని గోడకేసిఢీకించేదని మనం ఊహించటం, తప్పు. ఆమె ఏమీచేసేది కాదు. మెదలకుండా ఊరుకొనేది. వెంటనే డబ్బు అక్కడ పెట్టేలా నిర్బంధించేది. అసహ్యంతో వెంటనే అవతలకి నెట్టి తలుపులు బిగించుకొనేది. ఆ "కృష్ణమాచార్లు" కు అవమానంలేదు.

◆ ◆

ఒక్కసారి విట్టూర్యాను; విట్టూరు చూసే లేదాను. "రేపొకసారి వచ్చి ఏదో ఆలోచిస్తాను" అని సెలవచ్చేశాను. నా వెనకాలే వెంకట్రావుకూడ వచ్చే శాడు.

ఆలోచనలతో వేడెక్కిన బుర్రతో ఆ చీకట్లో తడబడుతూ నడుస్తున్నాను. కీచురాళ్ళు జమ్మని మోతపెడుతు న్నాయి. చెట్లలో చీకటి గూడుకట్టు కొంది.

వెంకట్రావు అన్నాడు:

"వేశ్యలు కూడా మనమల్లే. వాళ్ళకీ మనకు మల్లేనే రక్తమాంసాలు న్నాయి; ప్రేమ, హృదయమూకూడా ఉన్నాయి. వాళ్ళు రాక్షసులు కారు; వాళ్ళల్లో మనల్ని చూసుకుంటేనే వాళ్ళు రాక్షసుల్లా కనిపిస్తారు."

కొత్తగా పడుతున్న సిమ్మెంటు రోడ్డు మీదుంచి నడుస్తున్నాం నేనూ మా వెంకట్రావూ. చిక్కని చీకట్లని చీల్చుకుంటూ ఎలక్ట్రిక్ కాంతులు మా కిలుక్కులాల్చిల పువ్వుల్ని కళకళమని విస్తున్నాయి.

---



# బాల్యవివాహాలు

వయోపరిమితి నిర్దిష్టంగా ఉన్నప్పటికీ ఏర్పాటయ్యే వివాహాలు బాల్యవివాహాలుగా పేర్కొనబడుతవి. ఐతే బాల్యదశలో జరిగే ప్రధానాలన్నీ వివాహాలుగానే పరిగణిస్తారని చెప్పలేం. ఈ విధానం ఆదిమ సమాజాల్లో విరివిగా ఉన్నట్టే కనిపిస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో మాత్రం బాల్యవివాహాలు ఏకొన్ని దేశాల్లో మాత్రమే జరుగుతున్నవి.

బాల్యవివాహాలకు కారణాలు విచారిస్తే—దేశంలోని శీతోష్ణస్థితులకు పెద్ద స్థానం ఉన్నట్టు తోస్తుంది. చలిదేశాల్లో కన్న వేడిదేశాల్లోని బాలబాలికలు త్వరలోనే యుక్తవయస్కులు కావటం, వారిలో యౌవన ప్రవేశం ముందుగా జరగటమే పెద్ద కారణమనిపిస్తుంది.

ఐతే ఈ కారణానికి మినహాయింపులు లేకపోలేదు. ఉత్తరదిశలో అతి బాల్యవివాహాలు లేకపోయినా, బాల్యవివాహాల పద్ధతి అక్కడక్కడ కనిపిస్తుంది. ఉదాహరణకు ఎస్కిమోలలో ఇది కనిపిస్తుంది. కాని ఇండియా లాటి దేశంలో వలె అతిబాల్యావస్థలోనే వివాహాలు చేసే ఆచారం మాత్రం అక్కడ కనిపించదు.

బాల్యంలోనే ప్రధానం జరిగే పద్ధతులు రెండు వున్నవి. బాలబాలికలు సమానవయస్కులు అయినప్పుడు చాలా చిన్నతనంలోనే—ఒక్కొక్కప్పుడు వారు ప్రపంచంలోకి రాకముందే జరిగే ప్రధానాలు. రెండోరకంలో—వధువుకు తండ్రిగానో, తాతగానో వుండదగ్గ వయసులో, ఆడపిల్లను ప్రధానంలో మొగవాడికి అర్పించటం. యీ రెండో పద్ధతి—నాగరికతలోని నీచాభిరుచుల్ని వ్యక్తపరుస్తుంది; ఏ సమాజాల్లో స్త్రీ బానిసత్వం విరివిగా అమలు జరుపబడుతుందో ఏ సమాజాల్లో కేవలం స్త్రీలు పురుషుల కామవాంఛను తీర్చే యంత్రాలుగా పరిగణింపబడతారో, అక్కడల్లా యీ రెండో పద్ధతికి ఎక్కువ అవకాశం వుంది. అయితే యీ బాల్య వివాహ పద్ధతుల్లో చెప్పే ప్రాధాన్యత లేదనుకోవటం పొరపాటు.

కొనుగోలు పద్ధతిమీద వివాహాలు జరగటంలో ఆఫ్రికా ఎంతో ముందంజ వేసింది. అక్కడ డబ్బున్నవారు—తమ భావిజీవితంలో కామవాంఛను తీర్చుకునేందుకు గాను, ఆడపిల్లల్ని బాల్యదశలోనే కొనుక్కొని, వారిని పోషించటం, వారికి యవ్వనం రాగానే తమకు ఉంపుడుకత్తెలుగా వాడుకోవటం నేటికీ విశేషంగా జరుగుతూనే వుంది. బానిసల వర్తకం అమల్లో వున్న ఆఫ్రికా పశ్చిమ తీరంలో ఇది మరీ ఎక్కువ. ఇలాటిదే దక్షిణ ఇండియాలోని పాలఘాట్ చెందిన కొన్ని ప్రదేశాల్లో కనిపిస్తుంది.

వయసులో చాలా పెద్దవాడైన పురుషునికి బాల్యంలో వున్న ఆడపిల్ల ప్రధానంలో ఇవ్వబడటాన్ని గూర్చి కొలబార్‌లోని ఒక శాకా వైద్యప్రముఖుడు ఇలా అన్నాడు; "మంచి యవ్వనంలో వున్న ఒక పురుషుడు—రెండుమూడు వారాల వయసున్న ఆడపిల్లను తన కాళ్ళమీద పడుకోబెట్టుకొని ఆమెను ముద్దాడుతూ, ప్రేమతో తాకుతూ, 15–20 సంవత్సరాల లోపుగా తన పిల్లలకు ఆమె తల్లి అవుతుందనే ఆశను వ్యక్తపరచటం నేను చూశాను. ఆమెను నాకు చూపుతూ అతను ఆనందంతో 'ఇది నా కొత్త భార్య' అన్నాడు!"

తన కామతృప్తికోసం ఆడపిల్లను వరుడు కొనుక్కొన్నా—ఆమె రజస్వల అయ్యే వరకూ పుట్టింటిలోనే వుండటం, ఇంటిపనుల్లో అవసరమైతే అత్తవారింటికి కూడా వెళ్తూండటం జరుగుతుంది. అమ్మకమైపోయిన వధువు తల్లి—వరుని తరఫునే తన కుమార్తెను పెంచుతుంది; దీనికి గాను ఆ పెంపకంలో ఖర్చయే డబ్బును, క్రమంగా వరుడు తన అత్తగారికి కొంత నజరానాలను చెల్లిస్తూనే వుంటాడు. యీ విధంగా ఆమె పెద్దమనిషి కాకపోయినా, తన భార్య మీద వుండే అధికారాల్ని వరుడు కలిగి వుంటాడు. పశ్చిమ ఆఫ్రికాలో ప్రధానంలో ఇవ్వబడ్డ ఆడపిల్ల బాల్యదశలో కూడా పరపురుషుడు ఆమె దరిదాపులకు వచ్చేందుకు సాహసించడు; ఎందుకంటే ఆమె పరదార కనుక!

బాల్యదశలోనే ఆడపిల్లల్ని పురుషులు పంచుకొనే ఆచారం ఆస్ట్రేలియా లోని ఆదిమనివాసుల్లో కనిపిస్తుంది. ఒక్కో సమాజంలో పుట్టుక ముందే—ఆ శిశువు ఆడపిల్లవుతుందనే నమ్మకంతో—తెగలోని ఏ పురుషునికో, అతని వయస్సు పుట్టబోయే శిశువు తండ్రి వయస్సుకు తక్కువకాకున్నా సరే—ప్రదానంలో ఇవ్వబడుతుంది. ఇదే పద్ధతి మెలనీషియాలో కూడా వుంది. పోలినేషియాలో తెగ పెద్దలకూ, సంఘ పెద్దలకూ బాల్యదశలోని ఆడపిల్లల్ని భార్యలుగా బహూకరించే ఆచారం నేటికీ వుంది.

ఆహారసేకర జాతుల్లో బాలికల్ని భార్యలుగా స్వీకరించే ఆచారానికి పునాదల్లా—ఆ యా సమాజాల్లో ఆడపిల్లలు తక్కువ కావటం, యీడుకొచ్చిన్న ఆడపిల్ల దక్కక పోవటమే! ఆస్ట్రేలియా ఆదిమ నివాసుల్లోని యీ పద్ధతికి ఇదే కారణమని చెప్పవలసి వుంటుంది. యీ స్త్రీలు తక్కువగా వుండటం వల్లనే రాక్షస వివాహ పద్ధతి, ఇంకా ఇతర విధానాల్లో భార్యల్ని సంపాయించటం ఆస్ట్రేలియాలో ఆచారాలు గానే వున్నవి.

పశ్చిమ ఆఫ్రికాలో ఒకే యువకుడికి ఒకరికన్న ఎక్కువమంది బాలికల్ని ప్రదానం ఇచ్చే ఆచారం వుంది; యీ రకంగా ప్రదానం ఇవ్వబడ్డ బాలిక, యౌవన ప్రవేశంలోగానే చనిపోతుందేమోనని యీ జాగర్త తీసుకోబడుతుంది. ఇదేవిధంగా ఒకే బాలికను, ఒకరికన్న ఎక్కువమంది పురుషులకు ప్రదానం ఇవ్వటం, ఆమె యుక్తవయసు రాకపూర్వమే నిశ్చయించబడ్డ మొదటి భర్త చనిపోతే, రెండో భర్తకు ఆమె చెందటం ఆచారంగా వుంది.

న్యూగినియాలో చిన్నపిల్లల్ని ప్రదానం ఇచ్చుకోవటం ఆచారం; పిల్లలు సరిగ్గా నడవటం ప్రారంభించక పూర్వమే వారికి వివాహమైనదని చెప్పటం గమనించవచ్చు. బాల్యవివాహాల్ని అనుసరించే మిగతా జాతుల్లో—ప్రదానం చిన్నతనంలోనే జరిగినప్పటికీ, వారి మధ్య వివాహం జరిగిందని చెప్పక్కరదు; నిజానికి వివాహం వారు పెద్దయాకనే జరుగుతుంది.

బాల్యవివాహాలు ఉత్తర ఆసియా అంతటా కనిపిస్తవి. యూరప్‌కు పక్క నేవున్న టర్కీలోనూ, మరి ఉత్తర దిశలోవున్న ఎస్కిమో, అలాస్కాన్ తెగల్లో కూడా యీ ఆచారం వుంది.

టాస్మేనియన్ తెగలో ఒక కథవుంది: తన భార్యను అనుభవించేందుకు ఏ యువకుడైనా ప్రయత్నిస్తున్నాడని తెలుసుకొన్న వ్యక్తి, తన చిన్న కూతుర్ని ఆ యువకుడికి ప్రదానం చేస్తాడు. ఆ క్షణంనుంచీ ఆ యువకుడు తన కాబోయే అత్తగార్ని కన్నెత్తి చూసేందుకు సాహసించడు. అత్తగారికీ, అల్లుళ్ళకూ మధ్య వున్న నిషేధాలూ, నిబంధనలూ వేరొక ప్రకరణంలో వివరించ బడుతవి. యీ

విధంగా వివాహితులకు సమాజంలోని యువకులవల్ల ప్రమాదం లేకుండా వుండేందుకు బాల్యవివాహాలు ఉపకరిస్తవని పూర్వీకుల నమ్మకమై వుండాలి.

చిన్నతనంలో జరిగిన ప్రధానం ఎంతో పవిత్రంగా భావించబడటం, ఏనాటికైనా దాన్ని వివాహంగా నిర్వహించవలసిన బాధ్యత వధూవరులకు వుండటం నిబంధనలుగా భావించ బడుతవి. కాని టాస్మేనియాకు తెగలో బాల్యంలోనే జరిగిన ప్రధానం వివాహంగా పరిణమించి తీరాలనే పట్టింపేమీ లేదు; ఇది అసాధారణంగానే కనిపిస్తుంది.

పోషణ చెయ్యటం కూడా బాల్య వివాహాలకు ఒక కారణమని చెప్పవొచ్చు. కాంగోనది తీరంలోని తెగల్లో యువకుడు, 6, 7 సం. ల వయసున్న బాలికను భార్యగా తీసుకోవటం జరుగుతుంది. ఆమె పెద్దదయ్యేక ఎక్కువ ధర యివ్వవలసి వుంటుంది కనుక, చిన్నవయస్సులోనే తక్కువ ధరకు కొనుక్కోబడుతుంది; ఇక బాలిక విషయంలో—ఆ చిన్న వయస్సులోనే, తనదైన సంసారానికిగాను, తన భర్తకైనే అనేక వస్తుసామగ్రికి అధిపతురాలు కావాలనే కోర్కె ఆమెకు కలుగుతుంది కూడాను! ఆడపిల్ల ఒక పెద్దభారమని తల్లిదండ్రులు తలచటం, ఆమెను ఎంతత్వరగా వొదిలించుకో గలిగితే అంత అదృష్టమనే భావించటంవల్ల—ఆమెను ఎంత చిన్న వయస్సులోనైనా సరే అమ్మెయ్యటానికి వారు వెనుకాడరు; దీనితోను ఏనాటికైనా కాపురానికి వెళ్ళ వలసిన బాలికను పెంచి పెద్దచేదాకా పోషించవలసిన బాధ్యతకాని, అవసరము కానీ వుండదు. అందుకని బాల్యవివాహాలు పేదవారికి ఒక విధంగా ఉపయోగ పడుతవి.

రాక్షస వివాహపద్ధతులూ, లేచిపోయి వివాహం చేసుకోవటం ఆచారాలుగావున్న తెగల్లోని—తల్లిదండ్రులు, తమకు తెలియకుండానే లేచిపోయి వివాహం చేసుకొనే పరిస్థితి తమ కూతుళ్ళకు కలగకుండా వుండేందుకు, బాల్య వివాహాల్ని అమలు జరుపుతారు. వివాహిత జోలికి పోవటం అవినీతి అనే అభిప్రాయం, దాన్ని సాంఘికంగా నిరోధించటం పూర్వీకుల నుంచీ కొనసాగుతున్నదే కనుక, బాల్య వివాహాలద్వారా కొంతకట్టడి జరుగుతుంది. మహమ్మదీయ పరిపాలనలో ఇండియాలో బాల్యవివాహాలు ఎక్కువైన కారణం చూద్దాం; మహమ్మదీయులు హిందువులబాలికల్ని స్త్రీలనూ ఎత్తుకుపోవటం అనేకాలాల్లో సామాన్య సంఘటనగా వుండేది; కాని వివాహిత స్త్రీలజోలికి వారు పొయ్యేవారుకారు. కనుక బాల్యంలోనే తమ బాలికలకు వివాహంచేసి, మంగళసూత్రాన్ని ఆమె శీలం కాపాడే యంత్రంగా ఉపయోగించేవారు. బాల్యవివాహాలవల్ల వధువు శీలం కాపాడబడు తుందని, దాన్ని ఆమె భర్త కాపాడుకునేందుకు ప్రయత్నిస్తాడని ఆదిమ మానవులుకూడా నమ్మారు.

ట్రోబ్రియాండ్ ద్వీపంలో బాలబాలికలకు జరిగే ప్రధానాలు వివాహం వరకే సాగించబడుతవి. ప్రధానమైనవారు భార్యాభర్తలవలె ప్రవర్తించటం, ఇతరులు వారిని దంపతులుగానే గుర్తించటం ఆచారం. ఇలాగే బాల్యమంతా గడిచాక, వారి మధ్య నిజమైన వివాహం జరుగుతుంది.

యీ నిజమైన వివాహానికి పూర్వం ప్రధానం చెయ్యబడ్డ బాలబాలికలు తమ శీలాన్ని కాపాడుకుంటారని నమ్మకంగా చెప్పలేము; ఆ సమాజాలు కూడా యీ పవిత్రతను మరీ చూడనట్టు వుంటవి; కాని వాళ్లెలా తిరిగినా పైకిమాత్రం శీలాన్ని కాపాడుకున్న వ్యక్తులుగానే నటించి తీరాలి, మరీ ఒకరి రహస్యాలు ఇంకొకరికి అందరాదు. దంపతులలో ఎవరైనా కాలుజారినట్టు, రెండోవారు తెలుసుకున్నట్లయితే, వారు కలహానికి కాలు దువ్వవలసి వొస్తుంది; తమకై ప్రత్యేకించబడ్డ ఆస్తి యీ విధంగా దుర్వినియోగం కాకుండా చూసుకోవలసిందే. యీ తప్పులు ఏమైనా పైకిమాత్రం నీతిని పాటించేవారుగా కనిపిస్తే సమాజం సరిపెట్టుకోగలదు.

డచ్ యీస్ట్ ఇండీస్‌లో నివసించే నీగ్రోలలో కూడా బాల్యవివాహ విధానాలున్నవి. చిన్నతనంలోనే ప్రధానంలో ఇవ్వబడ్డ ఆడపిల్ల ఆమె నిజమైన వివాహమయ్యే వరకూ కన్యగానే వుండే స్వాతంత్ర్యాన్ని కలిగివుంటుంది; యీ స్వాతంత్ర్యం సర్వసామాన్యంగా కాలుజారటంగా పరిణమిస్తుంది. యీ సమయంలోనే వరుడు త్వరపడి, వివాహమూ శోభనమూ పూర్తిచేసుకుంటాడు.

ఇక ఇండియాలోని బాల్య వివాహ కారణాన్ని చూద్దాం: బ్రహ్మచర్యాన్ని అవలంబించటం పెద్ద దురదృష్టమనే నమ్మకం వుంది. 'పుత్రులు లేకుంటే పున్నామ నరకం' అనే నమ్మకంలో ఎంత త్వరగా వీలైతే అంత త్వరగానూ వివాహం చెయ్యాలనే ప్రయత్నాలు జరుగుతవి. ఒకవేళ తను చస్తే, తనకు పిండం పెట్టేవాళ్లుండరని, తనకు ఊర్ధ్వలోకాల్లో స్థానముండదని మతపరమైన నమ్మకాలు గాఢంగా నాటుకొని వున్నవి. పుత్రులు లేకుంటే, వంశం నిలబెట్టుకొనే ఇతరుల పుత్రుల్ని పెంచుకొనే పద్ధతి లేకపోలేదుకాని, దీన్ని ఋగ్వేదం అంతగా హర్షించదు.

ఇండియాలో పునర్జన్మ సిద్ధాంతాలు ఎక్కువగా నమ్మబడినవి. తాను మరణించిన తర్వాత, తనకు పిండోదకాలు ఇచ్చేందుకు పుత్రుడే లేకుంటే, తన ఆత్మకు ముక్తి లేదని, ప్రాయశ్చిత్తార్థం తిరిగి తక్కువ కులాల్లోనో, లేక తక్కువ రకం జీవజాలంలోనో జన్మించవలసి వుంటుందని నమ్మబడుతోంది. కనుక ప్రతివ్యక్తీ యీ కర్మసిద్ధాంతాన్ని నమ్ముతూ, వేదాల్లో ఆదేశించిన ప్రకారం ఆచారాన్ని అనుసరించటమూ జరిగింది.

పిల్ల యీడుకు వొచ్చినా వివాహం కాకుండా పుట్టింటిలోనే వుండటాన్ని సమాజం వొప్పుకోదు; అలా ఇంటిలోనే వుంచుకునే పితామాతల్రి నీచంగా చూడబడతారు. ఇదివొక పాపం. దీనికి మూడుతరాల వరకూ పెద్దల్ని ప్రాయశ్చిత్తం చేసే తీరుతారనే మతసమ్మతం తోడైంది.

దీన్నిబట్టి ఇండియాలో జరిగే బాల్య వివాహాలు ముఖ్యంగా రెండు ఉపయోగాల్ని సాధిస్తున్నవి: ఒకటి—తన కుమార్తెకు ముందుగానే భర్తను సంపాయించి బాధ్యతను వొదిలించుకోవటం; రెండు: తన కుమారుణ్ని వంశాన్ని ఉద్ధరించేందుకు చిన్నతనం నుంచే సిద్ధంచేయటం!

మను ధర్మాల ప్రకారం—తన కుమార్తెకు 8 సం.ల వయస్సు రాగానే—24 సం.ల వయస్సున్న పురుషునితో వివాహం చేయవొచ్చు; లేక 12 సం.ల వయసున్న బాలికకు, 30 సం.ల వయసున్న వరుణ్ని ఆ ధర్మాలు నిర్ణయిస్తూన్నవి. ఇంత చిన్న వయస్సులో వివాహాలు జరిగినప్పటికీ, వధువు యువతి కానంత వరకూ, రతి నిషేధించబడింది.

కాని యీ రతి జరిగేందుకు, వధువు రజస్వల కావటమొక్కటే సరిపోతుంది. ఇండియా చాలా వేడిదేశం కావటంవల్ల ఆడపిల్లలు 12 - 13 సం.ల మధ్యనే రజస్వలలు కావటం జరుగుతోంది. వెంటనే గర్భాదాన మహోత్సవం జరుగుతుంది. యీ పద్ధతిని—పశ్చిమ దేశాలవారు బాలికలతో రతి సలపటంగానే చూస్తారు!

ఇండియాలో కేవలం వివాహాలమీద ఒక వ్యాపారాన్ని సాగించే ఆచారం కలకాలంగా వొస్తూ నేవుంది; కర్మ సిద్ధాంత ప్రాధాన్యత అధికం కనుక పురోహితులు లేనిదే వివాహం జరగదు. ఇదిగాక వధూవరుల అన్వేషణ, వివాహ నిశ్చయం మొదలైన వాటికోసం కొంతమంది ఏర్పడివున్నారు; వారికి ఇదొక ఉద్యోగం; ఇదేవారికి జీవనాధారం కూడాను. వీరిలో వీరికి తగనిపోటీ వుండటంవల్ల—ఎంతో తక్కువ కాలంలో ఎక్కువ వివాహాలు చేయాలనే పట్టుదల వుంటుంది. బాలవరుని కాలూడు, మొట్టమొదటి బాలవధువు మృగశిక్షముఖాన వుండగానే—రెండో బాల వధువును స్వీకరించటం జరిగే సంఘటనలు అనేకం వున్నవి.

ఒక్క హిందువులేగాక, మహమ్మదీయులుకూడా బాల్యవివాహాల్ని పట్టుదలతో చేయటం విరివిగా ఇండియాలో జరిగేది. బాల్యవివాహాలు ఎన్నో చెడుపులకు కారణమనే విషయాన్ని కొన్ని దశాబ్దాల తరబడిగా బ్రిటిష్ ప్రభుత్వమూ, దేశంలోని సంస్కర్తలుకూడా ఎంత చెప్పినా అనుకున్నంత త్వరలో ఆ ఆచారాలు రూపుమాయలేదు.

లెక్కలుచూస్తే ఇండియాలోని కన్యల్లో ప్రతి 14 మందికీ ఒక్కతెమాత్రమే 15 సం. ల వయసులో వున్నట్లు కనిపిస్తుంది. ఇండియాలోని మొత్తం జనాభా మీద—హిందువుల్లోనే బాల్యవివాహాలు ఎక్కువ. వ్యభిచారం వృత్తిగా అవలంబించేవారూ, అంగవైకల్యం వున్నవారూ, ముష్టెత్తుకు బతికేవారూ, శాశ్వత వ్యాధులకు గురైనవారూ—యీవిధమైన ఏకొద్దిమంది స్త్రీలో తప్ప—మిగతా అందరికీ బాల్యంలోనే వివాహాలు కాకతప్పదు.

హిందువుల్లోనే అనేక కులాలవారున్నారు. ఒకొక్క ప్రతికులంలోనూ మళ్ళీ శాఖలు వున్నవి. ఒకశాఖవారు, ఇంకోశాఖవారిని ద్వేషించటం, వారితో వివాహసంబంధాల్ని నిరాకరించటం జరిగింది. యీవిధంగా వివాహార్హతగల వరులు చాలాతక్కువమందే కనిపించటంవల్ల—తమకుమార్తెలకు భర్తలే దొరకరేమోనని తొందరపాటుకూడా బాల్యవివాహాలకు కారణమైంది. అందుకనే ఇండియాలో వరుల్ని కొనుక్కోవటం, ఎక్కువకట్నాల్ని కానుకల్ని పిల్లతండ్రిఇవ్వవలసి రావటం నేటికీ విరివిగా గమనిస్తూనేవున్నాం.

యీ బాల్యవివాహాల్ని నిషేధిస్తూ శారదాచట్టం యీ దేశంలో అమల్లో వున్నప్పటికీ బాల్యవివాహాలు పూర్తిగా రూపుమాపినవని చెప్పలేము. యీ నాటికీ ఇలాటి వివాహాలు జరగటం మనం వింటున్నాం; చూస్తున్నాం. ప్రభుత్వంకూడా యీ చట్టాన్నిగూర్చి ఎక్కువ శ్రద్ధతీసుకోవటం లేదు.

భార్య అంటే 'గృహలక్ష్మి' అనే అభిప్రాయంతో అలక్ష్మిని చాలా చిన్న తనంలోనే తెచ్చుకున్నామనే తృప్తికోసం బాల్యవివాహాలు ఆచరించ బడుతూన్నవి. 'ఇల్లు నిలబెట్టటం' 'ఒక ఇంటివాణ్ణి చెయ్యటం' మొదలైన భావాల వలె, వాటిని ప్రకటించిన కృత్యాల్లో మనం ఉపయోగించే ధోరణివల్ల జీవితానికి భార్య ఎంతముఖ్యమో తెలుసుకోవొచ్చు.

పుత్రులు లేకపోవటంకన్న జీవితంలో దురదృష్టం మరిలేదనే అభిప్రాయం పదిమందిల్లో కూడావుంది. పుత్రసంతతి లేనివారికి స్వర్గలోక ప్రవేశంలేదని వారి మతాలు ఘోషించినవి. తన తదనంతరం, తన కుటుంబరక్షణకూ, మోక్షానికీ పుత్రులులేనట్టయితే, చనిపోయినాకూడా ఆరాధ్యతను పొందుకోవాలని, లేకుంటే తన ఆత్మకు శాంతివుండదని వారి నమ్మకం. సంతతిలేనివారి పూజలూ, పుణ్యకార్యాలూ దేవుళ్ళు స్వీకరించరనే మరొక నమ్మకంకూడా, బాల్య వివాహాల్ని ప్రోత్సహించింది.

ఇండియాలోని బాల్యవివాహాలు అతిపురాతనమైనవా కాదా అనే విషయం మీద అనేక వాదోపవాదాలు జరిగినవి. కొంతమంది చరిత్రకారులు బాల్యవివాహాలు క్రీస్తుశకం మొదటి వెయ్యి సంవత్సరాల్లోనే ఉద్భవించి వుంటవని అంటు

న్నారు. మరికొంతమంది చరిత్రకు అందని కాలంనాడే ఇది అమలు జరిగేదని అభిప్రాయ పడుతున్నారు. దూరం ఆలోచిస్తే, వివరాల్ని పరిశీలిస్తే చరిత్రకు అందని కాలంనాడే బాల్యవివాహాలు ఇండియాలో ఆచారంగా వున్నవని తోస్తుంది. మెగస్తనీస్ (క్రీ. పూ. 301 - 293) కాలంనాడే—ఆడపిల్లకు 7సం. ల వయస్సప్పుడు వివాహం జరిగిన ఉదాహరణలు కనిపిస్తవి.

బాల్యవివాహాలనేవి బాలబాలికల మనస్తత్వాల్లోనూ, జీవితాల్లోనూ జరిగేమార్పుల్ని, దేశంలోని స్త్రీల జీవితపరిణామాల్ని ఒక్కడ పరిశీలించటం అప్రస్తుతం అవనేరదు. యీమధ్యనే తీసుకున్న లెక్కల్నిబట్టి ఇండియాలో 15సం. లకు తక్కువ వయసున్న ఆడపిల్లలసంఖ్య 6 కోట్లు; వీరిలో 85 లక్షలమంది వివాహితలు. బాలబాలికల్లో 5 సం. ల వయసు రాకపూర్వమే విధవలుగా మారిన వారు—ప్రతివెయ్యి జనాభాకూ ఒకరు తేలారు. విధవావివాహాల్ని నిషేధించిన హిందూసంఘంలో జీవితాంతంవరకూ వారువిధవ జీవితాన్ని గడపాలి. 15-20 సం.ల. మధ్య విధవలుగా మారినవారిసంఖ్య 15 లక్షలు. బాలబాలికల్లోనూ యువతీయువకుల్లోనూ విధవలగా సంఖ్య ఎక్కువదేమో కారణం, ఒక్కబాల్య వివాహాలే కాదు; వధూవరులమధ్యవున్న వయస్సు భేదం మరింత పెద్దకారణం. దీనికితోడు విధవా వివాహ బహిష్కారణ !

హిందువుల్లోని పెద్దకులాలవారు విధవా వివాహ బహిష్కరణను—ఒక పెద్దగౌరవంగా భావించి అనుసరిస్తారు. తక్కువ కులాలవారు, విధవా వివాహం చేయకూడదనే పట్టుదలను అంతగా కలిగివుండరు. ఎందుకంటే సమాజంలో వారు లేనిపోని గౌరవాన్ని ప్రకటించేందుకు ప్రయత్నించరు. అదిగాక ఆడపిల్లను అమ్ముకుంటే కొన్నైనా డబ్బు వారికి యీ కట్టడినుంచి దాటించ గలుగుతుంది; వారి పేదరికమే వారికి సరైన తోవ చూపుతుందేమో ?

యీ బాల్య వివాహాల్ని ప్రోత్సహించే పరిస్థితులను గమనిద్దాం :

1. హిందువుల్లో బ్రాహ్మణులు అగ్రస్థానం వహించి సమాజ కట్టడుల్ని తయారు చేసేవారుగా కలకాలంగా వున్నారు. యీ కట్టడులు మతోక్తమైనవిగా భావించబడటంవల్ల ఏదో ఒక శక్తి వాటిని అమలు జరిపేందుకు ప్రయత్నిస్తూనే వుంటుంది.

2. స్త్రీలపట్ల విశేషంగా అమలు జరుపబడే శీలం...తప్పనిసరిగా శీలవతిగానే ఆడపిల్ల తన భర్తనుచేరవలసి వుంటుంది. బాల్య వివాహసమయంలో—ఆమె బాలికకనుక, యీ వివాహం ఆమెకు ఇష్టమో కాదో విచారించ బడదు; అసంగతులు తేమీ ఆమె చిన్న మనసుకు పట్టవు. ఆమె అటువంటేమీ వుండదు కనుక, వివాహానిశ్చయం చేరిక. ఇదేదో నామ్ముల పెళ్లనే అభిప్రాయంలో వివా

హం జరగటం అంతకన్న లేదిక! పెళ్ళిలోని ఆడంబరాలూ, కట్నాలూ కానుకలూ వధూవరుల వయస్సును వేరు విధాలుగా ఆలోచ్య కలుగలేదు కూడాను.

3. సమాజంలో తరగతులు, కులాలూ, తెగశాఖలూ, మొదలైనవి వుండటంవల్ల వివాహార్హత వున్న వరులు కొద్దిమందే లభ్యమవటం, ముందుముందు వరుడు దొరుకుతాడో లేదో అనే తొందర.

4. కొన్ని ప్రదేశాల్లో వధువును అమ్ముకొనే ఆచారం వుండటంవల్ల, ఆకుటుంబాల్లోని పేదరికం సాధ్యమైనంత చిన్నవయస్సులోనే తమకుమార్తెను అమ్మేందుకు ప్రయత్నిస్తుంది. ఆడపిల్లను భారంగా భావించే సాంఘికాచారం వల్ల వీలైనంత త్వరగా ఆమెను వొదిలించుకోవటం జరుగుతుంది.

5. ఈ వివాహాల్ని కుదిర్చి తమజీవితాల్ని వెళ్ళబుచ్చుకోవటం, వీటివల్ల ధనాన్ని సంపాయించటం —ఇదివరకు బతుకు తెరువుగా వుండటంవల్ల ఈ పెళ్ళిళ్ళ పేరయ్యల వృత్తికూడా బాల్యవివాహాల్ని ప్రోత్సహిస్తుంది.

6. సాంఘిక పరిస్థితుల్ని చూస్తే — సమాజం, బాల్యవివాహాల్ని అంగీకరించటం, అభిమానమే స్థిరమైనదిగా భావించటంవల్ల దాన్ని అతిక్రమించేవారు సంఘబహిష్కారణకు కూడా సిద్ధమై వుండాల్సిన ఘోరపరిస్థితి ఏర్పడింది. సమాజంలోని కట్టుబాట్లని శిరసావహించి తీరవలసిన బాధ్యత అందరికీ, విశేషించి ఆడపిల్ల తల్లిదండ్రులకు మరింత ఎక్కువ.

7. చిన్నవయసులోనే ఆడపిల్ల కాపరానికిపోతే తమకు లొంగివుంటుందని, ఆమెను తమపలుకుబడిలోకి తెచ్చుకోవటం తేలికని వరుని కుటుంబాలు భావించటం తదనుగుణంగా బాల్యవివాహాల్ని ఎన్నుకోవటం జరిగింది: దీనికితోడు వివాహ మహోత్సవంలోని అనేక వినోదాలు, కానుకలు, కట్నాలు ఆడంబరాలు మొదలైనవి వధువు మనస్సును మారుస్తవి; అంతేగాక కొన్నిరోజులు తరబడిగా సాగే ఈ వినోదాలు ఆమెపాలిట వాతావరణాన్ని పూర్తిగా మరిపిస్తవి. ఆ తర్వాత పెళ్ళే తనకు సుఖంగావున్నట్టు తోస్తుంది. ఆ ఇంటికి తనే యజమానురాలని, ఈ కథకు తానే నాయకనే తృప్తి ఆమెకు కలుగుతుంది.

8. బాల్యవివాహాల్లో సామాన్యంగా వధువు వయస్సు చాలా తక్కువ. వరుని వయస్సు చాలా ఎక్కువగా వుండటం జరుగుతుంది. ఆ వయోభేదంతోనే పురుషుడు తన స్త్రీని లొంగదీసుకునే ప్రయత్నాన్ని తేలిగ్గానూ, విజయవంతంగానూ, కొనసాగించుకో గలుగుతాడు. అంతేగాక విధవావివాహం స్త్రీలపట్ల నిషేధించ బడిందికాని, పురుషులు ఎన్నిసార్లయినా వివాహమాడే హక్కును కలిగివున్నారు. చిన్నతనంలోనే వివాహాలు జరుగుతూండటంవల్ల,

వైధవ్యాన్ని అనుభవించే భర్తవయస్సుకు తగిన వధువు ఎవ్వరికీ దొరకరు. పైగా స్త్రీ తన వయస్సు ఎంతైనా బాల వధువునే తిరిగి చేబట్టవలసి వుంటుంది. అంతేగాక పుత్రులు లేకుంటే పురుషునికి పున్నామ నరకం కాని, స్త్రీకి కాదనే మతైక నమ్మకం, ఏవయస్సులోనూ పురుషుణ్ణి విధవరికం అనుభవించనీదు. ఒక భార్యవల్ల పుత్రులు కలగనట్టయితే, కేవలం పుత్రోదయం కోసమై పురుషుడు మొదటి భార్య బతికి వుండగానే రెండో భార్యను తెచ్చుకోవటాన్ని హిందూమతం అంగీకరిస్తుంది. యీ రెండో భార్యకూ, తన భర్తకూ ఉపచారాలు చేసేందుకే మొదటి భార్య ఉపయోగపడుతుంది. యీ కారణంకూడా బాల్యవివాహాల్ని ప్రోత్సహిస్తుంది.

9. బాలబాలికలను దేవతా విగ్రహాలకు బలివ్వటంవల్ల ఎన్నో మేళ్లు జరుగుతవనే నమ్మకం పురాతన మానవులకుండేది. ఇది తమ భక్తిని వెల్లడిచేసేదిగానూ, అదొక పెద్ద త్యాగంగానూ భావించే తల్లిదండ్రులు తమ బిడ్డలను దైవప్రీత్యర్థం బలిచ్చేందుకు అంగీకరించేవారు. రానురాను యీ శిశుహత్యను నిరోధించాల్సిన అవసరం కలిగింది. శిశువులకు వివాహం చేయటంవల్ల మంచి ఫలితాలు కనిపించినవి—ఎందుకంటే ఒకసారి దంపతులైన వారిని దేవుడుకూడా విడదీయరాదనే మతైక నమ్మకం పూర్వీకులకు వుండేది.

పశ్చిమదేశాల్లోకూడా బాల్యవివాహాలు లేకపోలేదు. రోమన్ చట్టప్రకారం వధువు వయస్సు కనీసం 12 సం. లు, వరుని వయస్సు కనీసం 14 సం. లు వుండాలని. యీ చట్టాన్నే చర్చివారు అమలు జరపటంవల్ల, క్రిష్టియన్ మతమంతటా ఇది అనువర్తిస్తుంది. కాని రానురాను సంస్కారణ పెరగటంవల్ల కొన్ని కొన్ని దేశాల్లో యీ కనీసపు వయస్సు ఒకటి రెండు సంవత్సరాల వరకూ పెంచబడింది.

రాను రాను వాతావరణం బాల్య వివాహాలకు అనుకూలంగా లేదు. యాంత్రిక యుగారంభం తరువాత జనానికి పనిపాటులు ఎక్కువైనవి. కనుకనే యూరప్‌లో 18 సం. ల వయస్సు పైబడ్డ స్త్రీ పురుషుల్లో మూడోవంతు కావాలని కాక, లేక వాతావరణం అనుకూలంగా లేక కాని విధిగా బ్రహ్మచర్యాన్ని అవలంబిస్తున్నారు. బాల్యవివాహాలు పూర్తిగా పడిపోయేందుకూ, బాగావయసుపోయేకేకాని వివాహాన్ని తలపెట్టక పోయేందుకూ పెద్దకారణమల్లా—కుటుంబభరణానికి తగినంత ఆర్థిక సహాయం లేక పోవటమే. యీ కారణం పశ్చిమదేశాల కన్నిటికీ సరిపోతుంది.

కొంతమంది అభిప్రాయం ఏమంటే—అవివాహితుల లిస్టులో విధవరికాన్ని అనుభవించే స్త్రీ పురుషుల్ని తీసుకోరాదని; ఎందుకనంటే, వారికి ఒక వరస

వివాహం జరిగిందిగనుక. కాని ఇదితప్పు అభిప్రాయం. ఎందుకంటే — వారు అవివాహితులవలెనే వివాహానికి ప్రయత్నించటం, సామాజికంగా వారి పోటీ వుండటం, విశేషించి పరిశ్రమల్లో వారుకూడా పాల్గొనటం జరుగుతోంది కనుక

పశ్చిమ దేశాల్లో వివాహితులైన స్త్రీలుకూడా పనిపాటలుచేసి డబ్బు సంపాయించందే, సంసారం గడపటం కష్టం కనుక సరైన సంపాదన వొచ్చేంత వరకూ—అంటే తగినంత వయస్సు వొచ్చేవరకూ స్త్రీపురుషులు అవివాహితులగానే వుండటం జరుగుతోంది.

మాధ్యమిక యుగంవరకూ యూరప్‌లోకూడా బాల్యవివాహాలు విరివిగానే జరుగుతూండేవి. ఇంగ్లండ్‌లో 13-వ శతాబ్దంనుంచీ, 17-వ శతాబ్దంవరకూ కూడా బాల్య వివాహాలు జరిగేవి; మొదట్లో పైతరగతి ప్రజల్లో ఆరంభమైన యీ విధానం రానురాను సమాజమంతటా ఒక అంటువ్యాధిలాగ వ్యాపించింది. ఇక స్కాట్‌లండ్‌లో చెప్పనే అక్కర్లేదు; అది మితి మీరబట్టే 1600 సం. లో బాల్య వివాహాల్ని నిషేధించే చట్టం అవసరమైంది. ఆచట్టప్రకారం వధూవరుల కనీసవయస్సు 11 సం. లు, 14 సం. లు గా నిర్ణయించబడింది. మరి ఆరోజుల్లో ఫ్యూడలిజమ్ ఉధృతంలో వుండటంవల్ల—సంతానం లేకుంటే ఆస్తిపాస్తులు రాజుగారికి చెందుతాయేమోనని భయం, ఆడపిల్లకు వివాహం చేయకపోతే, రాజుగారు ఆమెశీలాన్ని నజరానాగా కోరుతారనే భయంవుండేది. దీనికితోడు త్వరగా కుమార్తెను వొదిలించుకోలేకపోతే, పేదరికంతో మరింత బాధపడాల్సి వుంటుందని, పిల్ల తల్లి దండ్రులు భయపడేవారు.

ఇటలీలోనూ, ఫ్రాన్స్‌లోనూకూడా ఒకప్పుడు బాల్యవివాహాలు విరివిగా జరిగేవి. సాంఘికంగా ఉన్నత స్థానంలోవున్న కుటుంబాల్లో బాలబాలికలకు 2,8 సం. వయసప్పుడే ప్రధానం జరగటం ఆరోజుల్లో ఒకఆచారంగా వుండేది. ఉదాహరణలు చాలావున్నవి.

బాల్య వివాహాలు సామాన్యంగా వధువు వయస్సు 12 సం. అప్పుడు జరిగేవి. గ్లాజర్ అనే రచయిత — యీ 12 సం. ల వయస్సు చాలా అనుకూలమైన దిగా భావించాడు. కాని సమాజాన్ని జాగ్రత్తగా పరిశీలించిన అరిస్టాటిల్ వంటి వారైన మహామేధావులు—వధువు 15-వ సం లో ఆమె అంగాలు పరిపూర్ణరూపం దాల్చి వుంటవి కనుక, ఆ వయస్సు వివాహ యోగ్యమైనదని అభిప్రాయపడ్డారు.

ఫ్రాన్స్‌లోని వైద్యులు—వధువుకు కనీసం 14-వ సం. వొచ్చేవరకూ వివాహం చేయవొద్దని ప్రజలకు ఎంతగానో చెప్పిచూసినా లాభంలేకపోయింది. పిల్లనుకన్న తండ్రికి, కుమార్తె ఎంతో భారం కావటంవల్ల చిన్న

వయసువచ్చాకే ఆమెను వధువును చేయటం, ఆమెకు 16 సం,ల వయసు వొచ్చే ప్పటికే అవివాహం విహితంగా పరిగణించటం జరిగేది.

ప్లేటో అభిప్రాయపడిన విధంగానే, ఫాంటియర్ కూడా, ఆడపిల్లకు 16 సం. లో వివాహం చేయటం ఉచితమని, 16 సం. ల వయసున్న ప్రతి ఆడపిల్లకూ, పాలకులు ఒక భర్తను వరభరా చేయాల్సిన బాధ్యతను వహించాలని చెప్పుకున్నారు. బాల్య వివాహాలు చాలా విస్తృత రూపాన్ని దాల్చిన సంఘటనలు కూడా కనిపిస్తవి; కానీమా కాని చేయనని మాటిచ్చినంత మాత్రాన తమ బాలికలను, చాలాచిన్న వయస్సులోనే వరులకు అప్పగించటం కూడా జరిగింది; అతరువాత, యీడురాని ఆమెను దుర్వినియోగం చేయటం, చెప్పుకోలేందు కూడా వీల్లేనైన పరిస్థితుల్లోకి జారటం జరిగేది.

పురాతన మానవుల్లో దైవప్రీత్యర్థం ఆడపిల్లను బలిగా ఇవ్వటం విరివిగా అమలు జరుపబడేది. తగిన రక్షణా, ఆహారమూ దొరకని రోజుల్లో కొంతమంది శిశువుల్ని హత్య చేయటంవల్ల జనాభా తగ్గుతుందని, వారి రక్తంతో దేవతను సంతోషపెట్టటంవల్ల ఆహారం విరివిగా దొరుకుతుందని ఆదిమ మానవులు నమ్మేవారు. ఆ రోజుల్లో యుద్ధాలు ఎక్కువకనుక, పురుషులకంటే విలువ స్త్రీలకు లేక పోయ్యేది. కాని దూరం ఆలోచిస్తే పొదుపుగా సంసారాన్ని గడపటానికీ, పురుషులు పనికిరాని అనేక గృహకృత్యాల్ని చేస్తూ, చాకచక్యంతో నిర్వహించటానికీ స్త్రీలే అవసరమని ఆదిమ వివాహులు గ్రహించినట్లు కనిపించదు. అంతేగాక దొరికే కొద్ది ఆహారాన్ని స్త్రీలు మింగుతారేకాని, పరాయి తెగను జయించి కొత్తభూముల్ని ఆక్రమించుకోటానికి ఉపయోగపడరు సరికదా, తమ అందచందాల్తో విరోధుల్ని ఆకర్షించటం కూడా జరుగుతుందని ఆదిమ మానవులు, సాధ్యమైనంత త్వరగా తమ కుమార్తెల్ని వొదిలించుకోటానికి ప్రయత్నించేవారు. యీ అభిప్రాయాల తాలూకు ఛాయలు నేటి ప్రతి సంఘంలోనూ కనిపిస్తవి; వ్యభిచారాన్ని వృత్తిగా పెట్టుకున్న కుటుంబాలు మినహాగా, ప్రతి ఇతర కుటుంబంలోనూ ఆడపిల్ల భారంగానూ, మొగపిల్లవాడు కుటుంబ క్షేమాభిలాషిగానూ భావించ బడటం కొత్తకాదు.

ఆఫ్రికా ఆదిమతెగల ప్రదేశం కనుక, అక్కడ దొరికే రకరకాల పళ్లూ, పంటలూ మెండైన వాటివల్ల ఆహారం తేలిగ్గా దొరికేది; అందుకనే ఆదేశంలో శిశుహత్యలు దాదాపు లేకుండానే పోయినవి. శిశుహత్య ఆచారం లోకంలోని అనేక దేశాల్లో నిన్నమొన్నటి వరకూ కనిపిస్తుంది. మతైకమైన మింగటా మూఢ నమ్మకాలకన్నా, బతికే ఒక్క విధానాన్ని కనుక్కో వాల్సిన అవసరమే శిశు

హత్యలకు కారణమని చెప్పక తప్పదు. యూధనమ్మకాలు కేవలం ఒక ఆత్మ తృప్తిని కల్పించేందుకు మాత్రమే ఉపయోగపడేవి.

ఈ విధంగా జరగటంవల్ల, కొన్నాళ్ళకు సమాజంలో ఆడపిల్లలు తక్కువై పోయారు. కనుక, వారు పక్క తెగల్లోని స్త్రీలకోసం తిరిగి యుద్ధాలు చేయవల సిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని అదుపు జరిపేందుకుగాను స్వజాతి స్త్రీలుగాక, ఇతర జాతి స్త్రీలనే వివాహమాడాలనే కట్టడి చేయవలసి వొచ్చింది. ఇదికొంత కాలం పోగాక, తమజాతిలోని అవివాహిత స్త్రీల సంఖ్య తిరిగి పెరగనారంభిం చినది. అప్పుడు బాల్యవివాహాల అవసరం కలిగింది. సమాజంలోని స్త్రీ పురుషుల సంఖ్య దాదాపు సమానంగా లేనట్టయితే ఈ వివాహసమస్య తీవ్రరూపం దాల్చక తప్పదు.

కొన్ని సమాజాల్లో స్త్రీలకు పురుషులకన్న గొప్పస్థానం వుండేది. ఆసమాజాల్లో పురుషులెక్కువ స్త్రీలు తక్కువ కావటమే—పురుషులు స్త్రీలకు లొంగివుండే పరిస్థితికి పెద్దకారణంగా వుండేది. అలాటి తెగల్లో పురుష శిశు వును దేవతకు బలివ్వటం సాంప్రదాయంగా వుండేది. ఈబలులు ఆహారసమస్యనూ, సెక్సుసమస్యనూ తీర్చేందుకుగానే ఏర్పడినవి. సమాజంలో ఉన్నత స్థానంలో వున్న జాతి, తనవిరుద్ధజాతి బిడ్డను బలిఇప్పించటం జరిగేది.

శిశుహత్య ఒకప్పుడు నేరంగాకూడా వుండేదికాదు. ఎందుకనంటే అంత కన్న గత్యంతరంలేదు; అనాటి పరిస్థితుల్లో అక్కర్లేనిజాతి వ్యక్తులు ఎక్కువ కావటంవల్ల సమాజంలో అశాంతి ప్రబలటం సమస్య స్వరూపం మరింత కఠి నంగా మారటం జరిగేది. పెద్దలు తమ సమస్యలెతీరక చస్తుంటే, ఇక ఈపిల్లలు మరీ భారంకావటం, వారిని పెంచలేని పరిస్థితుల్లో హత్యచేయటం జరిగేది. మరి కొన్ని తెగల్లో ఏదోవొక నిర్ణయమైన రోజున, తెగలోని అన్నికుటుంబాలూ, కుటుంబానికి ఒక్కొబిడ్డ చొప్పున తెచ్చి దేవతకు బలివ్వటం జరిగేది. తెగపెద్ద దీన్ని ఆజ్ఞాపించటం, అందరూదాన్ని శిరసావహించటం జరిగేది.

మరికొన్ని కొత్తనిబంధనల్ని ప్రవేశపెట్టవలసి వొచ్చింది. పిలోక్‌లో నివసించే ఇడాన్ జాతిలో — ఏకుటుంబంలోనూ ముగ్గిరికన్న ఎక్కువమంది పిల్లలుండరాదనే సమాజ శాసనానుసారం, ఆపైన పుట్టిన శిశువులందర్నీ బలిగా ఇవ్వవలసి వుండేది. ఇలాటి పద్ధతే మార్షల్ ద్వీపాల్లోకూడా వుండేది. దీన్ని అతి క్రమించిన వాన్ని సమాజద్రోహుల్లుగా భావించి, శిక్షించటం జరిగేది.

కాప్టిక్ చైనాలోని అడవి నివాసులు—టింగ్ ఛా తెగలో—దాంపత్య జీవితంలోని మొదటి 8 సం. ల లోనూ కలిగిన సంతానాన్ని బలిగాఇచ్చి, జనా

భాను తగ్గించవలసిన కట్టడి వుండేది. ఏకుటుంబంలోనూ ఒక్క ఆడపిల్ల, ఇద్దరు మొగపిల్లలకన్న ఎక్కువ ఉండరాదనే శాసనంకూడా అమలు జరుపబడేది.

మరికొన్ని తెగల్లో మొగపిల్లల్ని బలిచ్చే ఆచారమే వుండేది; ఉదాహరణకు అబిపోన్స్ తెగలో — మొగపిల్లవాడు పెరిగి పెద్దయితే వాడికోక భార్యను కొనివ్వవలసి వుంటుందని వారాపని చేసేవారు. అంటే ఆ తెగలో ఆడపిల్లలు బహుతక్కువ. ఉన్న మొగాళ్లకే చాలినంతమంది లేనప్పుడు కొత్తగా మొగపిల్లలు రావటంవల్ల మరింత సామాజికకల్లోలం బయలుదేరుతుందనే యీశిశుహత్య జరిగేది. ఇదేవిధంగా ఒక్క ఆడపిల్ల వుంటే ఆమెను జాగ్రత్తగా పెంచుతే, ఆమెను అమ్ముటంవల్ల వారి దరిద్రం సగంతీరేది.

లోకం మొత్తంలో జరిగిన శిశుహత్యల్లో మూడింట రెండువాళ్లు పాలినీ ద్వీపాల్లో జరిగినవని చెప్పవచ్చు. అక్కడ నివాసయోగ్యమైన ప్రదేశానికి తగినంత జనాభా కావటమే కారణమని చెప్పాలి. ఏమైనా నేటి దేశదేశాల్లోని ప్రభుత్వాలు శిశుహత్యల్ని అరికట్టినవి. నాగరికతలో శిశుపోషణ ఒకభాగంగా కూడా భావించబడుతోంది.

యీ శిశుహత్యలవల్ల కూడా ఒకప్పుడు ఏర్పడిన బాల్యవివాహాలు ఒక ఆచారంగా అజ్ఞానసమాజాల్లో పాతుకొచ్చినవి. ఏమైనా బాల్యవివాహాలు నేటికీ వున్నా చాలాభాగం తగ్గినవని చెప్పవచ్చు.





# మారకం

రచన :

**మొపాసా**

అనువాదం :

**'శేషబాబు'**

ఆర్రోజుల్లో భార్యాభర్తలమధ్య విడాకుల్ని ఇప్పించటంలో బాస్ అనే న్యాయవాది సుప్రసిద్ధుడు. ఒకనాటి ఉదయాన ఆయన ఆఫీసు తెరవగానే ఒక క్లయింట్ సిద్ధంగావున్నాడు. న్యాయవాది ఆయన్ని లోపలికి ఆహ్వానిస్తూనే "కూర్చోండి" అన్నాడు.

క్లయింట్ కూర్చుంటూనే "విడాకుల సందర్భంలో నాతరఫున వాదించమని కోరేందుకు వొచ్చాను" అన్నాడు.

"చెప్పండి—నేను వింటున్నాను"

"నేను కోర్టులో చిన్న ఉద్యోగం చేస్తున్నవాణ్ణి. నావయస్సు ముప్పైఏడు సంవత్సరాలు....దురదృష్టవశాత్తు నేను వివాహమాడాను...."

"వివాహంలోని దురదృష్టాన్ని గూర్చి విచారపడటానికి మీరొక్కరే కాదు; చాలా మందివున్నారు!"

"ఆసంగతి నాకు తెలుసు. ఆ దురదృష్టవంతులైన ఇతరులమీద నాకు సానుభూతి వుంది. కాని నాగోడు వినేదు. నాభార్యమీద నాకున్న ఫిర్యాదువాలా విచిత్రమైనది. నావివాహంకూడా చాలావిచిత్రమైన పరిస్థితుల్లోనే జరిగింది. ప్రమాదకరమైన అభిప్రాయాలంటే మీకేమన్నా నమ్మకం వుందా?"

"అంటే?"

"కొన్ని అభిప్రాయాలున్నవే అవి మనకు విషతుల్యమని. విషం శరీరానికి ఎంత ప్రమాదకరమో, కొన్ని అభిప్రాయాలు కూడా మనసుకు అంత ప్రమాదకరంగానూ ఉంటవని"

"సరే....అర్థమైందిలెండి"

"అందుకేమీ సందేహంలేదు. కొన్ని అభిప్రాయాలు మనలో ప్రవేశించి, మనసు చిత్రంగా బాధించి, పిచ్చెక్కెట్టుచేసి మెలి వేస్తవి; వాటిని ఆపుకోవటం తెలియకపోతే అవి ఎంత ప్రమాదానికైనా దారితీస్తవి.

ఆత్మకు ఇవి ఒకరకం విషాలనుకోండి. ఏదురదృష్ట వశాన్ ఇలాంటి ఒక్క అభిప్రాయానుసారంగా మనం నడకసాగిస్తే, అదివాక్కుటేదాలు మనను తలక్రిందులు చేసేందుకు ; ఆ అభిప్రాయం మనమీద దండెత్తిందనే సంగతి తెలియకపోవటంవల్ల, అది మనను ఎన్ని వక్రగతుల్లోకి న్నా లాగి, అథఃపాతాళానికి తొక్కేదాకా వొదలదు...."

"అసలు కథ చెప్పండి" అన్నాడు న్యాయవాది. క్లయింట్ చెప్పనారంభించాడు:

. . .

"నేనేదో చిన్న ఉద్యోగం చేసుకునే వాణ్ని. కటికపేదవాణ్ని కాదుకాని, ఆదాయాన్ని ఎంతో పొదుపుగా వాడుకోవాల్సి వచ్చేది. నా అభిరుచుల్ని, ఇతర సరదాలనూ చాలా తగ్గించుకోవాల్సి వచ్చేది. నా యీ వయస్సులో ఇలాటిది కష్టంగానే వుండేది.

వార్తాపత్రికల్లోని ప్రకటనల్ని జాగ్రత్తగా చూడటం నాకో సరదాగా వుండేది. పెళ్లి ప్రకటనల విషయాలు నన్ను ఎక్కువగా ఆకర్షించేవి. దానావిడుగా, వాటంగావున్న పెళ్లి ప్రకటనల్ని నాస్నేహితులకు చెప్పేవాణ్ని. వాళ్ళలో చాలామందికి యీ ప్రకటనల ద్వారానే వివాహాలు జరిగి కూడాను.

ఒకనాడు ఒక ప్రకటన ఇలావుంది: 'ఒక మంచి అందగత్తె. నాగరికతలోనే పెరిగింది. తనతోపాటు 25 లక్షల ప్రాంకుల ఆస్తిని తెస్తుంది. ఒక పెద్దమనిషిని వివాహమాడేందుకు సిద్ధంగావుంది. మధ్యవర్తులు అవసరంలేదు.'

ఆరోజునే నేను ఇద్దరు స్నేహితులతో కలిసి భోజనం చేశాను. మాసంభాషణ ఎలా వివాహాలవైపు మళ్లిందో నాకు జ్ఞాపకంలేదు. మధ్యలో నేను నవ్వుతూ ఆ ఉదయం నేను చూసిన ప్రకటనను గూర్చి చెప్పాను.

"యీ ఆడవాళ్లు ఏమను కుంటారు?" అన్నాడు ఒక స్నేహితుడు.

రెండో స్నేహితుడు, ఇలాటి ప్రకటనల ద్వారా మంచి మంచి సంబంధాలు స్థిరపడిన వని చెపుతూ, ఆ వివరాలు ఇచ్చాడు. ఆతరువాత నాతో ఇలా అన్నాడు: "ఐతే యీ సంబంధాన్ని నువ్వు చూడకూడదా? అదృష్టంవస్తే దారిద్ర్యం తీరుతుందిగా?"

మేము ముగ్గురమూ నవ్వు కున్నాం; ఆతరువాత మేము ఇతర విషయాల్నిగూర్చి మాట్లాడు కున్నాం. ఒక గంట తరువాత నేను ఇంటికి వొచ్చేశాను.

ఆ రాత్రి నాకు పడిపెద్దారం వొచ్చింది. నేను వుండే ఇల్లు పురాతనమైనది కనుక, అక్కడ సౌఖ్యంలేదు. ఆరాత్రంతా పడి బాధతో యమయాతన పడ్డాను. నాజీవితం మీద నాకెంతో అసహ్యమూ, దుఃఖమూ కలిగినవి. జీవితం ఎంతో బాధాకరంగానూ, విసుగ్గానూ తోచింది. అను కున్నాను: ఆపాతికలక్షల ఆస్తి నాకు వుంటే, ఇంత బాధ పడకపోదును కదా!

నాకొంప దాపునమంటూ వుండేది. ఒక వంటమనిషి ఇంటిపనులన్నీ చూస్తూండేది; బ్రహ్మచారిగానే నేను యీ సంవత్సరాలన్నీ గడుపుతున్నాను. ఇంట్లో సరైన ఫర్నిచర్

లేదు పరిచారా—చలిబాధ లేకుండా ఒక అగ్నిగుండం కూడా లేదు. సామానంతా చెల్లాచెదురుగా ఇంటినిండా పడివుండేది.

మొదట్లో నేను నా దీనతనాన్ని గూర్చి, ఒక్క ధనవంతురాలనే దానికి పరిష్కారమని భావించ సాగాను. పడుకున్నాక కాని— ఆమెను గూర్చిన ఆలోచనలు నాకు రాలేదు. ఆ ఆలోచనలతో రాత్రి చాలా సేపటివరకూ నిద్రరాలేదు.

మర్నాటి ఉదయం నిద్రమెలకువ రాగానే తొందర పనిమీద వెంటనే డార్నెటాల్‌కు వెళ్లాలని జ్ఞాపక మొచ్చింది. బైట మంచు దట్టంగా పడుతూనేవుంది. చలికి శరీరం కుంచుకుపోతోంది. ఐనా కూడా నేను బాధపడుతూనే పని మీద వెళ్లిరావాలి.... ఆ పాతిక లక్షలూ వుంటే నాకీ బాధ వుండదు; సౌఖ్యమయ జీవితం అందుబాటులోనే వుంటుంది!

పనిమీదికి తిరిగి ఇంటికి వొచ్చాను. దట్టమైన గచ్చిలాల వాసన, పురాతన వస్తు సామాగ్రి విడుదలచేసే అసహ్యకరమైన వాసన నన్ను ఆవరించింది. ఎంతో చిరాకు కలిగింది. ఇల్లంటేనే అసహ్యం వేసింది.

భోజనంచేసి పడిలోకి వెళ్ళాను. కాని మనస్సు బాగాలేదు. తిరిగి ఆమెను గూర్చి, ఆమె పాతిక లక్షల ఆస్తిని గూర్చి ఆలోచించ సాగాను. ఆమె ఎవరు? ఆమెకు రాసి వివరాల్ని నేనెందుకు కనుక్కో కూడదు?

కాని నేనా పనిని ఎందుకనో వెంటనే చేయలేక పోయాను. రెండు వారాల వరకూ ఒక నిశ్చయానికి రాలేకపోయ్యాను. నాకిష్ట సుఖాలు ఇన్నాళ్ల వలెనే వున్నవి; కాని ఇంతకు పూర్వం ఆ విషయాలు నన్నింతగా మనసుపెట్టి బాధించలేదు. ఇప్పుడు నా దీనతమే నా కెంతో బాధాకరంగావుంది. అంతకన్నా ఎక్కువైన కోర్కె—ఆమెను గూర్చి. ఆమె పాతిక లక్షల ఆస్తిని గూర్చి. ఆలోచనలు మరింతగా పెరగసాగినవి.

ఆమె చరిత్ర వంతనూ ఊహించుకునే వాడ్ని. మనకు కావలసిన వస్తువును గూర్చి —దాని నిజస్వరూపం ఎలాంటిదైనా, మనకు ఎలావుంటే ఇష్టమో, అవిరతంగా ఊహించుకొని తృప్తిపడతాం. అదేవిధంగా ఆమె చాలా చిన్న వయసులోనే వుంటుందని, చాలా అందంగా వుంటుందని నాగరికత ఉట్టిపడుతూంటుందని—వార్తాపత్రిక ద్వారా భర్తకోసం ప్రయత్నించి వుంటుందని, ఆమె మర్యాదస్థుల కుటుంబంలోనే ఐవుంటుందని, కాని జీవితం బాధాకరంగా వుండటంవల్ల తనకొక సహాయకుడు అవసరమై యీ ప్రకటనను చేసివుంటుందని వూహించుకున్నాను.

ఇంత పెద్ద మొత్తం ఒకేసారి వొచ్చిపడుతోందనే విషయం మొదట్లో నన్నింతగా ఆకర్షించలేదు. నా అనుభవంలో ఇలాటి కధల్ని ఎన్నిటినో విన్నాను; ఇలాటి ప్రకటనల్ని అనేకం చూశాను. అదీగాక ఇలాటి వాగ్దానాలు నమ్మదగినవి కావనికూడా నాకు తెలుసు. ఐనప్పటికీ ఆ అంకెల్ని నమ్మటం వల్ల కొంత ఆనందం కలుగుతుంది; కనుక నమ్మినట్టుగానే భావించటం జరుగుతోంది.

ఆమె—బహుశా ఏ పెద్ద కుటుంబంలోని తండ్రికీ, ఇంటిదానికీ పుట్టి, అలాత్తుగా తన

తండ్రినుంచి ఇంత పెద్ద ఆస్తిని పొందివుంటుంది; తన జన్మరహస్యం తెలియని వ్యక్తిని వివాహమాడి, శేషజీవితం సుఖప్రదం చేసుకునేందుకు ప్రయత్నించి వుంటుంది.

ఇదంతా వొట్టిఊహ ఐనప్పటికీ ఎందుకనో నాకొక పిచ్చినమ్మకం ఏర్పడింది. ప్రణయ ఘట్టాల సంగతి నాకంతగా తెలియకపోయినా, ఏదో వూహించి—నా స్నేహితుడి తరఫున రాసినట్లుగా ఒక దరఖాస్తును ఆమెకు పంపుకున్నాను.

ఐదురోజులు గడిచాక నేను పనిచేసుకుంటూండగా ఆమె వొచ్చింది. ఆమె వయస్సు 30. సం. ఉ. కొంచెం దొడ్డుగా, నల్లగా వున్నప్పటికీ ఆకర్షణీయంగానే వుంది. ఆమె నవ్వుతూనే "నేనే....ఆమెను" అని గొణిగింది.

"నాకు బాగా అర్థంకాలేదు"

"మీరు ఎవరికైతే పెళ్ళి దరఖాస్తు పంపుకున్నారో ఆమెనే నేను"

"అలాగా !"

"యీ విషయాలన్నీ వ్యక్తిగతంగానే మాట్లాడుకుందామని వొచ్చాను."

"ఇదేమంచి పద్ధతని నా అభిప్రాయం.... మీకు పెళ్ళాడటం ఇష్టమే నన్నమాట ?" అన్నాను.

"ఔను"

"మీకు కుటుంబంలేదా ?"

ఆమె కాస్త ఆగి, నేలచూపులు చూస్తూ "లేదు. నాతల్లి దండ్రులు చనిపోయ్యారు" అంది.

నాకు ఆశ్చర్యం కలిగింది. కాని ఇదంతా నిజమై వుంటుందని నమ్మేందుకు నాకు ఎట్టి వసేవు పట్టలేదు. వెంటనే యీ నిర్భాగ్యురాలిమీద నాకు ఎంతో దయ, సానుభూతి కలిగినవి. ఆమె ఏమనుకుంటుందోనని వూహ లేకుండానే "ఆస్తిపాస్తులన్నీ మీస్వాధీనంలోనే వున్నవా?" అని అడిగేశాను.

యీసారి ఆమె అనుమానించకుండా వెంటనే జవాబు చెప్పింది. "ఔను"

యీసమయంలో నేను పరీక్షగా ఆమెను చూశాను. ఆమెరూపం నన్ను ఆకర్షించలేకపోయిందని చెప్పే సాహసం నాకు లేదు; కాకపోతే, నేను వూహించుకొన్న అప్సరసంత బాగాలేదు—అంతే! ఇక యీ ఆమెతో కొంత రొమాన్స్ నడపాలనే వుత్సాహం కలిగింది. ఆకర్షణం వూహామాత్రమే కాదనేది నిర్ధారణగా తేలిపోయ్యాక - నా స్నేహితుణ్ణి అడ్డంపెట్టుకొని కొంతనాటకం ఆడి ఆమెను రెచ్చగొట్టాలని నిశ్చయించాను. నా ఆ స్నేహితుడు చాలా విచారంగా వున్నప్పటికీ మంచిమర్యాదలుగల పెద్దమనిషని, మరీ అంత జులాయికాదని చిత్రించాను.

ఆమె ఉత్సాహంతోనే "బాగా చదివేవారంటే నాకెంతో అభిమానం" అంది.

"మీరు ఆయన్ను చూడొచ్చు; కాని ఇప్పుడేకాదు. ఆయన గ్రామాంతరంలో వున్నారు; మూడునాలుగు రోజులకు కాని రారు" అన్నాను.

"అబ్బ ! చెడువార్తగానే వుంది !"

"ఔను—కాను....నీవు వెంటనే ఇంటికి తిరిగి వెళ్ళాలా ?"

"కానేకాదు"

"ఐతే ఇక్కడే వుండు. కులాసాగా కాలం వెళ్ళబుచ్చే విధానం చూస్తాను"

"మీరు చాలా మంచివారండీ!"

"మీరెక్కడున్నా హోటల్లో ఉన్నారా?"

ఆమెచెప్పిన హోటల్ మాహోటల్ కన్నా మంచిది.

"సరే.... యీసాయంత్రం మీగౌరవార్థం ఒకవిందుచేస్తాను. స్వీకరించ గోరుతాను"

ఏదో అనుమానంతో ఒక్కక్షణం ఆమె బాధపడి, "సరేలెండి" అంది.

"నేను ఏడుగంటలకల్లా హోటల్కు వస్తాను"

"అలాగే"

ఆతరువాత గుమ్మందాకా తోడవచ్చి ఆమెను సాగనంపాను.

అన్నప్రకారం ఏడుగంటలకల్లా ఆమె బసచేసిన హోటల్కు వెళ్ళాను. ఆమె ఎంతో అందంగా తయారై నన్ను ఆహ్వానించింది. ఆ దగ్గర్లోవున్న నాకు బాగా పరిచయమున్న వేరేహోటల్కు—ఆమెను తీసుకొనివెళ్ళి అనేక పదార్థాలతో భోజనం ఆర్డర్ చేశాను. ఒక్కగంట గడిచేప్పటికి మా స్నేహం పెరిగింది. ఆమె తన కథను నాకు చెప్పింది.

ఒక పెద్ద మనిషివల్ల యీమె తల్లి, యీమెను కన్నది; యీమె కష్టాల మధ్య పెరిగింది. ఇప్పుడు యీమెకు తల్లిదండ్రుల నుండి పెద్దఆస్తివొచ్చి పడింది. తల్లిదండ్రుల పేరును యీమె చెప్పదలచలేదు.

నేను ఎంత ప్రయత్నించినా, బతిమాలినా, భంగపడినా ఆమె తన తల్లి దండ్రుల పేరును చెప్పలేదు. ఆనగటం వంతకోసమని ఊరుకున్నాను. కానీ ఇదంత ముఖ్యమైన విషయంగా నాకు కనిపించలేదు. పోతే ఆమె ఆస్తిపాస్తుల్ని గూర్చి కదలేశాను. ఆమెకు బాగా జ్ఞాపకమున్నట్లు—ఆమె ఆస్తివివరాలూ, పెట్టుబడులూ, వస్తుం కిద్వుండే మొదలైన వివరాలన్నీ చెప్పింది. యీవ్యవహారాల్ని ఆమె స్వయంగా చూసుకుంటూన్నందుకు నాకు ఆమెలో గొప్ప సమ్మకం కలిగింది. ఎంతో గొప్పవాణ్ణను కున్నాను. ఆమె అంటే నాకెంతో ఇష్టమనే విషయాన్ని స్పష్టీకరించాను.

ఆమె ముఖంలోకూడా ఎంతో ఆనందం కనిపించింది. షాంపైన్ ఆమెకు ఇస్తూ, నేనూ తాగాను. అమత్తుకు నా అభిప్రాయాలు కొన్ని కలగా పులగమయిన వను కుంటాను. వెంటనే నాకో పెద్ద భయం కలిగింది; నేనూ ఆమెకూడా ఏదో వలలోపడి పోతామేమోననే భయం వెంటాడింది. తీరా నేనామెకోసం ప్రయత్నిస్తే, ఆమె చలించక, నాకు లొంగదేమో! నాలోనే ఒక శాంతి అవసరమై—తిరిగి ఆమె ఆస్తిపాస్తుల సంగతి ఎత్తాను. నాస్నేహితుడు యీ విషయాల్లో చాలా పట్టుదల మనిషనీ, వ్యవహారవేత్త కావటం వల్ల వాడు అన్ని విషయాలూ పూర్తిగా తెలుసుకుంటాడనీ అన్నాను.

ఆమె గర్వంతో అంది: "నాకు తెలుసు. దస్తావేజులు వెంట తీసుకొచ్చాను"

"అలాగా! అవన్నీ ఏ హోటల్లో ఉన్నవా?"

"లేదు"

"వాటిని నాకు చూపగలవా?"

"తప్పకుండా"

"ఈ రాత్రి"

"అలాగే"

ఈ వ్యవహారమంతా నాకెంతో ఆనందంగా తోచింది. హోటల్ బిల్లు నేనే ఇచ్చాను. ఇద్దరమూ కలిసి ఆమె ఇంటికి వెళ్ళాము. ఆమె ఆస్తిపాస్తుల పత్రికలన్నీ తెచ్చి నాకు చూపింది. కళ్ళారా చూసిన నేను వాటిని అనుమానించలేదు. ఉన్నట్టుండి ఒకగొప్ప ఆనందోద్రేకం నన్ను ఆవరించింది; ఒక్కసారిగా ఆమెను కావిలించుకుందామనుకున్నాను. అన్నివిధాలా తృప్తి పొందిన వ్యక్తి సంతోషోద్రేకంతోనే కావిలించుకునే విధానంలోనే ఆమెను కావిలించుకుందామనుకున్నాను....నిజానికి ఆమెను కావిలించుకొన్నాను—ఒకసారి, పదిసార్లు....ఆషాంపైన్ తాగిన మత్తులో ఎన్నిసార్లో కూడా జ్ఞాపకంలేదు....ఆమె లొంగిపోయింది.

కాని ఆమె ఏకధారగా ఏడవసాగింది. యీరహస్యాన్ని కాపాడమని ఆమెనన్ను ప్రార్థించింది. నేను వాగ్దానం చేశాను.... యీసమయంలోనే నా మనస్సు మారిపోయింది.

వెంటనే ప్లేటుమార్చాను. నాస్నేహితుడి అపనమ్మక మనఃప్రవృత్తిని అడిపోశాను. ఇంత అవస్థ ఎందుకు పడ్డానంటే వేరే ఆమెకోసమై ఒక స్నేహితుడులేడు; ఆ కాల్పనిక స్నేహితుడు ఏదారిన వెళ్ళాడో ఆదేదారిన విరమించవలసిన అవసరం ఏర్పడింది. ఆ స్నేహితుణ్ణి నేనే—నేను మోసపోయి, ఆమెను మోసంచేసి యీ అవస్థలో ఇరుక్కున్నాను. ఏమైనా ఆమెనువొదిలేస్తే వాళ్ళేకాని—ఆపాతిక లక్షల ఆస్తి! అది నన్నెంతో ఆకర్షించింది. అదీగాక వివాహం చేసుకుందామనుకునే ఆమెను అనుభవించి ఇలా వొదిలెయ్యటం న్యాయమనిపించలేదు; ఆమెమీద ఒకరకం జాలికలిగింది....కాని ఇంత తేలిగ్గాలొంగిపోయిన స్త్రీని వివాహమాడితే, దాంపత్యంలో ఎంతవరకు సుఖం వుంటుందో కూడా ఆలోచించవలసిన విషయమే!

ఆరాత్రల్లా—అవిశ్రాంతంగా ఆలోచించాను. యీ గడ్డు సమస్యతో నేనెలా బైటపడటమాఅని ఎంతో బాధపడ్డాను. కాని తెల్లవారేక నేను నిశ్చయానికి రాగాలిగాను.

పదకొండింటికల్లా ఠక్కుగా తయారై ఆమెబసచేసిన హోటల్ కు వెళ్ళాను. నన్ను చూడగానే ఆమె నేలచూపులతో ఎంతో సిగ్గుపడింది.

"మనంచేసినతప్పును సరిదిద్దుకునేందుకు ఒకేఒక్క మార్గంవుంది; వివాహమాడుదాం" అన్నాను.

ఆమెతన అంగీకారాన్ని ఇచ్చింది.

నేనామెను వివాహమాడాను. ఆరేళ్ళు స్వప్నంగానే గడిచినవి. నేను నా పాత గుమస్తా ఉద్యోగాన్ని వొదిలేసి వ్యాపారం చేయసాగాను. నిజానికి నాభార్యలో ఏలోపమూ కనిపించలేదు.

ఆతరువాత ఆమె అప్పుడప్పుడు దూర ప్రదేశాలకు వెళ్ళి రావటాన్ని గమనించాను. యీ వెళ్ళటం అనేది ఒకవారంలో మంగళవారమైతే, ఇంకో వారంలో బుధవారంనాడు జరుగుతూండేది. ఇందులో ఏదో పెద్ద మోసం వుందని, ఆమెను అనుసరించాను.

అది మంగళవారం. ఒంటిగంటకు ఆమె కాలినడకనే రిపబ్లిక్ వీధిగుండా వెళ్ళసాగింది. సందుగొందులూ తిరుగుతూ బేకర్స్ట్రీట్ దాటింది. అప్పటినుంచే ఆమెలో పెద్దభయాన్ని నేను గమనించాను. మాటిమాటికీ అటూఇటూ చూడటం, చీటికీ దానికి భయపడటం, తనకు ఎదురయే ప్రతి వ్యక్తినీ ఏకీకగా చూడటం—ఇదంతా నాకు అగమ్యగోచరంగావుంది.

బొగ్గుగనిలో పనిచేసేవాడి వేషంవేసుకున్నందువల్ల నన్నామె గుర్తించలేదు. చివరకు ఎడంబేండమీద వీధిలోకి జొరబడింది. ఒంటిగంటా పదిహైదు నిమిషాల ఒడిలో ఆమె రంగుమొగులు దిగులాటని నేను ఊహిస్తున్నాను.

ఒక పెద్ద పెట్టెదగ్గర కూర్చొని గమనిస్తున్నాను. పెద్దకూత—ఒకగుంపు ప్రయాణీకులు. ఆమె గాబరాగా లేచింది. అటూ ఇటూ తిరుగులాడింది. ఒక కర్రకునితో వున్న మూడేళ్ల పిల్లను దగ్గరికి తీసుకొని ప్రేమతో లాలించుకుంది. ఆ తరువాత ఇంకోవైపుతిరిగి ఓకవర్ప్రదగ్గరవున్న అంతకన్నా చిన్నబిడ్డను లాలించుకుంది; యీ బిడ్డ మొగవాడో, ఆడదోకూడా నాకు తెలియలేదు. ఆతరువాత వారంతా కలిసి క్వీన్స్ రోడ్డు వైపు వెళ్ళారు.

ఎంతో బాధతో ఇంటికి వచ్చాను; ఏదో ఆలోచిస్తున్నాను కాని, సరిగ్గా వూహకు చిక్కని విషయమల్లేనే వుంది. ఆమె లోపలికి వచ్చినప్పుడు "ఆపిల్లలు ఎవరూ?" అన్నాను.

"ఏ పిల్లలు?" అందామె మొహం చిట్లించి.

"ఆ రే....స్టేషన్‌లో కలుసుకున్నావే ఆపిల్లలు"

ఆమె ఒక్క అరుపు అరిచి మూర్ఛపోయింది. తెలివి వచ్చాక ఆమె ఏడుస్తూనే తనకు నలుగురు పిల్లలని చెప్పుకుంది. ఇద్దరు కూతుళ్ళు మంగళవారంనాడూ, ఇద్దరు కొడుకులూ బుధవారంనాడూ తీసుకురాబడుతూంటారు.

ఇదీ అసలు వ్యవహారం! ఎంతకలకాంపు! ఆమె యీ అభిసారికలకు ఇదే మూలాధారం! నలుగురు తండ్రులలాలూకు ఆశ్రయిస్తుంటుంది!....నన్ను ఇప్పుడేంచేయమంటారు?"

"అందులో మీ పిల్లలెవరో గుర్తించగలరా?" అన్నాడు న్యాయవాది.




# వీర్యకణం

మల మూత్రాలు వలెనే వీర్యం బహిర్గతమౌతుందనీ, అది శరీరానికి ఉపయోగకారి కాదు కనుక, శరీరం దాన్ని విడిచేస్తుందనీ కొంతమంది పురుషులు నమ్ముతారు. కాని ఇది కేవలం పొరపాటు. మలమూత్రాలువలె వీర్యం నిరుపయోగకరమైనది కాదు; వాటిలాగే అది బహిర్గతం అయి తీరాలనే అవసరమూ లేదు; అలా కాకపోవటంవల్ల శరీరానికి కీడు వున్నదనే నమ్మకంలో నిజమేమీ లేదు. ఏదో తెలిసీ తెలియని కొన్ని పిచ్చినమ్మకాలు వుండటంవల్లా; తెలుసుకుందామనే కుతూహలం వున్నప్పటికీ సిగ్గుపడి అందుకు ప్రయత్నించక పోవటంవల్లా హానికరమైన కొన్ని అభిప్రాయాలు కలగటం, వాటినే నమ్మటం జరుగుతోంది. ఉదాహరణకు వీర్యం బహిర్గతం కాకపోతే ఆరోగ్యానికి కీడని భావించి వ్యభిచారాన్ని సాగించేవారు ఉన్నారు; హస్తప్రయోగాది దురభ్యాసాలకు అలవాటైన వారందరికీ దాదాపు ఇలాంటి నమ్మకాలే ఉన్నవి. నిజం ఏమిటంటే— బహిర్గతం కాని వీర్యం తిరిగి రక్తప్రవాహంలో కలిసిపోయి, ఆరోగ్యాన్ని బాగుచేస్తుంది. అందుకనే బ్రహ్మచర్యాన్ని అవలంబించేవారు బలంగా, ధృఢంగా ఉండటం. (యోగాభిప్రాయానికి మొదటి సప్లిమెంట్).


వీర్యం అనబడేది— పురుషునిలోని కామోద్రేకం మిన్నుముట్టి నప్పుడు పురుషాంగంనుంచి ప్రవహిస్తుంది. కాని ఇందులో అన్నీ వీర్యకణాలే ఉండవు. సెక్సుకు సంబంధించిన అనేక గ్రంధులనుంచి విడుదలైన ద్రవపదార్థంలో యీ కణాలు ఉంటవి. వీర్యకణాలు మాత్రం ఒక్క బీజాల్లోనే తయారౌతవి. అచుట్టు పక్కలున్న గ్రంధులు— ప్రోస్టేట్ గ్రంథి మొదలైనవి— విడుదలచేసే ఇతర ద్రవాలతో కూడి బహిర్గతమౌతుంది.

ఒక్క మానవ వీర్యకణాన్ని 1800 రెట్లు పెద్దదిచేసి చూసినట్లయితే యీ కింది బొమ్మలోవలె వుంటుంది. మొదటిది పక్క భాగంలో (Side view) ఎలా


పుంవేపి చూపిస్తోంది. రెండోది ముందు భాగాన్ని (Front view) ఎలా ఉంటేది చూపిస్తోంది. ప్రతి వీర్య కణానికీ మూడు ముఖ్య భాగాలు ఉన్నవి. అవి a-తల, b-దేహం, c-తోక. ఇవి శరీరం నుంచి విడుదలౌ గానే ఆటంకాలేవీ లేకుండా ముందుకు సాగుతవి. పాములాగే మెలికలు తిరిగేందుకు తోక భాగం ఉపయోగ పడుతుంది. తల భాగంలో 24 జతల క్రోమోజోములుంటవి. వీర్యకణం 8 నిముషాలకు ఒక్క అంగుళం వేగంతో కదల గలుగు తుంది. యోనిలో శరీరం నుంచి విడుదలైన కొన్ని గంటల వరకే బ్రతికివుంటుంది. గుడ్డును చేరే దగ్గర తోక ఉపయోగపడు తుంది. వీర్యకణం గుడ్డులోకి ప్రవేశించగానే తోక తెగిపోతుంది. (మా॥అభిసారిక రెండో సప్లిమెంట్)




ఇక ఇతర జంతువులలోని వీర్యకణాల్ని పరిశీలిద్దాం.



ఈ పై బొమ్మల్లో ఏడు జాతుల సజీవ వీర్యకణాలు చాలా పెద్దవిగా చేసి చూపబడినవి. మానవ వీర్యకణాలకూ, వీటికీ భేదాన్ని కనుక్కోవటం చాలా కష్టం. ఒక్క మైక్రోస్కోపు సహాయంతోనే గాక, విశేషానుభవం కూడా అవసరం.




ఇలాగే ఇతర జంతువుల జాతుల వీర్యకణాలు ఈ పక్క బొమ్మల్లో చూపించబడినవి.

1. పక్షి జాతుల వీర్యకణాలు.
2. వానపాము లేక ఎర జాతుల కీటకి.
3. సాగర రొయ్య జాతుల వీర్యకణం.
4. కీటకం జాతుల వీర్యకణాలు.
5. గినియా పంది వీర్యకణం.
6. మానవ వీర్యకణం.
7. ఎలుక వీర్యకణం.

వీర్యకణాల కదలికకు అతి ముఖ్యమైనది తోక భాగం; ఇది అన్నిటా గమనించదగ్గ విశేషము.

తలభాగం చదునుగా చొరుచుకొని పోయేందుకు వీలుగా వుంటుంది. ఇది అంగుళంలో 6,00 వంతు వుంటుంది. ఒక్కోసారి విడుదలయ్యే వీర్యంలో కొన్ని లక్షల సజీవకణాలు వుంటవి. కాని ఒక్కటే చాలు గర్భాన్ని ఇచ్చేందుకు! మిగతావి వ్యర్థంపోవలసిందే! ఏజాతికి చెందినవీర్యకణం ఆజాతినే సృష్టించ గలుగుతుంది కాని, ఇంకోజాతిని ఇవ్వలేదు.


వీర్యకణాలు అతిశక్తి వంతమైనవి. గర్భంపోస్తుంటేమో నశోధయంతో, స్ఖలనం పైటనే చేసినప్పటికీ, ఏదోవిధంగా చొరుచుకొన్న వీర్యకణంవల్ల గర్భం ఏర్పడిన కేసులున్నవి. కన్యాత్వం భంగం కాకుండా, స్త్రీ రహస్యాంగం పైనే పురుషరహస్యాంగం కలిగించిన రాపిడిలో విడుదలైన వీర్యంలోని ఒకే ఒక్క కణం—కన్నెపొర చెదకుండానే స్త్రీకి గర్భాన్ని ఇచ్చిన కేసులుకూడా ఉన్నవి.

ఎంతకాలంవరకూ వీర్యకణాలు సజీవంగా ఉండగలవనే విషయం పరిసరాల మీద ఆధారపడి వుంటుంది. హానికరమైన రసాయనిక పదార్థాలనుంచి దూరంగా వున్నట్టయితే, వీర్యకణాలజీవం, శీతోష్ణాలమీద ఎక్కువగా ఆధారపడివుంటుంది.

శరీరంనుంచి విడుదలయాక మామూలు ఉష్ణంలో 48 గం. లా అంతకుపైగా కూడా సజీవంగావున్న వీర్యకణాలు లేకపోలేదు. అతిశీతల ప్రదేశంలో కొన్ని రోజులవరకూ వీర్యకణాల్ని సజీవంగా ఉంచవచ్చు. శీతలం వీర్యకణాల కదలికను తాత్కాలికంగా స్తంభింపజేస్తుంది. కొద్ది వెచ్చచేయగానే అవి తిరిగి కదల నారంభిస్తవి. ఐతే యీ సమయంలో అవి వెంటనే ఉపయోగపడకపోతే నిర్గత జీవులవుతవి.

ప్రథమరతిలో కన్న ద్వితీయ రతిలో తక్కువ వీర్యకణాలు విడుదలవటం సామాన్యంగా జరిగేది. కాని ఒక్కొక్కప్పుడు ఇతర గ్రంథులు విడుదలచేసే అనేక ద్రవాల్నిబట్టి, యీఎక్కువ తక్కువలు ఏర్పడుతుంటవి. ఒకసారి పూర్తిగా స్ఖలించినట్టయితే, తిరిగి వీర్యకణాలతో వీర్యస్థానం నిండేందుకు 24 గం. ల కనీసకాలం అవసరమౌతుంది. రతులమధ్య చాలాతక్కువకాలమే ఉన్నట్టయితే, వీర్యం పలచబడటమేగాక, అందులోని సజీవకణాలసంఖ్య క్షీణించటంకూడా జరుగుతుంది. అంతేగాక రతుల సంఖ్య పెరిగే కొద్దీ—తగినంతకాలంయూపన లేనట్టయితే—వీర్యకణాలశక్తికూడా నశించిపోతుంటుంది. కనుక మితమైన రతిలేనట్టయితే వీర్యకణాలు పక్వం కాకముందే విడుదలకావటం, అవి శక్తిహీనమై పనికి రాకుండా పోవటం జరుగుతుంది.

స్త్రీరహస్యాంగ భాగంలోకన్న, స్త్రీగర్భ కంఠంలోనూ, గర్భంలోనూ వీర్యకణాలు ఎక్కువకాలం వరకూ సజీవంగా ఉండగలవు. స్త్రీరహస్యాంగ భాగంలోని రసాయనిక పదార్థాలు శక్తిహీనమైన వీర్యకణాల్ని చంపివేయ గలుగుతవి. ఇదేవిధంగా స్త్రీ గర్భకంఠం దగ్గర విడుదలయే రసాయనిక పదార్థాలు వీర్యకణాల్ని ఆకర్షించి వాటిని ఎక్కువ కాలంవరకూ — దాదాపు 24 గం. వరకూ—సజీవంగా ఉంచ గలుగుతవి. (చూ: అభిసారిక రెండో సప్లిమెంట్) మైక్రాస్కోప్ కింద వీర్యకణాల్ని చూడనారంభించిన మొదటి రోజుల్లో శాస్త్రజ్ఞులకు విపరీతాభిప్రాయాలుండేవి. ఉదాహరణకు యీ పక్కబొమ్మలోవలె వీర్యకణంలో మానవాకారం ఇమిడి ఉండేదనీ, గర్భకోశంలోని ఆహారం తీసుకుంటూ ఆ ఆకారం పెరిగి పెద్దదవుతుందనీ వారనుకునేవారు. ఒక్క వీర్యకణమే గర్భం ఇవ్వగలిగినప్పుడు మిగతావన్ని



కేవలం వృద్ధాప్యతవల్లనే నిర్ధారణగా చెప్పలేము. యీ మగతా ప్రపంచంతా ఏమౌతుంది ? ఇది స్త్రీ ఆరోగ్యానికి హానికరమైనదా ? దీనిలో కొంతభాగం స్త్రీ రహస్యాంగంనుంచి బహిర్గతమైనప్పటికీ, మరికొంతభాగం స్త్రీ రహస్యాంగాన్ని కొన్నిగంటలవరకూ అంటిపెట్టుకొనే వుంటుంది. అట్లా రహస్యాంగ ముఖద్వారంలో నిలిచిపోయ్యే వీర్యకణాలు అక్కడి రసాయనిక పదార్థాల తాకిడికి నిగతేల్చుకొని కదలిక లేకుండానే వుంటవి. యీ వీర్యంలోని రసాయనికపదార్థాలు, స్త్రీ రహస్యాంగంలోని mucus membrane ద్వారా, స్త్రీ శరీరంలోకి వెళ్లుతవి. యీ రసాయనిక పదార్థాలు స్త్రీ ఆరోగ్యానికి హానిచేయవు సరికదా ఆమె శరీర నిర్మాణానికి విశేషంగా సహాయపడుతవి. కొత్తకోడలు పెళ్లికూతురిలో కాపరం మొదలైన కొత్తరోజుల్లో సామాన్యంగా మనంచూసే వికాసానికి ఇదే కారణం కావొచ్చు.

ఇదేపద్ధతి మగతా జంతుజాలంలోకూడా జరుగుతుంది. స్త్రీకి బిడ్డను కనవలసిన బాధ్యత వుండటంవలన, ఆమె శరీరానికి పురుషునికన్న ఎక్కువ రసాయనిక పదార్థాల అవసరంవుంది. అది పురుషునినుంచే రతిలో తీసుకోవటం జరుగుతోంది.

పురుషుని శరీర నిర్మాణంలో నీరుడూ, వీర్యమూకూడా ఒకేముఖద్వారం గుండా బహిర్గతమౌతవి. వీర్యంవొచ్చేదారిలోనే బ్లాడర్‌నుంచి వొచ్చేదారికూడా కలుస్తుంది. (మా అభిసారిక సెప్టెంబర్ సంచిక) ఐతే, వీర్యమూ, నీరుడూ కూడా ఒకేసారి ఎందుకు విడుదల కావనే సందేహం కలగవొచ్చు.

నరాలూ, కండరాలూ అమర్చబడ్డ విధానంవల్ల ఆ రెండూ కలవవు. వీర్యస్థానాలు వీర్యాన్ని విడుదల చేసేందుకు సిద్ధంకాగానే, బ్లాడర్ దగ్గర కండరాలు వాటంతటవే మూసుకుపోయి, నీరుడు రాకుండా ఆపేస్తవి. వీర్యం విడుదల అవగానే, పురుషుడు నీరుడు వొదిలేందుకు త్వరపడటానికి కారణం ఇదే!





# వేదాంతి

రచన: దాసరి సుబ్రహ్మణ్యం.

రంగారావు అంత రసహీనంగా, నీరసంగా బతుకును సాగించడం, అతడి స్నేహితులకు ఏమాత్రం సహించలేదు. చాలామంది చాలావిధాల చెప్పి చూశారు; ప్రయత్నించికూడా చూశారు. ఏమైనా అతడు గృహస్థాశ్రమం స్వీకరించడానికి మాత్రం అంగీకరించలేదు.

పైపైమాటల్నీ, స్నేహితుల తోటి ప్రవర్తననీ, స్త్రీలదగ్గిర అతడిపట్టీ పట్టనట్టు తిరుగుధోరణినీ, అతడి వేషంగా, నటనగా అవతలపెట్టి, అసలైన రంగారావును, ఆ ముసుగు వెనకవున్న రంగారావును చూసేట్టయితే, అతడి తీరని కోరికల్నీ, భావనాశక్తినీ, వూహల్నీ, కలల్నీ అన్నిటినీ స్త్రీమీద కేంద్రీకరించి, స్త్రీలనిగురించే ఆలోచిస్తూ, బాధపడుతూ వుంటూండేవాడంలో ఏమాత్రం అతిశయోక్తి లేకపోగా, బహుశా యిది అతడి మానసిక పరిస్థితిని తక్కువ అంచనా వేయడమే కావొచ్చు.

అతడి ఆశలూ, ఆదర్శాలూ, మూర్తీభవించిన స్త్రీమూర్తి యీలోకంలో — కనీసం యీ శతాబ్దంలో దొరకడం అసంభవం అని అతడికి తెలిసి వచ్చేప్పటికి వయసు ముప్ఫై ఆరు నిండి ముప్ఫైఏడులోకి దొర్లిపోయింది.

తన గతజీవితాన్ని, విహ్వలంగా తెచ్చుకున్న రోజుల్ని, అన్ని ఆశలూ, అందచందాలూ ఒకే స్త్రీమూర్తిలో మూర్తీభవించి వుండాలన్న ఆకాంక్షతో, తనుచేతులారా జారవిడిచిన అవకాశాల్ని — అన్నిటినీ అతడు ఆ రోజున, తనవయసు ముప్ఫై ఏడుసంవత్సరాలని తెలిసిన రోజున సింహావలోకనం చేసుకున్నాడు.

తన ఆదర్శకాంతకు వుండవలసిన సౌందర్యం, అతడికి జానకిలో కనబడింది. కాని తెలివితేటలూ, హుందాతనం — అవన్నీ ఆమెలో లేవు. అవి కాలంచే సరోజనీ, సరస్వతీ, లలితా...

రంగారావు ఆఫీసులో పని చేసేప్పుడూ, ఆఫీసరుతో మాట్లాడేప్పుడూ,

స్నేహితులతో కలిసి తిరిగేస్తూ—ఒక్కమాటలో చెప్పాలివున్న కాలాన్నంతా యిలాంటి ఆలోచనలతోనే గడిపాడు. నిద్రావస్థలోకూడా ఆవే కలలు అతణ్ని సుళ్ళు తిప్పుకోకుండా ముంచెత్తేవి. కాని వాటిల్లోమాత్రం అతడికి తన ఆదర్శస్త్రీ ప్రత్యక్షమయ్యేది. జానకి, సరోజిని, సత్యవతి, లలితా—అందరూ భిన్నవ్యక్తిత్వాల్ని రూపాల్ని కోల్పోయి, మరోపేరుతో మరోరూపంతో కనబడేవారు. తన ఆదర్శస్త్రీ కనబడినట్టే, ఆకలా ఆశయాలా ఫలించినట్టే రంగారావు తన్మయతతో ఉక్కిరి బిక్కిరై, ఉక్కిరిపడి లేచేవాడు. కలలోని మాధుర్యం పోయి, యదార్థ ప్రపంచంలోని నగ్నసత్యం తిరిగి అతణ్ని ఆలోచనల్లోకీ నిరాశలోకీ నెట్టేది.

తనయింతకాలం కలల్లో బతికానని, ఆనందవాలకేసి అర్రులు చాచానని గ్రహించేప్పటికి—అతణ్ని మరో విషాదం, నిస్పృహా చుట్టుముట్టేసె.

జానకి వివాహమైంది; యిద్దరు బిడ్డలతల్లి. సరోజిని సంవత్సరంనుంచి భర్తతో కాపురం చేస్తోంది. సత్యవతి ఎక్కడున్నదో అంతే లేదు. లలిత పెళ్ళిసంబంధం నిశ్చయమై పోయింది.

వాళ్ళల్లో ఏవొకర్నయినా తను ఏమాత్రం ప్రయత్నించివున్నా, భార్యగా పొందగలిగేవాణ్ణన్నసత్యం రంగారావును నిలువునా కుంగదీసింది. అనేక దినాలు, పగలూ—రాత్రనక అతడు పోగొట్టుకున్న యీ అవకా

శాల్ని గురించి ఎంతో బాధ పడ్డాడు. తనను తానుగా మందలించుకున్నాడు; తననుతానై తిట్టుకున్నాడు; దూషించుకున్నాడు.

పుట్టిపెరిగిన వూళ్ళో ఉద్యోగం చేయడం, ఆ పరిసరాల్లో, తనకోరి తెచ్చుకున్న నిరాశలమధ్య బతకడం రంగారావుకు భరించరానిదిగా తోచింది. తపస్సు చేసుకొందుకు హిమాలయ ప్రాంతాలకు వెళ్ళిపోవాలని, జీవిత కాలమంతా బ్రహ్మచారిగా గడపాలని, అతడికి మధ్య మధ్య ఆలోచనలు కలిగినా—ఏదో యింగిత జ్ఞానం, అంతా నశించిపోలేదని, అతడికీ, ఆనందానికీ యింకా స్థానం వున్నదని హెచ్చరించి మేల్కొల్పినట్టు తోచేది. అవకాశము లోనే అతడు పుట్టిపెరిగిన వూళ్ళోని గుమస్తాగిరీకి రాజీనామాయిచ్చి, మద్రాసులో బ్యాంకు గుమస్తాగిరీ సంపాయించాడు.

మద్రాసు జీవితం అతడికి బాధాకరంగానే తోచింది. అంత మహాపట్టణంలో తనో అనామకవ్యక్తిగా బతికేవలసి రావడం, నిజంగా నిస్పృహానే కలిగించింది. తన పంచకట్టూ, లాల్చీ, వుంగరాల జుట్టూ, ఆమహాపట్టణంలో ఎవరికీ ప్రత్యేకంగా గాని, వింతగా గాని కనబడినట్టే లేదు. అదే తన వూళ్ళో, తానెన్ని మేలిముసుగుల్ని, కిటికీ రెక్కల్ని, బండ్ల తెరల్ని తొలగింప చేసేదో అతడికి తెలుసు!

బ్యాంకులో తనతోపాటు పనిచేసే ముగ్గురు టైపిస్టు అమ్మాయిలలో

ఏ ఒక్కతే తనను పలకరించడమంటూ జరగలేదు కదా, ఆఖరికి కన్నెత్తి కూడా చూసినట్టులేదు. రోజూ తనతో పాటు ట్రాంవెక్కే ప్యారిస్‌లోని గే ఆ పెద్దకళ్ళ ఎర్ర పిల్లగాని, హాండీ బజారులో తనరూము ఎదురుగా ఒంటరి జీవితం గడుపుతున్న మళయాళీ అమ్మాయిగాని, టీటీలో ప్రతి ఆదివారం మాకనబడే ఆ తెలుగు పిల్లల మందలో, ఏ ఒక్క పిల్లగాని తనను చూసినట్టే లేదు. అందరూ ప్యాంట్స్‌లో జార్చి బర్డ్ షాక్‌ల అతంకో, కొంతమంది కోలాటే సుద్దపిలకల వంకా, స్నోమీద పాదరు కిందకనబడే మొహాల వంకా చూస్తున్నట్టే తోచేది; మెచ్చుకున్నట్టే కనబడేది.

రంగారావుకు తన అందంమీదా, ఆకర్షణ శక్తి మీదా అనుమానం మీద అనుమానం కలిగి, ఆఖరిదాకా, తను అజన్మ బ్రహ్మచారిగా కాలం వెళ్ళబోయవలసిందే అన్న నిస్పృహతో— అక్కడే, అమ్స్ట్రాములోనే బలంగా కలిగి, పెరిగి పెద్దదై వ్రాపేలు సంపేసుకుంది. స్త్రీలమీద నిరాదరణా, జీవితం అంటే అసహ్యం, అతన్ని క్రమ క్రమంగా వశపరుచుకుని లొంగదీసుకున్నాయి.

గర్వం పెరగడాన్ని తోటి సుహృత్తులా, సుఖం మాయడాన్ని పక్కింటి వాళ్ళు, తోడుకు ఓపక్కగా వదల వలసిన అవసరాన్ని రక్షావాక్యా, పోలీ సులా అదుపులోనే అతడిని చెప్పి, మందలించవలసిన అవసరం కలిగింది.

ప్రేమలేని జీవితమైన నిస్పృహ యీ ప్రపంచం ఓకలసీ, జీవితపు అర్ధంతాలం ఓగుప్పెడుమట్టి, ఓచేరెడు బూడిదా అన్న భావాలూ, నాస్తిక రూపాలు కూడా, రంగారావులో క్రమ క్రమంగా నిలదొక్కుకుని, గూడుకట్టుకున్నాయి.

ఇంగ్లండులో వున్న ప్రవేశంతో, తెలుగు ప్రబంధాలు చదివిన జ్ఞానంతో అతడు ఓకొత్త ధోరణిలో కవిత్వం చెప్ప నారంభించాడు; కథలు రాయ మొదలు పెట్టాడు.

ఇంగ్లండులో యిద్దరు ముగ్గురు మిథ్యా కవుల భావాలని, పోతులూరి వీరబ్రహ్మం గారి కాలజ్ఞానంతో, వేదాంతంతో కలిపి గుండగొట్టి, ఓనూతనపద్ధతితో విశిష్టతతో రంగారావు కవిత్వం రాశాడు. అతడు కథల్లో-ఆంధ్ర కారంలో అనంత జన ప్రవాహం కనబడుతూండటం, మొదటికొంత—రెండోకొంత — మూడోకొంతలు మాట్లాడడం, కొంతలు కొంతలే కొంతలు విసుక్కొని గోతుల్లోపడిపోవడం—అంతా నూతనప్రాయంగా, కళాత్మకంగా రాసేవాడు.

పద్నాల్గం ఓ ఆరునెలం పోలాన గడిచిపోయి మెస్సుకుని లోకం ప్రవేశించే వరకు, రంగారావు జీవితం యిదే రకంగా నడిచింది; కవిత్వం కథలూ కూడా అదే ధోరణిలో నడిచాయి.

పద్యాలాలోవ్ని చూడగానే, రంగారావులో ఓనూతన జీవి, తను నిరాశతో నిస్పృహతో గొంతు నులిమి చాలేయు

దలుచుకున్న తనలోని జవసత్వాలు వున్న మానవుడు యిట్టే బయటపడ్డాడు.

స్నేహంతో వుత్సాహంగా ఆ బాల్య మిత్రులు మాట్లాడుకున్నారు. ముప్పై నాలుగేళ్ళ వయసులో తను ప్రేమించి వివాహం చేసుకోబోతున్నానని పద్మనాభం చెప్పినప్పుడు, రంగారావులో నిజంగానే ఆశా, జీవితంలోని అందం ఆనందం కదిలినట్టయింది.

"నువ్వు రాసేవి చదువుతూనే వున్నాను. జీవితంమీద అంత నిరాశ పనికిరాదు." పద్మనాభం యీమాటల్ని సూటిగా అన్నప్పుడు, రంగారావు జవాబుకోసం తడుముకున్నాడు.

"జీవితంమీద అంతనిరాశ నీకెందుక్కలుగుతోందో కారణం కానడం లేదు." మళ్ళీ పద్మనాభమే ప్రశ్నించాడు. రంగారావు మాటలు మింగుతూనే జవాబిచ్చాడు.

"నిరాశకే మరో పేరు జీవితం. గుప్పెడుమట్టి! చేరెడు బూడిద" పద్మనాభం ఆతడివంక ఆశ్చర్యంగా చూశాడు. సరిగా యీమాటలు, కొత్తరాగి కోటనుంచి లోగడ విన్నట్టు అతడికి గుర్తొచ్చింది.

"కంటిమల్లయపల్లె; పేరయ్యగారి పేర్లు నీకు తెలుసు ననుకుంటాను. ఆ పేర్లు మన ప్రాంతాల్లో వినిపిస్తుంటాయ్. మరి మధ్యమధ్య నీకవిత్వంలో యింగ్లీషు మాటలూ, ఆకవుల పేర్లూ ఎందుకు వుపయోగిస్తావో కారణం కావడంలేదు."

రంగారావు కొనిమిషం ఆలోచిస్తూ వుండిపోయాడు. తరవాత గొంతుసవరించుకుంటూ—"మన తెలుగులోనే కాదు, యింగ్లీషులో కూడా జీవితమంటే విషాదమని చెప్పినవాళ్ళున్నారు. గొప్ప కవులూ తత్వవేత్తలూ,..." పద్మనాభం ముఖం చిట్లించడం మానీ రంగారావు అంతటితో ఆగిపోయాడు.

"అపాటిదానికి మనం యింగ్లీషు చదవనవసరంలేదు. వీరబ్రహ్మంగారినీ పెద్దయ్యగారినీ క్షుణ్ణంగా చదివితే సరిపోతుంది. యింతకీ—నీకు జీవితంమీద—యింతనిరాశ ఎందుకు కలిగింది?"

రంగారావు జవాబు చెప్పలేదు. పద్మనాభం ఐదారునిమిషాలు అతడి మొహంవంకా, గదిలోని అన్నివస్తువులవంకా చూస్తూ వుండిపోయాడు. చాలా సేపటి పడిన తరవాత, మళ్ళీ కనబడతానని చెప్పి, వెళ్ళేముందు—"నీకు నా కాబోయేభార్య స్నేహితురాలితో పరిచయం చేస్తాను. రేపు సాయంత్రం ఆరుగంటలకు తయారుగా వుండు." అన్నప్పుడు, రంగారావులో చిన్న ఆశ మిణుగురుపురుగులా మెరిసినట్టయింది.

పుష్పతో రంగారావు పరిచయం, గాఢ స్నేహంగా, ఆత్మీయంగా మారడానికి ఎక్కువ కాలం పట్టలేదు. 'యీయన నా బాల్య స్నేహితుడు రంగారావు' అని పుష్పకు పరిచయం చేయడంతో తనపని పూర్తయినట్టుగా పద్మనాభం పక్కకు తప్పుకున్నాడు.

దలంచుకున్న తనలోని జవసత్వాలు వున్న మానవుడు యిట్టే బయటపడ్డాడు.

[illegible] పూర్వాహ్ణంగా [illegible] మిత్రులు మాట్లాడుకున్నారు. ముప్ఫై నాలుగేళ్ళ వయసులో తను ప్రేమించి వివాహం చేసుకోబోతున్నానని పద్మనాభం చెప్పినప్పుడు, రంగారావులో నిజంగానే ఆశా, జీవితంలోని అందం ఆనందం కదిలినట్టయింది.

"నువ్వు రాసేది చదువుతూనే వున్నాను. జీవితంమీద అంత నిరాశ పనికిరాదు." పద్మనాభం యీమాటల్ని నూటిగా అన్నప్పుడు, రంగారావు జవాబుకోసం తడుముకున్నాడు.

"జీవితంమీద అంతనిరాశ నీకెం దుక్కలుగుతోందో నాకర్థం కావడం లేదు." మళ్ళీ పద్మనాభమే ప్రశ్నించాడు. రంగారావు మాటలు మింగుతూనే జవాబిచ్చాడు.

"నిరాశే మరో పేరు జీవితం. గుప్పెడుమట్టి! చేరెడు బూడిద" పద్మనాభం ఆతడివంక ఆశ్చర్యంగా చూశాడు. సరిగా యీమాటలు, ఓ వైరాగి నోటినుంచి లోగడ విన్నట్టు అతడికి గుర్తొచ్చింది.

"కందిమల్లయపల్లె; పేరయ్యగారి పేర్లు నీకు తెలుసు ననుకుంటాను. ఆ పేర్లు మనప్రాంతాల్లో వినేవుంటావ్. మరి మధ్యమధ్య నీకవిత్వంలో యింగ్లీషు మాటలూ, ఆకవుల పేర్లూ ఎందుకు వుపయోగిస్తావో నాకర్థం కావడంలేదు."

రంగారావు ఓనిమిషం ఆలోచిస్తూ వుండిపోయాడు. తరవాత గొంతుసవరించుకుంటూ— "మన తెలుగులోనే కాదు, యింగ్లీషులోకూడా జీవితమంటే విషాదమని చెప్పినవాళ్ళువున్నారు. గొప్ప కవులూ తత్వవేత్తలూ, ..." పద్మనాభం ముఖం చిట్లించడం చూసి రంగారావు అంతటితో ఆగిపోయాడు.

"ఆపాటివాడికి మనం యింగ్లీషు చదవనవసరంలేదు. వీరబ్రహ్మంగారినీ సిద్దయ్యగారినీ క్షుణ్ణంగా చదివితే సరిపోతుంది. యింతకీ—నీకు జీవితంమీద—యింతనిరాశ ఎందుకు కలిగింది?"

రంగారావు జవాబు చెప్పలేదు. పద్మనాభం విషాదనిమిషాలు ఆతడి మొహంవంకా, గదిలోని అన్నివస్తువుల వంకా చూస్తూ వుండిపోయాడు. కాగా చీకటి పడిన తరవాత, మళ్ళీ కనబడతానని చెప్పి, వెళ్ళేముందు—"నీకు నా కాబోయేభార్య స్నేహితురాలితో పరిచయం చేస్తాను. రేపు సాయంత్రం ఆరుగంటలకు తయారుగా వుండు." అన్నప్పుడు, రంగారావులో చిన్న ఆశ మిణుగురుపురుగులా మెరిసినట్టయింది.

పున్నతో రంగారావు పరిచయం, బాగా స్నేహంగా, ఆత్మీయంగా మారడానికి ఎక్కువ కాలం పట్టలేదు. 'యీయన నా బాల్య స్నేహితుడు రంగారావు' అని పున్నకు పరిచయం చేయడంతో తనపని పూర్తయినట్టుగా పద్మనాభం పక్కకు తప్పుకున్నాడు.

న్నాడు. తను ఆమెను ప్రేమిస్తున్నట్టు, కనబడగానే చెప్పేయాలనుకున్న అతడి మొదటి నిర్ణయం, ఆమెను చూడగానే, కొంత సందర్భం కోసం, సంభాషణ సాగింతర్వాత చెపితే బావుంటుందన్న నిర్ణయంగా మారింది.

చేతులోని పత్రికని టేబిల్ మీద పెడుతూ, పుష్ప సంభాషణ ప్రారంభించింది.

"పద్మనాభంగారు విచిత్రమైన మనిషి. ఆయన స్నేహితుల్లో కొందరు మరీ విచిత్రమైనవాళ్ళు! రంగారావు అన్న, ఆయనగారి స్నేహితున్ని మీకెరుగుదురా?"

రంగారావు తలమీద పిడుగుపడిన వాడిలా అదిరిపోయాడు. అతడికి ఆమె ప్రశ్న విష్‌లా మనస్సుని, శరీరాన్ని తాకి, అన్ని అవయవాల్ని తిమ్మిరెక్కించింది. జవాబుకోసం తడుముకున్నాడు.

"బహుశా మీరు ఎరిగి వుండరు. మొదట్లో పేరునుబట్టి మీరేమో అను కున్నాను. కానిమీరుకథలూ, కవిత్వం రాస్తారని పద్మనాభంగారు చెప్పలేదు. మీరు ఎప్పుడూ అనలేదు కనక అనుమానం పోయింది. చూడండి యీకవిత్వం! కల్యాణి, వాళ్లభర్త స్నేహితుడు రాసిన కవిత్వం, కథలూ అంటూ యివ్వాళ వుదయమే యీ పత్రిక అ యిచ్చింది."

పుష్ప నవ్వుతూ, ఓ రెండుపాత పత్రికల్ని రంగారావు ముందుకు నెట్టింది. అతడు టేబిల్ మధ్య దృష్టినిలిపి కదలా మెదలక వుండిపోయాడు. పరిస్థితి అగమ్యగోచరంగా తోచింది. పుష్ప ఆకవిత్వాన్ని దూషిస్తున్నట్టా? భూషిస్తున్నట్టా? అతడు పరిస్థితిని అర్థంచేసు కుందుకు సర్వేంద్రియాల్ని కేంద్రీకరించాడు. మళ్లీ పుష్పే మాట్లాడింది.

"యీలాంటివాళ్ళు పుట్టడమే ఓవింత. తరువాత, తింటూ, తిరుగుతూ, పెరుగుతూ, అంతాకవిత్వ, సర్వంకళ్ళు, తిలకించమ్ము, కళ్యాణం అంటూ అందులోనే బతకడం మరీవింత. యీలాంటి వాళ్ళు ఏ స్త్రీని ప్రేమించలేరు; స్త్రీత్వం కోల్పోని ఏ స్త్రీ కవిత్వాన్ని ప్రేమించలేదు. చదవండి! యిక్కడ! యిది!"

పుష్ప పత్రిక తెరిచి ఓ పేజీ చూపుతూ రంగారావు ముందుకు నెట్టింది. అతడు వణుకుతున్న చేతుల్తో చెమట్లు నింపుకొంటున్న కళ్లతో పత్రికనిఅందుకున్నాడు. అక్కడ స్పష్టంగా తన పేరూ, శీర్షిక 'బతుకు-బూడిద!'

రంగారావు ఏమీ మాట్లాడలేదు. మాట్లాడాలని ప్రయత్నం కూడా చేయ లేదు. మూగగా ఆ లేక భావాలు అతడి హృదయంలో కదులాడినై; బాధకలిగించినై. పుష్పమీద తను పెట్టుకున్న ఆశలన్నీ రాలిపోయినందుకో, పుష్పతో పరిచయం అయిన తరవాత, తను కవిత్వం, కథలూ రాయనందుకో ఎవరూ చెప్పలేరు; అతడికీ తెలీదు.

"మీరు యివ్వాళ హుషారుగా లేరు. కాఫీ తెస్తాను వుండండి." పుష్ప యీలా అంటూ కుర్చీలోనుంచి లేచి నప్పుడు, రంగారావు ధైర్యాన్ని కూడ

కట్టుకొని ఆమె కళ్ళల్లోకి సూక్ష్మంగా చూశాడు. ఆమెకళ్ళల్లో ఓవింత వెలుగూ, జీవితాన్ని, భవిష్యత్తునూ నిర్ణయించుకో లేకున్న తన బాల్లోని గంభీరతా, ప్రేమా, జాలీకలిపి నట్టూ, తనమంచి ప్రోత్సా హంకోసం, ఓచిన్న సూచనకోసం ఎదురు చూస్తున్నట్లూ తోచింది; స్పష్టంగా కనబడింది.

వున్న రాత్రి తెచ్చేయండుకు వంట గది లోకి వెళ్ళింది; రంగారావు చీకటి కప్పు కుంటున్న కళ్ళతో తలుపు తెరిచి రోడ్డుమీదికి వచ్చాడు. చీకట్లో నడుస్తు న్నాడు: మరీ చీకట్లోకే నడుస్తున్నాడు!



# సందేహాలకు .... సమాధానాలు.

ఈ శీర్షిక పాఠకుల సందేహాలను ఆహ్వానిస్తుంది. పెక్కుగా శారీరక శాస్త్రానికి సంబంధించిన సమస్యలు ఎన్నో సమాధానాలు లేకుండానే చాలా కాలంగా మానవుల మనస్సుల్లో ఉండిపోయినవి. వాటిని తీర్చేందుకే ఇక్కడ ప్రయత్నం జరుగుతుంది.

అనుభవశాలియైన ఒక డాక్టర్ శరీరతత్వ రీత్యానూ, మానవ మనస్తత్వ శాస్త్రరీత్యాగానూ యీ జవాబుల్ని ఇస్తున్నారు. ఒక్కొక్క చోట, జవాబు సూచన మాత్రంగానే ఉండిపోతుంది. ఇతర కారణాలు ఎన్నో వున్నా, ఒక వ్యక్తి నమ్మగలిగే కారణం మాత్రమే ఇవ్వబడుతూంది. శాస్త్ర స్వరూపం పరిపూర్ణరూపం దాల్చునంత వరకూ ఇలాటిది తప్పదు.

పాఠకులు పంపే ప్రశ్నలన్నిటికీ జవాబులివ్వటం కష్టం. సాధ్యమైనన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వబడుతవి. మీరు త్వరపడినందువల్ల లాభం లేదు. క్రమపద్ధతిలో ఇది జరుగవలసివుంటుంది. [సం॥ అభిసారిక]


1. కొంతమంది తలలు గోపురంవలె ఉండేందుకు కారణం ఏమిటి?

తలలోని ఎముకలు పుట్టినప్పుడు విడివిడిగా వుంటవి. వాటిమధ్య ఖాళీలుండటంలో ఒక పెద్ద ప్రయోజనం వుంది. బిడ్డ పుట్టేప్పుడు ముందుగా తల బైట పడుతుంది. తలలోని యీ ఎముకలు తల్లిగర్భ కంఠం దగ్గర విపరీతమైన వొత్తిడిని కలుగజేసి దారిచేసుకు పోయేందుకు సహాయపడుతవి. యీ సమయంలో ఆ వొత్తిడికి తలలోని ఎముకలు దెబ్బతినకుండా యీ ఖాళీస్థలాలు కాపాడుతవి. బైటపడేంతవరకూ అదిలాగ దానితో మరోటి కలవ కలుగుతకొరాని, వాటికి శాశ్వతమైన పోని సామా

స్థిరంగా జరుగదు. బిడ్డను కనేప్పుడు కల్గినటే బాధవల్ల, బిడ్డ తన తలలోని ఎము కలతో గర్భకంఠానికి కలిగించే వొత్తిడి ఒక పెద్ద కారణం.

పుట్టినబిడ్డ తలమీద చెయ్యివేసి చూస్తే చుట్టూవర్తులం గట్టిగావున్నా, మధ్యలో మెత్తని ప్రదేశం వున్నట్టు తెలుస్తుంది. మధ్యలోని యీ భాగాలెక్కలం— కలిసిపోవున్న ఎముకలు విడివిడిగా కన్పిస్తవి; అప్పటికి కాని గట్టిపడవు. యీ ఎముకలు త్వరగా కలుసుకునేందుకే, తల్లులు తమ పిల్లల తలమీద ఆముదం వుంచటం జరుగుతుంది.

యీ క్రింది బొమ్మలో వివరంగా చూపబడింది. కుడివైపు పైబొమ్మలో క్రొత్తగా పుట్టినబిడ్డ తాలూకు పుర్రె. ఇందులో ఎముకలు విడివడి వున్నవి. కుడివైపు క్రిందిబొమ్మలో 3 సం. ల వయసున్న బిడ్డ తాలూకు పుర్రె; ఎముకలన్నీ కలిసిపోయి పెంకు ఏర్పడి పోయింది.




ఎడమవైపుబొమ్మ బిడ్డ పుర్రె గోపురాకారంలో పెరిగింది. ఇలాంటి దానికి కారణం ఏమిటి ?

ఏకారణం చేతనైనా కాన్పు కష్టమైనట్లయితే, బిడ్డ మరింత బలంగా తన తలతో వెలుపలకొచ్చేందుకు ప్రయత్నం చేస్తాడు. ఇలాంటి సందర్భంలో బిడ్డ పుర్రెలోని ఎముకలు మరీ దగ్గరకు గా వచ్చేగాక, ఒకదానిమీద ఒకటి ఎక్కుతవి. బిడ్డ పుట్టాక అవి తిరిగి తమ యథాస్థానాలకు వెళ్లవు. అక్కడే పెరగటంవల్ల యీ గోపురపు ఆకారం వొచ్చేస్తుంది. మరి కొన్ని సందర్భాల్లో శాశ్వతంగా పుర్రెకు హానిజరగటమేగాక, ఎముకలు విరగటంవల్ల బిడ్డ చనిపోవటం కూడా జరుగుతుంది.

2. స్త్రీలు పొగత్రాగటంవల్ల వారి లైంగిక జీవితంలో చెప్పుకోదగ్గ మార్పులు వొస్తవా ?

ఇండియాలో పొగతాగే స్త్రీలు బహుకొద్ది. వ్యభిచారిణులు విటులను తృప్తి పరిచేందుకు పొగత్రాగటాన్ని అలవాటు చేసుకోవటం కద్దు. తూర్పు గోదావరి జిల్లా, విశాఖజిల్లాలలోని దాసీజనం చుట్టతాగటానికి అలవాటుపడ్డారు. ఇదేవిధంగా మహమ్మదీయుల్లోని పెద్దకుటుంబాల స్త్రీలలో హుక్కాతాగే

ఆచారం అక్కడక్కడ వుంది. దేశం మొత్తంమీద పొగతాగే స్త్రీలు బహు కొద్ది ఐనప్పటికీ, పొగతాగట మనేది లేక పోలేదు.

ఇండియా వేడిదేశం కావటంవల్ల, స్త్రీలలో యీ పొగతాగటం తక్కువగానే ఉండిపోయిందేమో? ఐతే ఇదేకారణం పురుషులపట్ల చెల్లదు. కనుక— ఇతర కారణాలు, సామాజిక కట్టుబాట్లు, పుట్టి పెరిగిన వాతావరణం మొదలైన వాటివల్ల స్త్రీలు పొగతాగటానికి విరివిగా అలవాటుపడలేదని చెప్పవొచ్చు.

పశ్చిమ దేశాల్లోని స్త్రీలు పొగతాగటానికి విరివిగా అలవడ్డారని చెప్ప వొచ్చు. వారి సామాజిక స్వేచ్ఛవల్ల, ఆర్థిక స్వాతంత్ర్యంవల్ల, చలి దేశాలు కావటంవల్ల, సరదాగా తీసికొందుకు అలవాటు కావటంవల్ల—వారిలో చాలా మంది పొగతాగే అలవాటుకు లోనయ్యారు. పొగతాగేవారి సంఖ్య వారిలో నానాటికీ పెరిగిపోతోంది. మనదేశానికి ఇది పెద్ద సమస్య కానప్పటికీ, యీ నాగరికతా ప్రపంచంలో పొగతాగటం స్త్రీలలోకి ఫ్యాషన్ అయేందుకు కొద్ది దశాబ్దాలే సరిపోతవి.

ఇక పొగతాగే స్త్రీలమీద విరివిగా పరిశోధనలు జరుపబడినవి. జర్మనీ లోని డాక్టర్ పి. బెర్న్‌హార్డ్ అనేఆయన గత 20 సం. లలోనూ 458 మంది పొగతాగే అలవాటున్న స్త్రీలనూ, 5000 మంది పొగతాగని స్త్రీలనూ పరీక్షించాడు. ఆ స్త్రీలందరూ దాదాపు ఒకేరకం జీవితాన్ని గడుపుతున్నారు. ఆయన పరిశోధనా ఫలితాలు ఇవి:

చాలామంది స్త్రీల ఆరోగ్యం మీద పొగతాగటం చాలా హానికరంగా పరిణమిస్తుంది. బహిష్టు క్రమంగా రాకపోవటం స్త్రీ ఆరోగ్యం బాగాలేదని నిరూపిస్తుంది కదా! పొగతాగేందుకు అలవడ్డ స్త్రీలలో నూటికి 36 మందికి బహిష్టు క్రమంగా రావటంలేదు. పొగతాగేందుకు అలవడని స్త్రీలలో నూటికి 18 మందికి మాత్రమే బహిష్టు క్రమంగా రావటంలేదు, పొగతాగటంవల్ల సెక్సు గ్రంథులు ద్రవపదార్థాలను సక్రమంగా విడుదలచేయక పోవటంవల్ల, స్త్రీలలో గొడ్రాలి తనం హెచ్చుతుంది.

సిగరెట్లలో నికొటిన్ అనబడే మత్తుపదార్థం వుంది. ఇది మానవప్రాణానికి చాలా హానికరమైనది. ఇక స్త్రీలలో యీ నికొటిన్—సున్నితమైన నరాల మీదా, సున్నితమైన రక్తనాళాలమీదా పెద్దదెబ్బతీయటంవల్ల గర్భస్రావంకలిగేందుకు, ఎంతో ముందుగానే కాన్పు జరిగేందుకు ఎంతైనా సహాయపడుతుంది. యీ నికొటిన్ సున్నితమైననరాలద్వారా ఎండోక్రిన్ గ్రంథుల్ని పాడుచేస్తుంది. పురుషులకన్న స్త్రీలు పొగతాగేందుకు తక్కువగా అలవడేందుకు గొప్ప కారణం —నికొటిన్‌ను పురుష శరీరం భరించగలదు కాని, స్త్రీ శరీరానికి అది పడదు.

పొగతాగని స్త్రీలలోకన్నా, పొగతాగే వారిలో థైరాయిడ్ గ్రంథి పెరగటం ఏడు రెట్లు అధికంగా జరిగింది. దీనివల్ల ఓవరీలు సరిగాపని చేయకపోవటంకూడా జరిగింది. పొగతాగటంవల్ల నరాలు దెబ్బతినటం, కామేచ్ఛ తగ్గటం గమనించ బడింది. నూటికి 66మందిలో వయస్సురాక పూర్వమే ముసలి లక్షణాలు రావటం కేవలం పొగతాగటంవల్లనే వచ్చినట్టుగా రుజువైంది; ఇదే పొగతాగని స్త్రీలలో నూటికి 4గురిపట్ల మాత్రమే కనిపించింది.

పొగతాగే స్త్రీలలో నూటికి 20మందిలో తగిన వయస్సురాకపూర్వమే ముట్లు ఎండిపోవడం జరిగింది; ఇదే పొగతాగనివారిలో నూటికి ఇద్దరిలో మాత్రమే కనిపించింది. పొగతాగటంవల్ల స్త్రీలు తమస్త్రీత్వానికి దూరం కావటమేగాక పురుషత్వ చిహ్నాల్ని నిరూపించటం కూడా మొదలవుతుంది.

## 8. స్త్రీకి గర్భధారణ జరిగే ప్రదేశంఏది?

సామాన్యంగా ఓవరీ వొదిలివస్తున్న, అండవాహిక ద్వారా పోతున్న సమయంలో, పురుషవీర్యకణం దాన్ని పొందటం, అది గర్భకోశంలోకి పోయి అక్కడ పెరిగి పెద్దదికావటం జరుగుతుంది. దీన్నిబట్టి అండవాహిక లేక ఫాలోపియన్ ట్యూబ్ గర్భధారణ జరగటానికి అనువైన ప్రదేశమని చెప్ప వచ్చు. కాని ఇతరప్రదేశాలలో గర్భధారణ జరగదా అనే ప్రశ్న వస్తుంది. జరుగుతుంది. ఉదాహరణకు యీకింది బొమ్మచూడండి:




ఇందులో 1. ఓవరీలలో గర్భధారణ జరుగవచ్చు. పిండం ఇక్కడే పెరుగుతుంది 2. అండవాహిక, గర్భకోశ ముఖద్వారం దగ్గర తగినంతగా విచ్చుకోకపోవటంవల్ల పిండం యీప్రదేశంలోనే పెరుగుతుంది, 3. ట్యూబ్ కూ ఓవరీకీ మధ్యప్రదేశంలో పెరిగేపిండం 4. గర్భకోశానికి వెనుక భాగంలో పిండం పెరుగుతుంది. 5. గర్భకోశంలోనే — సహజ విధానంలో పెరిగేపిండం. 6. ట్యూబ్ లో పెరిగే పిండం. 7. గర్భకోశం కాలువ గోడలమధ్యగా పెరిగేపిండం.

పిండం ఎక్కడ పెరిగినప్పటికీ కాన్పుసమయంలో అది సహజమార్గానే బయట పడుతుంది. కొన్ని సందర్భాల్లో పిండం బైట పడేందుకు చాలాతక్కువ అవకాశాలు ఉండటంవల్ల, ఆపరేషన్ ద్వారానే ఇది సాధ్యమౌతుంది. (మా అభిసారిక ఫిబ్రవరి సంచిక)

4. మానవుడు ఇతర జంతుజాలంకన్న తెలివిగలవాడ యేందుకు కారణమేమిటో?

అతి బలాఢ్యమైన జంతువుల్ని కూడా మానవుడు స్వాధీనం చేసుకొని తనకు గాను ఉపయోగించుకో గలుగుతున్నాడు. యీ ఉపయోగించటంలో మానవుని శారీరక బలం ఉపయోగ పడటం లేదు; కేవలం తెలివితేటల వల్లనే ఇది సాధ్య మౌతోంది. ఐతే యీ తెలివితేటల్ని నిర్ణయించేదేది?

శరీరంలోకల్లా అతిముఖ్యమైనది తల; అందుకనే దీన్ని ఉత్తమాంగ మన్నారు. యీ తల పెద్దదైనంత మాత్రాన లాభం లేదు; ఉదాహరణకు ఏనుగు తల! తల ఎంత పెద్దదైనప్పటికీ, అందులోని మెదడే యీ తెలివి తేటలకు కారణమౌతోంది. యీ కింది బొమ్మ చూడండి:




ఇందులో

A. చింపంజీ మెదడు.

B. ఒరాంగ్ టాంగ్ మెదడు.

C. మానవుని మెదడు.

ఇతరన్నీ ఒకే మాదిరిగా వున్నవి. అంకెలలో సూచించబడ్డ ఆయా భాగాల్లో కూడా గమనించదగ్గ మార్పేమీలేదు. ఉన్నదల్లా మానవుని మెదడు, మిగతా జంతుజాలం మెదడుల కన్న పెద్దది కావటమే! ఇదే మానవుడికి ఇతర జంతుజాలంపైన అధికారాన్ని ఇవ్వగలిగిందని చెప్పాలి.

5. సిగ్గు పడటానికీ లైంగిక ఆకర్షణకూ సంబంధం వున్నదంటారా ?

లేకేం వుంది. కుక్కల్లో చూడండి: ఆడకుక్క ఎదకొచ్చినప్పుడు—మొగ కుక్కను దగ్గరకొస్తుందనుకుంటాను, వక్కుతూ, పరుగెడుతూ సంయోగానికలవడి, మొగకుక్క తనను వెంటాడుతోందా, లేదా అని కనిపెడుతూనే వుంటుంది. ఇలాగే ఆడపావురమూను. యీ సిగ్గును ప్రదర్శించకపోతే ఆ లైంగిక ఆకర్షణ వుండదు.

ఎంత తిరుగుబోతుకు ఆడదైనా ఆవశ్యకం కావచ్చు కాని, సిగ్గులేనిదాన్ని చూస్తేమాత్రం పురుషుడు ఆమెను ఒక్కక్షణం కూడా భరించలేడు. తల ముసుగు వేసుకున్న ఆడదాన్ని చూడాలనే కుతూహలం కలగటం, పరదా చాటున ఎంత అందం వుందోనని మనసు తహతహలాడటం మొదలైనవి సిగ్గు ప్రదర్శించే ఆకర్షణలకు తార్కాణాలు. నాగరిక ప్రపంచంలో యీ సిగ్గు ప్రదర్శిత మయ్యేందుకు వస్త్రధారణ, ఫ్యాషను మొదలైనవి ఎన్నో ఏర్పడినవి. మన పూర్వీకులకన్న తెలివిగా కామవాంఛను పొందటం, తృప్తిపడటం, మొదలైన వాటికి కారణమల్లా ఆకర్షణ ప్రదర్శించే సిగ్గు తాలూకు వివిధ స్వరూపాలేనని చెప్పవచ్చు. లోకంలో యీ నాటికీ అక్కడక్కడ వస్త్రధారణచేయని సమాజాలు ఉన్నవి. వాటిల్లోని జనాభా మనంత తీవ్రంగా తృప్తిపడలేరు. కనుక సిగ్గు లైంగిక ఆకర్షణాన్ని మనం కనిపెట్టగలిగిన ఒకానొక తృప్తిసాధనమని చెప్పాలి. (హావ్‌లాక్ ఎల్లిస్ రచన 'సిగ్గు')

6. మా వూళ్లో వొక అమ్మాయి వుంది. ఆమె వయస్సు 18సం. లు. 14-వసం. లో ఆమె రజస్వల అయింది. యీ నాలుగేళ్ల నుంచీ కూడా ఆమె బహిష్టు సక్రమంగానే వుంటుంది. బహిష్టు సమయంలో ముక్కునుంచి రక్తస్రావం రావటం జరుగుతోంది; ఇది ఆ 3,4 రోజుల వరకే వుంటుంది. ఆతరువాత మామూలుగానే వుంటుంది. ఇలా జరగటం ఎందువల్ల? దీనివల్ల బాధనష్టాలేమిటి? ఆమె వైవాహిక జీవితం ఎలా వుంటుంది? దీనికి విరుగుడేమైనా వుందా ?

బహిష్టురక్తం రహస్యాంగం ద్వారా కాకుండా ముక్కు, చెవులు, కళ్ళు, చనుమొనలు మొదలైన ఇతర శరీరావయవాల ద్వారా కూడా రావటం వైద్య శాస్త్రానికి వింతకాదు. ఋతుస్రావం ఒక్క రహస్యాంగం ద్వార కాక, ఇతర అవయవాల ద్వారా కూడా వెలువడుతుంది. ఒకప్పుడు ఇలాంటివాన్ని కాకమ్మకథగా పరిగణించారు కాని, దీనికి వేరే శాస్త్రీయ కారణం ఉండటంవల్ల ఇందులో నిజం లేకపోలేదు. గర్భాశయం ద్వారా విడుదల కాని రక్తం యీవిధంగా విడుదలవుతుంది.

కొంతమంది స్త్రీలకు దాదాపు బహిష్టుస్రావం వుండదు. ఆరక్తమంతా శరీరంలోని ఇతరభాగాల నుంచి విడుదలవుతుంది. శరీరంలో ఎక్కడెక్కడ mucus membrane వున్నదో అక్కడల్లా యీరక్తం కనిపించేందుకు అవకాశంవుంది. యీప్రదేశం ఒక్కొక్కస్త్రీలో ఒక్కొవిధంగా వుంటుంది. మరికొన్నిచోట్ల చర్మంనుండా రక్తంరావటం జరిగింది. దీన్ని 'రక్తస్వేదం' అనుకొనే వారు.

ఇలాంటి అసాధారణతకు వంశపారంపర్యత పెద్ద కారణమేమోనని తెలుస్తుంది. ఒకే కుటుంబంలోని స్త్రీలు యీబాధకు గురికావటం గమనించదగ్గ విశేషం.

బహిష్టు సమయంలో రక్తపుపోటు (blood Pressure) ఎక్కువకావటం, అది మరీ అధికమైనప్పుడు వేరు ప్రదేశాలద్వారా వెలువడటం జరుగుతోందని నమ్మబడుతోంది. అంతేకాదు—రహస్యాంగ నిర్మాణంలోని కొన్ని లోపాలవల్ల కూడా ఇలాంటి దానికి అవకాశంవుంది. ఓవరీలలో పెద్దలోపం వుండటం ఒక కారణం; అలాంటి సందర్భంలో ఓవరీలను తీసివేయవలసిన అవసరంకూడా కలగవచ్చు. మరికొన్ని సందర్భాలలో గర్భకోశం తగినంతగా పెరగకపోవటంవల్ల బహిష్టుస్రావం వాంతులద్వారా వెలువడటం జరిగింది; అలాటప్పుడు, గర్భకోశాన్ని శస్త్రచికిత్సద్వారా తొలగించవలసిన అవసరం ఏర్పడుతుంది.

కొన్ని శతాబ్దాలక్రితమే అధికస్రావం గమనించబడ్డది. 1507లోనే వైద్యశాస్త్రజ్ఞుల రికార్డుల్లో ఇలాంటి కేసులు ఉన్నవి. 1920లో డా. ఎ. రాస్ అనే ఆయన ఇతర శరీరావయవాల ద్వారా 'అధికస్రావం' వెలువడటాన్ని ఇలా విభజించారు: ముక్కుద్వారా 30%; చర్మంద్వారా 10%; ఊపిరితిత్తులద్వారా 8%; రొమ్ములద్వారా 5%; పొట్టద్వారా 4%; బ్లాడర్ ద్వారా 3.5%; కంటిద్వారా 1. 8%.

నోటిద్వారా 'అధికస్రావం' వెలువడటం క్షయవ్యాధి వున్న రోగుల్లో సామాన్యంగా జరగవొచ్చునే అభిప్రాయంవుంది. బహిష్టుసమయంలో Estrogen అనబడే హార్మోన్ విపరీతంగా విడుదలకావటంవల్ల కొన్ని రక్తనాళాలు చెదర

గొట్టబడి ఇది సంభవం కావొచ్చు. ఈ ఎస్ట్రోజెన్ అనబడేది ఎక్కువగా విడుదలవటంవల్ల శరీరంలో Mucus membrane వున్న ప్రతి అవయవంలోనూ ఒకొక్క రసాయనిక మార్పువొచ్చి 'అధికస్రావం' పైన అంగంద్వారా కాక వెంటనే బైటపడేందుకు ప్రయత్నిస్తుందని కూడా నమ్మబడుతోంది.

గర్భకోశంలోని సన్నని పొర, ఇతర శరీరావయవాలకు తీసుకొని వెళ్లబడితే కూడా ఇలాంటిది సాధ్యం. శరీరంలోని ఒక అవయవం, ఇంకో అవయవానికి సహాయకారిగా వుండటమే దీనికి కారణం. గర్భకోశపు సన్నని పొరకు ఎందు చేతనో కాని, సరైన కాలపరిమితిలో రక్తాన్ని స్రవించే గుణం దత్తం చేయ బడింది. ఉదాహరణకు—ఈ సన్నని పొర కోతి కంటిలో వేయబడింది. అప్పుడు ఆ కంటినుంచి ప్రతినెలా 3,4 రోజులపాటు రక్తస్రావం 9 నెం. అలా గమనించ బడింది. కండరాలు ఊపిరితిత్తికి, గర్భకోశపుపొర సరఫరా చేయబడి నప్పుడు కూడా ఇలాంటి ఫలితాలే వొచ్చినవి.

కొంతమంది స్త్రీలలో ఒక్క రహస్యాంగ ద్వారం నుంచేగాక, మూత్ర ద్వారం నుంచికూడా బహిష్టు స్రావం బైటపడటం కద్దు.. పైచెప్పిన 'అధిక స్రావం' బ్లాడర్ ద్వారా బైటపడుతోందని చెప్పవలసి వుంటుంది. గర్భకోశం విపరీతంగా వాచిపోయి, బహిష్టు స్రావాన్ని పారకుండా చేసినప్పుడు ఆ స్రావం ఇతర శరీరావయవాల ద్వారా బైటపడుతుంది.

మరికొన్ని కేసుల్లో ఓవరీలు విడుదలచేసే అమితమైన సెక్స్ హార్మోనుల కారణంగా 'అధికస్రావం' సంభవ మౌతోంది. ఈ 'అధికస్రావం' బైటపడేం దుకు ఏబలహీనమైన శరీరావయవమైనా వీలుగానే వుంటుందని కూడా చెప్పాలి; ఎందుకనంటే చేతులద్వారా, పాదాల ద్వారాకూడా 'అధికస్రావం' బైటపడే కేసులున్నవి.

ఇలాంటి రోగులు ప్రతిరోజూ—వేడినీటితో డూష్ చేసు కోవటంవల్ల ఉప యోగం ఉండొచ్చు. ఇది పూర్తిగా నివారణం కాకపోయినప్పటికీ, ఇందువల్ల హాని జరుగదు. పోతే సెక్స్ హార్మోనుల చికిత్స చాలా ఉపయోగ కారిగా వుంటుంది. ఇలాంటి రోగులు వెంటనే బాగా తెలిసిన డాక్టర్ను చూడవలసి వుంటుంది.

ఈ వ్యాధివున్న స్త్రీ త్వరపడి వివాహమాడి నందువల్ల ప్రయోజనం వుండదు; ఆమె వైవాహిక జీవితం చాలా అసంతృప్తి కరంగానే వుంటుంది. ఆమె గొడ్రాలు కావొచ్చు కూడా. దీనివల్ల గుండెజబ్బు వొచ్చే అవకాశం కూడా వుంది కనుక సాధ్యమైనంత త్వరలో చికిత్స పొందటం అవసరం.



# దొరబాబు

రచన: "రాజ్ పాల్"

ఇంక కోడలు ఓపిక పట్టలేక అత్తగార్ని అడిగేసింది—"ఎందుకండీ యింటా కటి నుంచీ కేకలు వేస్తున్నారు. గదిలో జడవేసు కుంటున్నా. కాస్సేపు అలస్యమైంది. అంతకీ యింత రాద్ధాంత మెందుకండీ" అని.

అత్తగారు అనుమానంతో ఉండ బట్ట లేక అనేసింది "ఆ గదిలో కూచునే వేసు కోవాలా ? యిల్లా వరండాలోకివచ్చి వేసుకో రాదూ" అని.

కోడలు అత్తగారికి సమాధాన మివ్వ దలుచుకోలేదు. అత్తగారు ఎప్పుడూ అంటూ వుండే మాటలే అవి. అత్తగారు దుసదుస లాడుతూ వంటగదిలోకి వెళ్ళిపోయింది. కోడలు శారద, అత్తగారి మాటలకి లెక్క చెయ్యలేదు.

ఆరోజు సాయంకాలమే శారద అత్తగారి కోపం చల్లారడం చూసి అత్తగారితో అన్నది "వాళ్ళ భుజంగరావు ఫస్టు క్లాసులో బి. ఏ. ప్యాసు అయ్యేడుట" అని.

అత్తగారు 'అల్లాగా' అని మాత్రం వూరుకుంది.

అంతటితో వూరుకోలేదు శారద— యింకా చెప్తూనే వుంది భుజంగరావు గురించి. అత్తగారు సహించలేక పోయింది. 'త్వరగా వెళ్ళి కాఫీ కాచు—అబ్బాయి వచ్చే వేళ అయింది" అన్నది. రోజు రోజుకీ శారద విషయంలో అత్తగారి అనుమానం బలీయమై పోతోంది. అనలేక పోతోంది గట్టిగా కోడల్ని—వేరేవిధంగా.

అసలే అత్తగారు అనుమానంతో బాధ పడుతూంటే. దానికి తగ్గట్టే శారదా....పని మనిషీ ఏవో రహస్యాలు మాట్లాడు కుంటూ నవ్వుకోడం అత్తగార్ని మరింత వుద్రిక్త పరచింది.

ఒక రోజున శారద పనిమనిషితో

"భుజంగరావు దొరలా వుంటాడు కదూ? ఎర్రటి శరీరం, వుంగరాల జుట్టు.....విశాలమైన ఛాతీ....కండలు తేలిన అవయవాలు నిజంగా దొరే కదూ!" అనడం అత్తగారు చెవులారా విన్నది. పనిమనిషి ఏదో అనబోతుండగానే అత్తగారు వెంటనే పని పురమాయించి పంపిచేసింది దాసీదాన్ని. అత్తగారు ఆమాటలు విన్నదేమో అని శారద తబ్బిబ్బయిపోయింది. కానితన ధైర్యమే అన్నీ గట్టిపరిచింది.

కాపరానికి వచ్చిన దగ్గరనుంచి కూడా శారదకు భుజంగరావుమీదే మనస్సు. భుజంగరావుని చూడకుండా శారద ఒక్క క్షణమైనా వుండలేక పోతోంది. భుజంగరావుతో సంభాషణలు జరిపిన రోజులు కూడా లేకపోలేదు. కాని సమయంకోసం ఎదురు చూస్తున్నట్టుంది పాపం శారద!

భర్త రామారావుకి ఇరవై నాలుగ్గంటలూ ఆఫీసు కాగితాలు చూసుకోవటంతోటే సరిపోతోంది. ఒక్క నిమిషమైనా అతను శారదతో మాట్లాడ్డానికి వీలులేందే?

అత్తగారికోసం వచ్చిన అమ్మలక్కలంతా మీకోడలు పిల్లపోసుకుందా అని అడిగే వాళ్లే. అత్తగారు చాలా ఆప్యాయంగానే అంటూవుండేది—"అన్ని కోర్కెలు తీరేయ్ కాని ఒక్క దొరలాంటి మనుమడు పుడితే హాయిగా జీవితం వెళ్లబుచ్చుతుంటా. మరి ఆ కోర్కె ఎప్పటికి తీరుస్తాడో భగవంతుడు" అని.

శారదకు నవ్వొస్తూండేది అత్తగారి మాటలకి. మళ్ళీ శారద తనలో "ఒక్క దొరలాంటి కొడుకు పుడితే చాలు" అని అనుకునేది కూడా.

అనుకున్నట్టుగానే అత్తగారికి శారద విషయంలో అనుమానం ఎక్కువైంది. అత్తగారు తన తోటి అమ్మలక్కలతో వెళ్లబుచ్చుకుంది తన అనుమానం.

శారద ఏంతమాత్రం భయపడలేదు అత్తగారికి. రామారావుతో మాట్లాడవలసిన అవసరమే లేదు శారదకి. భుజంగరావు ప్రసంగం ఎత్తితే ఒళ్ళుమండిపోతుంది అత్తగారు. ఏదోవిధంగా అతనిపేరు తలుస్తూనే వుంది శారద. ఆఫీసు కాగితాల్లో కరిగిపోయే రామారావుకి యీ విషయాలే వంటబట్టవ్.

రోజులు....నెలలు....గడిచిపోతున్నాయ్. యింక భుజంగరావు గురించి పైకి వర్ణించడం మానుకుంది శారద. లోపలమాత్రం శారద భుజంగరావు దొరని మరచిపోవటంలేదు. అత్తగారు అనుకుంది "శారద భుజంగరావుని మరచిపోయింది" అని. "బతుకు తీపురా!" అనుకుంది అత్తగారే.

కోడలు కొడుకును ఎత్తుకుని పుట్టింటి దగ్గరనుంచి వచ్చింది. అత్తగారికి పూరంత ముఖమైంది.

"దొరలా వున్నాడమ్మా మనవాడు. దొర బాబే! నేటికి నాయన్న తరించింది." అన్నది అత్తగారే. ఇరవై నాలుగ్గంటలూ మనుమణ్ణి ఎత్తుకుని దింపటల్లేదు అత్తగారు.

తన స్నేహితురాళ్లతో చెప్పేసింది అత్తగారు తన కోడలు దొరలాంటి కొడుకును

కన్నదని. అంతా మారిపోయేది దొర లాంటి కొడుకుని చూసి. ఇరవై నాల్గుగం టలూ తనకళ్ల ఎదుటే వుండే దొరబాబు లాటి కొడుకును చూస్తూ, భుజంగరావు పేరు ఎత్తవలసిన పనేలేక పోయింది.— కారణం!

పనిమనిషి అడిగింది "అమ్మగారూ! మనుమడు తల్లిపోలికా కాదు.... తండ్రి పోలికా కాదు మేనమామ పోలికేటి" అని.

అత్తగారికి అనుమానం తట్టుక్కుమని మెరిసింది. అత్తగారిక్కు మనుమడిలో భుజంగరావు కనిపించేడు. కోపం వుడికింది పైకి. "తన కొడుకా నలుపు, కోడలా నలుపు! పోనీ రంగు ఎలావున్నా ఆకార మన్నా కించపరిచే తన కొడుకు కోడళ్లవి" అనుకుంది అత్తగారు లోలోపల. భుజంగ రావు ముఖమే కనిపించింది మనుమడిలో. కోడల్ని కొరికేయ్యాలని పించింది అత్త గారికి. రుస రుసలాడింది అత్తగారు. మను మడ్ని కింద పడేయ్యాలని పించింది. మళ్ళీ తన ముక్కును పొగిండే మనుమడ్ని, చూసేసరికి మనుమడ్ని పారెయ్యాలని పించలేదు అత్తగారికే. చక్కగా ముద్దొస్తు న్నాడు దొరలాగ!

ఒక్కసారి తనమనుమడ్ని గట్టిగా ముద్దెట్టుకొని—పనిమనిషిని కేక లేసింది "ఎప్పుడూ అల్లాంటి అనవసర విషయాలు మాట్లాడకే" అని.



Edited and Published by Dhanikonda Hanumantha Rao at Abhisarika Office Tenali, & Printed by him at Sree Parasakti Printing Works, Tenali.

ఆంధ్రా .... సీడెడ్ .... నైజాం .... బెంగళూరు
మున్నగు చోట్ల ఇప్పుడు ప్రదర్శింపబడుచున్నది




For Particulars
**VIJAYA PRODUCTIONS LTD., Kodambakkam, MADRAS - 24**

WRAPPER PRINTED AT THE B. N. K. PRESS, MADRAS-1